

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
25-31, అక్టోబర్, '85
రు. 2-50
ఛాయా చిత్రాల పోటీలో బహుమతి పొందిన ఫొటోలు!
సప్తగిరివాసుని బ్రహ్మోత్సవ వైభవం!

మీ పాపాయి భావి పెరుగుదలకు ఆధారం
మొదటి ఏడాది
అతడికి లభించే పౌష్టిక ఆహారం.



పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం
మీ పాపాయి యొక్క సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదలకు అవసరమైన పోషణ అందజేస్తుంది.

పాపాయికి అతడి మొదటి ఏడాది లభించే పోషణ అత్యంత మహత్వపూర్ణమైనదని డాక్టర్లు మరియు పౌష్టిక ఆహార శాస్త్రవేత్తల అభిప్రాయం

మీ పాపాయి పోషణ అవసరాలను దృష్టిలో వుంచుకొని గ్లాక్సోవారు ప్రత్యేకంగా తయారు చేశారు పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం

ఫారెక్స్ పాపాయి పెరుగుదలకు ఎంతో అవసరమైన ప్రొటీన్లతో సమృద్ధమైనది ఇందులో ఆరోగ్యవంతమైన రక్తం కోసం అదనంగా ఐరన్ కలదు సరియైన నిష్పత్తిలో కాల్షియం మరియు ఫాస్ఫరస్ కల్గివున్నది—గట్టి పళ్లు మరియు ఎముకలకోసం ఇవి అత్యావశ్యక తత్వములు

దాదాపు నాల్గవ నెల నుండి మీ పాపాయికి పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం ఇవ్వండి

రుచికరమైన ఫారెక్స్‌ను మీ పాపాయి ఎంతో ఇష్టపడుతాడు రోజు-రోజు ఎలా సంతోషంగా పెరుగుతాడో గర్వంగా చూడండి

ప్రేమతో గ్లాక్సో నుండి!



ముందే పాలు కల్గివున్నది

CLARION/B/CX/8/244TEL 8



మేగీ హాట్ అండ్
స్వీట్ టమేటో చిల్లీ సాస్
కారంకారంగా, తియ్యగా ఉండే టమేటా సాస్, తాజా టమేటాలతో చేసినది...

తినుబండారాల రుచి పెంచుతుంది
మరింత ఆనందం యిస్తుంది

ఊ పసందైన మేగీ

టమేటాలలో మిరపకాయలు కలిపితే ఉండే అద్భుతమైన రుచి—ప్రపంచమంతటా ప్రసిద్ధమైంది

తినుబండారాల రుచి పెంచుతుంది మరింత ఆనందం యిస్తుంది

మేగీ (R)

సాస్

కట్‌లెట్ సమోసా పకోడీలు బంగాళాదుంప చిప్స్ సాదా దోసె—వీటి రుచిని రెట్టింపు చేసుకోండి. మేగీ హాటు అండ్ స్వీటు టమేటో చిల్లీ సాస్‌తో అన్ని రకాల వంటకాలకు మరింత రుచి వస్తుంది.


మేగీవారి టమేటో కెచప్ కూడా తప్పక కొనండి.

ఎర్రగా తాజాగా ఉండే టమేటాల చమత్కారం. మీ యింట్లోని ప్రతి ఒక్కరు యిష్టంగా తింటారు.

మేగీ టమేటో కెచప్ మరియు మేగీ హాటు అండ్ స్వీటు టమేటో చిల్లీ సాస్!

రెండు అద్భుతమయిన సాస్‌లు మీరు తప్పక యిష్టపడతారు

రెండు గొప్ప సాస్‌లు, వంటకాలకు రుచి తెస్తాయి మీకు ఆనందం కలిగిస్తాయి



ఒకదాన్ని మించినది మరొకటి, అన్ని వంటల రుచి పెంచుతాయి!

అధికార వికేంద్రీకరణే అసలైన విప్లవం!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

ఈ మద్యే ఒక రచయిత చైనా గురించి రాస్తూ ఎంతటి గొప్ప విప్లవం అయినా ప్రదానంగా కొంత కష్టాన్ని బరించిన తర్వాతే దాన్ని అదిగమించటం జరుగుతుందని అన్నారు అమెరికన్‌లు అంతర్యుద్ధాన్ని ప్రెంచివారు తిరుగుబాటుని చవి చూశారు చైనావారి విప్లవం 1934– 35 లో మావ్ కమ్యూనిస్టుల లాంగ్ మార్చ్ బారతదేశంలో మనం ఎటువంటి విప్లవాలనీ ఎదుర్కోలేదు దేశ విబజనే ఒక విప్లవంగా రూపొంది ఉండాల్సింది మనకి విప్లవాలన్నవి లేవు కాబట్టే మన రక్తంలో జాతీయ తత్వానికి సరైన అవగాహన ఎర్పడలేదు ఇక్కడ మనవాళ్లలో నే కొందరిపట్ల చూపిస్తున్న విచక్షణ కన్నా అమెరికాలో నీగ్రోల పట్ల వారు చూపిస్తున్న విచక్షణ ఎక్కువగా ఉన్నప్పటికీ వాళ్ళు తమకి ఒక ప్రత్యేక దేశం కావాలని అడగటం లేదు కానీ ఇక్కడ కొంత మంది బారతీయులే అలా అడుగుతున్నారు అమెరికన్ జాతి అన్నది స్థిరత్వాన్ని సంతరించుకున్న ఒక చారిత్రక సత్యం అది అచంచలమైనటువంటిది వాళ్ళు కూడా మనలాగే బ్రిటిషు వారినించే స్వాతంత్ర్యాన్ని సాదించు కున్నారు బ్రిటిష్ వలస రాజ్యాలుగా ఉన్న మిగతా దేశాలు కూడా అలాగే స్వేచ్చని పొందాయి కానీ ఆ దేశాలన్నీ ఎదో ఒక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటూనే ఉన్నాయి


మనం ఎటువంటి విప్లవాన్నీ చవి చూడలేదు కాబట్టి ప్రతి అసాదారణ సంఘటనా మనకి మిన్ను విరిగి మీద పడ్డట్టే ఉంటుంది ఢిల్లీలోని రేస్ కోర్స్ రోడ్డులో ఎవరైనా తుమ్మితే చాలు మనం ప్లేగు వ్యాది వ్యాపించినట్లు ఆందోళన చెందుతాము ఇటీవల కేంద్ర మంత్రి వర్గంలో జరిగిన మార్పులనే తీసుకొండి జరిగిందేమిటంటే కొంత పనికిరాని సరుకుని తీసివేసి ఆ స్థానంలో పనికి రాని మరో సరుకుని నింపడం మంత్రి వర్గంలో టైట్లర్ లాంటి వారిని చేర్చుకోడం మనకి అద్భుతంగా ఎందుకు తోస్తుంది? మరి మన పత్రికా రచయితలు కొన్ని మంత్రిత్వశాఖలకి పెట్టిన కొత్త పారిబాషిక పదాల కోసం తమ దృష్టిని టివి తెరమిద ఎందుకు పరుగులు తీయిస్తున్నట్లు? నీటి పారుదల మంత్రిత్వశాఖని ఇప్పుడు జల వనరులశాఖ అంటున్నారు అంతేకాక మానవ వనరులు అనే మరో సరికొత్త మంత్రిత్వశాఖ ఒకటి అవతరించింది నెమ్మదిగా మనకి విదేశీ వనరులు ప్రణాళిక వనరులు మొదలైన మంత్రిత్వశాఖలు కూడా వస్తాయేమో

ఇటువంటి తమాషాలు మేనేజిమెంటు రంగంలోని వారికి కొట్టిన పిండి ఒకప్పుడు సిబ్బంది సమస్యలని చూసేందుకు కంపెనీలలో లేబర్ ఆఫీసర్లు ఉండేవాళ్ళు తర్వాత వారిని పర్సనల్ ఆఫీసర్లు అన్నారు ఆ పర్సనల్ అన్నది కూడా కాస్త తక్కువగా కనిపించిందేమో! అందుకే ఇప్పుడు కంపెనీలు మానవ వనరుల ప్రణాళిక అబివృద్ధి శాఖలని ఎర్పాటు చేసుకున్నాయి నోరారా పలకడానికి అనువుగా ఉన్నది కాబట్టి ఆ పేరు మరింత ఆదునికంగా కనిపిస్తుంది కానీ చేసే పని మాత్రం అప్పుడూ ఇప్పుడూ ఒకటే ఇప్పుడు ఈ కొత్త మంత్రిత్వశాఖలు కూడా అలాంటివే అనడంలో సందేహం లేదు మిగతా దేశాలలో పెద్ద పెద్ద ఆనకట్టలు బారి విద్యుదుత్పత్తి కేంద్రాలు ఇలాంటి తమాషా పేర్లున్న మంత్రిత్వశాఖల కింద లేవు కానీ బారతదేశంలో లెటర్ హెడ్ మిద ఉన్న దానికే విలువ ఎక్కువ అందులో అక్షరాలు ఎంత ...

ముఖ్యం

సుమారు 500 పేర్లకి పైగా ఉన్న పేర్లనించి ఒక పార్టీ నాయకుడు ఎన్నిక అయినప్పుడు ఇప్పుడు మనకి ఉన్న స్థాయి కన్నా తక్కువ స్థాయి వ్యక్తులు రావటం నాకెప్పుడూ ఆశ్చర్యంగానే ఉంటుంది ముఖ్యంగా మంత్రి వర్గంలో మార్పులు జరిగిన అనంతరం కూడా అలాంటి వాళ్లే వచ్చారు ప్రస్తుత మంత్రి వర్గాన్ని జనతా ప్రబుత్వంలోని మంత్రి వర్గంతో పోల్చి చూస్తే తేడా కనిపిస్తుంది దీనికి పాపం ప్రదాన మంత్రిని నిందించాల్సిన పని లేదు ఎందువల్లనంటే అక్కడ ఉన్న సరుకులో నించేకదా ఆయన ఎంపిక చెయ్యాలి! అందువల్లనే ఇప్పుడు షనీఖాన్ చౌదరిలు హెచ్ కె ఎల్ బగత్‌లు మనకి తప్పలేదు


శ్రీమతి గాంది పద్ధతికి ఆమె కుమారుడి పద్ధతికి నాకేమి తేడా కనిపించడం లేదు అయితే కుమారుడు కొంత మెరుగుగా తల్లికన్నా అసహనం తక్కువగా ఉన్న వ్యక్తి అనే చెప్పాలి అసలు ప్రదానమైన అంశం ఎమిటంటే ఉన్నత స్థాయిలో అదికార వికేంద్రికరణ జరిగిందా అన్నది నిస్సంకోచంగా లేదని చెప్పవచ్చు మనకి ఇంకా సామ్రాజ్యవాద తరహా ప్రబుత్వమే ఉన్నది ఉన్నత స్థాయిలో ఉన్న కొందరి చేతులలో ప్రబుత్వంలో లేని కొందరి వ్యక్తుల చేతులలో కూడా అది అదికారం కేంద్రీకృతం కావడానికి అనుకూలంగా ఉన్నది ఇండియాగేట్ పచ్చిక బయలుని కేంద్ర ప్రజాపనుల శాఖ నించి కొత్త ఢిల్లీ నగర పాలక సంఘం తన అజమాయిషీ లోకి తీసుకున్నదని ఇటీవల ఢిల్లీ పత్రికలో ఒక వార్త పడింది • ఎందుకు? ప్రదాన మంత్రి అలా చెప్పారు కాబట్టి కన్నాట్‌ప్లేస్‌లో ఇంతకు ముందుకన్నా ఎక్కువ చెట్లు పల వృక్షాలు పెంచుతారు ఎందుకంటే ప్రదాన మంత్రి అలా ఉండాలన్నారు కాబట్టి దూరదర్శన్‌లో రజని కార్యక్రమం చాలా బాగుంటుంది ఎందుకంటే ప్రదానమంత్రి దానిని చూస్తారు కనుక కేరళ ముఖ్యమంత్రి కరుణాకరన్



పదవిని పోగొట్టుకోవచ్చు ఎందుకంటే ఆయన కేరళలో జాలర్లు నివసించే ఒక పల్లెలో ఇళ్ల కేటాయింపు జరగకపోవడానికి తగిన కారణాలని వివరించలేదు కాబట్టి ఎవరికి వివరించ లేదు? బహుశ ప్రదానమంత్రికే కావచ్చు ప్రదానమంత్రి ఇది అడిగారు అది కావాలన్నారు అది కోరారు కాబట్టి పనులు జరగాలి ఇలాగే సాగుతుంటుంది

ప్రస్తుతం ప్రదాన మంత్రికి జాలర్లు నివసించే పల్లెలకి మించి తెలియదు పలవృక్షాల గురించి అంతకంటే తక్కువే తెలుసు విదేశీ ప్రముఖు డెవరైనా మన దేశాన్ని సందర్శించడానికి వచ్చినప్పుడు ఆయనతో పాటు ప్రదాన మంత్రి కన్నాట్ ప్లేస్‌ని ఎప్పుడో ఒకసారి సందర్శిస్తారు న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్క్‌ని అబివృద్ధి చెయ్యాలని అమెరికా అద్యక్షుడు రీగన్ లేదా లండన్ లోని సెయింట్ జేమ్స్ పార్క్‌లోని బూరుగ వృక్షాల గురించి బ్రిటిష్ ప్రధాన మంత్రి మార్గరెట్ థాచర్ అజ్ఞలని జారి చెయ్యడం మీరెప్పుడన్నా విన్నారా? స్కాట్‌లాండ్‌లో ఉన్న ఒక చిన్న పల్లెటూరిని శ్రీమతి థాచర్ సందర్శించి అక్కడ ఇళ్ల కేటాయింపుకి సంబందించిన ఆజ్ఞలని ఆమె జారీ చేస్తారా? అలా ఆమె కనుక చేస్తే అక్కడి స్థానిక సంస్థ ఆమెపై విరుచుకు పడుతుంది ఎందుకంటే ఆదేశాలలో చట్టబద్ధంగా ఎవరి అధికారాలు వారివే చివరికి ప్రదానమంత్రి కూడా సాదారణ పరిస్థితులలో అందులో జోక్యం చేసుకోడానికి వీలు లేదు కేరళలో ఇళ్ల కేటాయింపులు ఆ రాష్ట్ర ప్రబుత్వానికి సంబందించిన విషయం దానికి ప్రదానమంత్రి కార్యాలయానికి ఎలాంటి సంబందం లేదు ఆ సంగతి ప్రదానమంత్రికి తెలియ చెప్పటానికి అక్కడ సరైన ముఖ్యమంత్రి ఉండాలి అందువల్లనే మనకి సరిఅయిన ముఖ్యమంత్రులు ఎక్కడా ఉండరు నారాయణ్ దత్ తివారి లాంటి వ్యక్తిని కూడా టెలిఫోన్ మీద అజ్ఞలు జారి చేసి సునాయాసంగా పదవినించి తప్పించవచ్చు తివారిలకే ఆవిదంగా జరిగినప్పుడు కరుణాకరన్‌లు దానిని గమనించి నోరు మెదపకుండా జాగ్రత్తగా మసులు కుంటారు ఇలాంటి పరిస్థితే వస్తే హెగ్డే ఎం చేస్తారో అనిపిస్తుంది నాకు కర్నాటకలోని జాలర్లు నివసించే ఒక పల్లెని ప్రదాని సందర్శించి అక్కడికక్కడే అజ్ఞలు జారి చేస్తే హెగ్డే ఏమంటారు? హెగ్డే కూడా ఒకరకం కాంగ్రెసు వ్యక్తే అయితే ఆయన కూడా కరుణాకరన్‌లాగే ఆ విషయాన్ని నవ్వుతూ తేలికగా తీసుకుని తమ పదవిని నిలబెట్టుకుంటారని నా ఉద్దేశ్యం

అదికారం గ్రామీణస్థాయి వరకూ కిందికి దిగి వికేంద్రీకరణ జరిగితేనే ఈ దేశంలో మార్పు వస్తుంది ప్రదాన మంత్రులు పైనించి దిగివచ్చినట్లు ఊడిపడటం తమ కిందివారికి అజ్ఞలు జారిచెయ్యటం ఆగితే తప్ప దేశం బాగుపడదు అప్పుడే మనకి నిజంగా విప్లవం వచ్చినట్లు □





kiron/apco/854

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 1972)

శుక్రవారం 25 31 అక్టోబరు 85
శ్రీక్రోదన నామ సం అశ్వయుజ శు ద్వాదశి
సంపుటము 78 సంచిక 7

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు 2 50
పోస్టులో 6 నెలల చందా	రు 71-50
పోస్టులో 12 నెలల చందా	రు 143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాందినగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

వినాయకచవితి ప్రత్యేక సంచిక

వినాయక చవితి ప్రత్యేక సంచిక ముఖచిత్రం అష్ట గణపతులు చాల బాగున్నది గణపతి గడపదాటితే కథ చాల బాగున్నది రచయిత శ్రీ మంత్రవాది మహేశ్వర్‌కు ధన్యవాదములు

గాజుల మల్లేశం
దూహఖతర్ (అరేబియన్ గల్ఫ్)

* * *

13–19 సెప్టెంబర్ ఆంధ్ర సచిత్ర వారపత్రికో ముఖచిత్రం అష్టగణపతులు చాలా బాగుంది పూర్తి నవల అక్షింతలు మరియు ఇతర కథలు కూడా చాలా బాగున్నాయి

కె వి వి శేషగిరిరావు, రాజమంద్రి

విమర్శ నిర్మాణాత్మకంగా ఉండాలి

డా జయ్ దుబాషి వ్రాసిన ప్రైవేటు సంస్థలాంటి ప్రభుత్వం వ్యాసము బాగానే ఉన్నది కాని ఇది అంతా నెహ్రూ కుటుంబాన్ని వేలెత్తి చూపుతున్నారు ప్రభుత్వం ప్రమాదకరమైనది నెహ్రూ ఆయన కుమార్తె ప్రమాదకరమైనవారు బాగా ఉన్నది అసలు మన ఆర్థిక వ్యవస్థ స్వబావము ఏమిటి దాని అబివృద్ధి ఎలా జరగాలి ఈ మౌలిక సిద్ధాంతమును గూర్చి విమర్శించి సూచనలు ఇవ్వాలి దుబాషీగారు చక్కటి విమర్శకులు కాని ఈ విమర్శ నిర్మాణాత్మకముగా ఉండాలి ఈ విమర్శకులు ఏ ఆర్థిక విధానాన్ని సూచించరే దాని పూర్వాపరాలు చర్చించరే మన ఆర్థిక వ్యవస్థ దాని అభివృద్ధికి వీరి సూచన ఏమిటి సాంఘిక రాజకీయ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉండాలి? ఇది జాతికే సవాల్ ఇలాంటి మేదావులు నిర్మాణాత్మక విమర్శ చేయాలి చేయనినాడు వీరి సాంఘిక బాధ్యత మరచిపోతున్నారు

డి గిరికుమారి తణుకు

హిందువులని గురించి

27 సెప్టెంబర్ – 3 అక్టోబర్ సంచికలో ఉత్తరాల శీర్షికలో సరెళ్ళ రవికుమార్ (హైద్రాబాద్) గారు జయ్‌దుబాషి గారి చిత్తశుద్ధిని శంకించడం చూస్తే – మన జాతిమీద – మన దేశంమీద – మనమీద మనకే సరైన అవగాహన లేదనే అన్పిస్తుంది జయ్‌దుబాషి గారి నేరమల్లా మనం హిందువులం అనడమే హిందూ అనే పదం ఎక్కడి నుండి వుద్భవించిందో – సిందూ హిందూగా రూపాంతరం ఎలా జరిగిందో సోషియల్ స్టడీస్‌లో 20 శాతం మార్కులు వచ్చిన అబ్బాయిలు సైతం చెప్పగలరు

మనం భారతీయులం అనే దానికంటే మనం హిందూవులం అని అనడం ఎంతో సబబు అని– అందులో ఏ తప్పు లేదని– ఎటొచ్చి భవిషత్కాలానికి కూడా శ్రేయస్కరమని నా అభిప్రాయం ఈ హిందూమతాన్ని గాని హిందువులను గాని ఏ మత ప్రవక్త స్థాపించ లేదు– తమ గుప్పెట్లో పెట్టుకుని ఎవ్వరూ శాసించలేదు సృష్టి ఆది నుంచి– కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు నిరంతరం ప్రవహిస్తూ వచ్చే సంస్కృతి సమ్మేళనమే యీ హిందూయిజం

కొద్ది మంది మైనారిటీల మెప్పుకోసం ఎవరో కొందరు– అప్పుడప్పుడు తమాషాలు చేస్తుంటారు వాటిని మనం గమనిస్తూ– ఖండిస్తుండాలి

రేపు– అదే మైనారిటి వర్గాల వారు టట్– మేం భారతీయులం కూడ కాదు ఫో అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు– ఎందుకంటే చరిత్రలో భరతునికి పుట్టిన వాళ్ళు భారతీయులు అని వుంది కదా

మరి– మైనారిటి వర్గాలతో కల్సివున్న మన దేశస్తులను హిందూ వులుగా ఎలిస్తే మంచిదా? ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన పుస్తకంలోని పాత్ర భరతుడు అతని పేరుతో రూపం చెందిన భారతీయులని పిలిస్తే మంచిదా?

అందుకే నెహ్రూజీ ముందు చూపుతో జైహింద్ అంటూ వచ్చారు

ఎ ఆర్ మూర్తి కడప


సరి అయిన పేర్లు

అనంతపురం నుంచి శ్రీ పాణ్యం రామశాస్త్రిగారు చాళుక్య శిల్ప కళా వైభవం అనే నా ప్రచురితమైన వ్యాసం గురించి వ్రాసిన శాస్త్రిగారికి నా కృతజ్ఞతలు శాస్త్రిగారు వారి ఉత్తరంలో పట్టదకల్‌కు పట్టదకల్ అని ఐహోల్‌కు ఐహొలి సరిఅయిన పేర్లు అని తెలిపారు కాని ఇంటర్మీడియట్ బి ఏ యం ఏ చరిత్ర పురావస్తు శాస్త్ర పాఠ్య గ్రంధాలలో వాటిని పట్టదకల్ ఐహోల్ అని మాత్రమే పేర్కొనడం జరిగింది విద్యార్థులకోసం తెలుగు అకాడమి వారు ప్రచురించిన పుస్తకాలు అవి అందువల్ల ప్రామాణిక గ్రంథాలనడంలో ఎలాంటి సందేహం లేదు

శ్రీ శాస్త్రి చాళుక్యుల వారి శిల్పాల గురించి మరి కొన్ని వివరాలు తెలియజేశారు కాని అవన్నీ నా వ్యాసంలో పేర్కొనడానికి సాధ్యపడదు చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రతి ప్రాంతానివి వెలికి తీస్తే గంపెడంత చరిత్ర దాగి వుంటుంది అందులో ప్రముఖమైన సంఘటనలే వ్యాస రూపంలో సంక్షిప్తంగా అందించడానికి వీలవుతుంది

వరికూటి వెంకట సుబ్బారెడ్డి గుంటూరు

చాయాచిత్రాల పోటీలో మొదటి బహుమతి రు 1000/- పొందిన ఫొటో



ముదిమి

ఫొటో శ్రీమతి ఎం కన్యాకుమారి


సాంకేతిక వివరాలు

కెమెరా–నికాన్ ఎఫ్ ఎం–2 లెన్స్ 1 4–50 ఎం ఎం ఫిలిం సైజు : 35 ఎం ఎం ఆర్వో ఎఫ్ 4 షట్టర్ స్పీడ్ 1/125 పగలు

ఛాయాచిత్రాల పోటీలో బహుమతి పొందిన ఛాయాగ్రాహకులు

శ్రీమతి ఎం కన్యాకుమారి

ఆంధ్రసచిత్ర వారపత్రిక నిర్వహించిన ఛాయా చిత్రాల పోటీలో మొదటి బహుమతి రు 1000/- పొందిన శ్రీమతి ఎం కన్యాకుమారి (28) స్కూలు ఫైనల్ వరకు మదరాసులో చదివారు శ్రీవారి ఉద్యోగ




రీత్యా ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు ఫొటోగ్రఫీ కోర్సు- జె ఎన్ టి యు లో ప్రయత్నించి సటు దొరకక పోయినా నిస్పృహ చెందకుండా కృషి చేస్తున్నట్లు తెలియ చేశారు భర్త మామగారు ముద్దా విశ్వనాథం గార్లు భాగ్యనగర్ ఫొటో ఆర్టిస్ట్స్ క్లబ్ మరెందరో సినియర్ ఫొటో గ్రాఫర్లు తమకి ప్రోత్సాహం అందచేస్తున్నట్లు పేర్కొన్నారు ప్రకృతిని చలన చిత్రంలా నిశ్చలన చిత్రంలో ప్రతిబింబింప చెయ్యాలన్న అభిలాష తమకి ఉన్నట్లు వెల్లడించారు

* * * * *

శ్రీ ఎం అప్పారావు

పోటీలో రెండవ బహుమతి రు 750/- పొందిన శ్రీ మొదిని అప్పారావు (48) తూ గో జిల్లా పెద్దాపురంలో జన్మించారు ప్రస్తుతం విజయవాడలో ద మ రైల్వేలో ఛీఫ్ డ్రాఫ్ట్స్ మన్‌గా పనిచేస్తున్నారు 1955లో ఫ్రీహేండ్ అవుట్‌లైన్ మోడల్ డ్రాయింగ్ లలో ఉత్తీర్ణులైనారు 1958 లో డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌లో డిప్లొమా తీసుకున్నారు 1958 నించి 1960 దాకా డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పాలిటెక్నిక్ లో పని చేసి 1961లో రైల్వేలో డ్రాఫ్ట్స్‌మన్‌గా చేరారు పెయింటింగ్ ఫొటోగ్రఫీ వీరి హాబీలు 1965 నించి ఛాయాగ్రహణంలో కృషి




చేస్తున్నారు. వీరి రేఖా చిత్రాలు, వర్ణ చిత్రాలు, ఛాయాచిత్రాలు అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురింప బడ్డాయి. కొన్నిటికి బహుమతులు కూడా లభించాయి. అఖిల భారత ఛాయా చిత్రాల ప్రదర్శనలో ఎన్నో సార్లు పాల్గొన్నారు. వీరు తీసిన ఫొటోలు ఢిల్లీ కలకత్తా భోపాల్ మదరాసు హైదరాబాదు విశాఖపట్నం కాకినాడ మచిలీపట్నం మొదలైన చోట్ల ప్రదర్శింప బడినట్లు తెలియ చేశారు యువతరానికి చాయాగ్రహణ కళని నేర్పటం ఛాయాచిత్రాల ప్రదర్శనలలో పాల్గొనటం అంటే వీరికి ఇష్టం

* * * * *

శ్రీ డి మంగరాజారావు

మూడవ బహుమతి రు 500/- పొందిన శ్రీ ద్రోణంరాజు మంగరాజారావు (48) జన్మస్థలం కృష్ణాజిల్లా ముక్త్యాల- భార్య ముగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబం వీరిది భీమవరం కళాశాలలో చదివారు ప్రస్తుతం అక్కడే జీవిత బీమా సంస్థలో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు గతంలో వీరి ఫొటోలు కొన్ని వారపత్రికలలో ప్రచురితం అయినాయి కేరళ



అడవి ఎక్కడే చెలీ....

చీకటి తెరవెనుక కాలం
ముఖం మార్చుకుంటోంది
పూల అలవెనుక మనస్సు
గాయం మాన్చుకుంటోంది
సాగరం ఎక్కడే చెలీ
ఈ శిలాగమనమోపలేను

గడియారం కదలి కదలి
గుండె మీద రాలుతోంది
రక్తధార పొంగి పొంగి
కనులలోంచి జారుతోంది
బ్రతుకు ఎక్కడే చెలీ
మిధ్యా బారాన్నిక మోయలేను
పగిలిన అద్దంలో
సూర్యముఖం చూశాను
చిందిన పూవెరిలో
సత్యదర్శనం చేశాను
అడవి ఎక్కడే చెలీ
కొరివి నై బ్రతకలేను


– గుంటూరు ఎసుపాదం

బహుమతి పొందిన ఛాయాగ్రాహకులు

టూరిజం డెవలప్ మెంటు కార్పొరేషన్ వారు నిర్వహించిన ఛాయాచిత్రాల పోటీలో వీరు తీసిన చిత్రాలకి కన్సొలేషన్ బహుమతులు వచ్చాయి పురాతన నాణెములు స్టాంపులు సేకరించడం విహార యాత్రలు వీరి అభిరుచులు నలుపు – తెలుపు చిత్రాలంటేనే తమకి ఇష్టం అనీ వాటిలోనే జీవకళ ఉట్టిపడుతుందని క్లోజప్ ఫొటోగ్రఫీ తమ ప్రత్యేకత అని అన్నారు


శ్రీ కె బవానీ శంకర్

ఇదే పోటీలో రు 250/– చొప్పున ప్రత్యేక హుమతులని అందుకున్న ముగ్గురిలో ఒకరైన శ్రీ కె భవానీ శంకర్ (21)కి ఎస్ ఎస్ ఎ చదివేరోజుల నించీ ఛాయాగ్రహణంపై అభిమానం కలిగింది నివాసం హైదరాబాదు సాంస్కృతిక సంస్థ యువమిత్ర కార్యదర్శిగా ఉండటం వల్ల ఎందరో



కళాకారుల పరిచయం కలిగి తమ అభిరుచులు మరింత ప్రభావితమైనాయని అన్నారు రంగుల కల చిత్రానికి స్టిల్ ఫొటోగ్రాఫర్ శ్రీ భరత్ భూషణ్ దగ్గర పనిచేసేటప్పుడు దర్శకుడు శ్రీ బి నరసింగరావుకి దగ్గర కావటం జరిగిందని అది తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు చలన చిత్ర ఛాయాగ్రహణంలోకి వెళ్ళాలన్న తమ ఆశయానికి దోహదం చేసినవారు శ్రీయుతులు యు విశ్వేశ్వరరావు మోహన్ కృష్ణ సాయిచంద్ దేవీప్రియలని పేర్కొన్నారు వీరు తీసిన ఫొటోలు అనేక తెలుగు ఇంగ్లీషు పత్రికలలో పడ్డాయి వీరికి ఛాయాగ్రాహకుడిగానే కాక రంగ స్థల నటుడిగా కూడా బహుమతులు వచ్చినట్లు తెలిపారు ప్రస్తుతం దర్శకుడు శ్రీ యు విశ్వేశ్వరరావు యూనిట్‌లో (మదరాసు) పనిచేస్తున్నట్లు తెలియ చేశారు

* * * * *



శ్రీ ఎస్ ఎస్ మూర్తి

ప్రత్యేక బహుమతిని అందుకున్న మరొక ఛాయాగ్రాహకుడు శ్రీ ఎస్ ఎస్ మూర్తి (స్వహారి ఎస్ మూర్తి) కాకినాడలో పుట్టారు అక్కడే ఎ ఆర్ ప్రభుత్వ కళాశాలలో బి ఎస్ ఎ చదివారు


విశాఖపట్నంలోని కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సంస్థలో పనిచేస్తూ ఆంధ్ర విశ్వ విద్యాలయంనించి ఎం ఎ డిగ్రీ తీసుకున్నారు తర్వాత కొండ్లా

బొంబాయిలలో ఇఫ్కో ఫెర్టిలైజర్స్ సంస్థలో కొంతకాలం పనిచేశారు ప్రస్తుతం కాకినాడలోని

గోదావరి ఫెర్టిలైజర్స్ సంస్థలో జూనియర్ మేనేజర్‌గా ఉంటున్నారు వీరి శ్రీమతి విశాఖపట్నం

నేవల్ బేస్‌లో ఉద్యోగం చేస్తున్నారు శిరిష విజయ్ వీరి చిరంజీవుల పేర్లు. నటన, ఫొటోగ్రఫీ కలం స్నేహం వీరి అభిమాన విషయాలు.

* * * * *




శ్రీ పి రఘోత్తమ

ఛాయాచిత్రాల పోటీలో ప్రత్యేక బహుమతి గ్రహీత శ్రీ పి రఘోత్తమ (21) కర్నూలు వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ మూడవ సంవత్సరం చదువు

తున్నారు ఫొటోగ్రఫీ ఈత వీరి హాబీలు వారి సోదరులు డా పి రంగనాయకులు వద్ద ఛాయాగ్రహణంలోని మెళకువలని జాగ్రత్తలని తెలుసుకున్నట్లు తెలియ చేశారు ఇంతకుమించి వీరు తమ వివరాలేమి తెలియ చేయలేదు □

ఛాయాచిత్రాల పోటీలో రెండవ బహుమతి రు. 750/- పొందిన ఫొటో



మహిష స్నానం


ఫొటో శ్రీ మొదిని అప్పారావు

సాంకేతిక వివరాలు

ఎఫ్-8 షట్టర్ స్పీడ్ 1/125 సె కెమెరా నికాన్

లెన్స్ ఎఫ్-2 సమయం ఉదయం 8 గం

ఛాయాచిత్రాల పోటీలో మూడవ బహుమతి రు. 500/- పొందిన ఫొటో



"ఓహో ఎంత అందం'

ఫొటో : శ్రీ డి మంగరాజారావు

సాంకేతిక వివరాలు

కెమెరా : మమియా అపర్చర్ 11 స్పీడ్ 1/1000

విజయవాటికలో ఆరుద్ర షష్టి పూర్తి అభినందన సభ

సెప్టెంబరు 1వ తేదిన మద్రాసు పుర ప్రముఖులైన శ్రీ రమణయ్యరాజా ఆధ్వర్యంలో ఆరుద్రకు షష్టిపూర్తి ఉత్సవం ఘనంగా జరిగింది ఒక తెలుగు కవికి తమిళనాడులో మహోత్సవం జరిపితే తెలుగుగడ్డ మీద జీవించే ఆంధ్రుడికి చీమకుట్టినట్టైనా ఉండదా అని విజయవాడ ప్రముఖులు అనుకొని తేలుకుట్టినట్టుగా విజృంబించి 22 9-85న వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో బారిఎత్తున ఆరుద్రకు షష్ట్యబ్దిపూర్తి అబినందన సభను జరిపారు

నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా కె రాజారామమోహనరావు ముఖ్య అతిదిగా శ్రీ నండూరి రామమోహనరావు సబాధ్యక్షులుగా డా జి ఎస్ రాజు సన్మానకర్తగా నగర మేయర్ శ్రీ అయితారాములు బహుమతి ప్రదానకర్తగా షష్టిపూర్తి ఉత్సవం సంబరంగా సాగింది

పలువురు ఉపన్యాసకులు అసమగ్రంగానూ అసందర్భంగానూ ప్రసంగించటం జరిగింది ఒక వ్యక్తికి బ్రహ్మాండంగా షష్టిపూర్తి జరుపుతున్నప్పుడు ఆ వ్యక్తి తన రంగంలో సాదించిన విజయాలను గూర్చి ఆ రంగానికి సంబంధించిన ప్రముఖులు ప్రసంగించటం న్యాయం అంతేగాని ఆ రంగంలో ఎంత మాత్రం సంబందంలేని పెద్దవాళ్లను వేదిక ఎక్కించి తక్కిన వాళ్లనోళ్లు మూయించటం పద్ధతికాదు ఆరుద్ర సాహితీమూర్తిత్వాన్ని కొంచెంగానైనా శ్రోతలకు చెబుదామనుకున్న వాళ్ల నోళ్లకు కాలపరిదితో తాళ్ళుకట్టారు ఈ ఒక్క లోపాన్ని అదిగమిస్తే ఆనాటి సబ దిగ్విజయంగా జరిగింది అంత విజయవంతంగా సబ జరగట నికి అంతటా తానై వ్యవహరించిన ఈడ్పుగంటి లక్ష్మణరావు నడుంకట్టడమే కారణం

సమగ్రాంధ్ర సాహిత్యం పూర్తిచెయ్యాలని ఆంధ్రుల సాంఘిక చరిత్రను రాయాలని శ్రీశ్రీ జీవిత చరిత్రను ఆరుద్రే రాయాలని చాలామంది ఆరుద్రను కోరారు అట్లా కోరటానికి కారణాలున్నై అదివరకే సమగ్ర ఆంధ్రసాహిత్యం 12 సంవత్సరాలు ఆరుద్ర రాసి ఉన్నారు ఆంధ్రుల సాంఘిక చరిత్రను ధాయటానికి తగినంత సమాచారం తాను సేకరించి పెట్టుకొన్నట్లుగా మద్రాసు మహాసబలో చెప్పిఉన్నారు వి ర సం ఏర్పడిం తరువాత బేదాబిప్రాయాలు వచ్చినప్పటికీ శ్రీశ్రీ- ఆరుద్రల సాన్నిహిత్యం ఆది నుంచి ఉన్నదే ఇవి బయటకు బాహాటంగా కనుపించే కారణాలు. అరుద్ర కవిగానూ పరిశోధకుడిగానూ, విమర్శకుడిగానూ ప్రసిద్ధుడన్న విషయాన్ని ఈ రోజు కొత్తగా చెప్పవలసిన అవసరం ఎంతమాత్రంలేదు.

తనకు జరిపిన సత్కారానికి ఆరుద్ర ఉచిత రీతిని సమాదానం చెప్పారు అనటం మామూలు ధోరణి. ఆరోజు ఆరుద్ర తను గావించిన కృషిని గురించి గట్టిగానే మాట్లాడారు. తాను మార్క్సిస్టుననే విషయం మరోసారి వేదికమీద నొక్కివక్కాణించారు తనకున్న మార్క్సిస్టు కళ్ళద్దాలు చరిత్రను, వెల్లడించారు. శ్రీ శ్రీ జీవిత చరిత్రను తాను రాయగలనని కాని తనకు రాగద్వేషాలు అంటగడతారని చెబుతూ ఆధునిక యుగంలోనే ప్రకరణంలో శ్రీ శ్రీ సాహిత్యాన్ని, వ్యక్తిత్వాన్ని తాను చెప్పగలనని హామీ ఇచ్చారు.

శ్రీ శ్రీ జీవిత చరిత్రను ఆరుద్ర సమర్థవంతంగా రాయగలరు. రాసేటప్పుడు చిత్తశుద్ధితో రాస్తే రాగద్వేషాల ప్రశక్తి ఉండదు. శ్రీ సోమసుందర్ మధిరవ్యాతిర్దర్శనానికి ముందు అచ్చుపడిన లేఖలాగానో, ఇటీవలే నవోదయ పబ్లిషర్స్‌వారు వేసిన తన పుస్తకానికే రాసిన ముందు మాటలా గానో



శ్రీ జి ఎస్, రాజు ఆరుద్ర దంపతులకి సన్మానం చేస్తున్న దృశ్యం

సాహిత్యాన్ని కళలను విలక్షణరీతిలో అనుశీలించే అవకాశాన్ని కలిగించాయని ఆయన చెప్పారు బాష ప్రజల నాలుకలమీద ఉన్నదని నిజమైన సాహిత్య వేత్త ప్రజల బాషానాడిని పట్టుకొనగలగాలని విశదం చేశారు చిన్నయ సూరి కూడా వ్యావహారికాంధ్రాన్ని తన బాల వ్యాకరణంలో ఒక విధంగా అంగికరించారని ఆ విషయాన్ని కొంతమంది పండితులతో తాను సూత్రాల ఆదారంగా చర్చించానని చెప్పారు

సమగాంధ్ర సాహిత్య చరిత్ర పూర్తి చేస్తానని ఆంధ్రుల సాంఘిక చరిత్రను రాయటానికి వీలుకల్పించుకుంటున్నానని సభాముఖంగా ఉంటే నిజంగానే రాగద్వేషాలు అంటగడతారు

నాలుగు దశాబ్దాల ఆరుద్ర సాహిత్య ప్రస్థానానికి మద్రాసులో ప్రారంభమై ఈనాడు తెలుగుదేశంలో నలుమూలలా సాగుతున్న సన్మాన సత్కారాలను తక్కువగా అంచనా వెయ్యటంగాని భావించటంగాని మంచిదికాదు ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆరుద్ర కృషి అపారమైనది అసాధారణమైంది అటువంటి వ్యక్తికి సన్మాన కార్యక్రమం మొదలుపెట్టి ఆనందంగా నిర్వహించిన విజయవాడ నగర ప్రముఖులు సభకు విచ్చేసిన సాహిత్య ప్రియులు అందరూ అభినందనీయులే

— ఒక పరిశీలకుడు

సీరియల్

త్రివేణీ సంగమం

ఉరాటి వెంకటరావు

(గత సంచిక తరువాయి)

శగలు క్రక్కుతూ బారంగా ఆగింది ట్రైను

బేగ్ పుచ్చుకుని బండి దిగింది వనజ ఆమె వెనకాలే సూట్‌కేస్ పట్టుకుని దిగింది అరుందతి

ఔటు గేటు వద్ద టికట్ కలెక్టర్‌తో అరుందతి తన పరిస్థితి చెప్ప టికెట్ డబ్బులు చేతిలో పెట్టగానే మరి మారు మాట్లాడలేదు ట ఎ

ఇద్దరూ రిక్షా చేయించుకుని ఇల్లు చేరుకున్నారు

అది ఇల్లనే కంటే సత్రం అంటే బావుంటుందేమో ఎల్లాపాపలతో నానా గోలగా వుందక్కడి వాతావరణమంతా

ఈ ఇంట్లో పది కుటుంబాలు అద్దెకుంటున్నాయి ఆపైన కనిపించే గదిలో నేను వుంటున్నాను అంటూ మెట్లెక్కింది వనజ మౌనంగా ఆమె ననుసరించింది అరుందతి

ఆ రూములో ఒక రేడియో కాటు రెండు కుర్చీలున్నాయి ఆ ప్రక్కనే బల్ల మీద రంగు వెలిసపోయి పాతబడిన టెబిలు పేనుంది మిగిలిన చిన్న చితక వస్తువులన్నీ అస్తవ్యస్తంగా పడున్నాయి

వనజ ప్లగ్ పెట్టడంతో టెబిలుపేను డబడబా శబ్దం చేసుకుంటూ తిరగనారంబించింది

క్రింద ఎల్లల గోల పైన పేను మోత ఎదో మిల్లులో కడుగు బెట్టినట్లనిపించింది అరుందతికి

ఇది నా జీవితం ఎలా వుంది? అడిగింది వనజ

అమ్మా నాన్నను వదలేస నువ్వొకర్తివి ఈ గదిలో ఉంటూ ఎం చేస్తున్నట్లు ఆశ్చర్యంగా అనుమానంగా అడుగుతూ మంచం మీద కూలబడింది అరుందతి

వనజ ఆ మాటలకు సమాదాన మివ్వకుండా క్రందిక దిగి మళ్లా పైకొచ్చింది

అమ్మా! అయ్యగారు ఈ రాత్రికి వచ్చేయమన్నారు ఎవరూ లేరంట అన్నాడు లోపలకొచ్చి ఓ పైజామా వేసుకున్న వ్యక్తి

జరిగిన కథ–3 అరుంధతి రూంమేట్స్ వనజ గరిజ ఘాల అరుందతి కాలేజీలో వరకట్నం తీసుకునే యువకుడిని పెళ్లి చేసుకోనని చేసిన ప్రమాణానికి కట్టుబడి పెళ్లి మానేయగా ఉమ రమలకు పెళ్లి చేస్తారు మాదవరావుగారు మాదవరావు పెద్ద కూతురు పెళ్లి చేసుకోలేదనే దిగులుతో నే మంచం పట్టి మరణిస్తారు తండ్రి మరణంతో ఎకాకవుతుంది అరుందతి అరుందతికి రమేష్ దగ్గర నుంచి ఉత్తరం వస్తుంది తను చదివిన కాలేజీలో నే కాళీలున్నాయని తెలుసుకుని ఆమె అప్లై చేస్తుంది ప్రిన్సిపాల్ వారం రోజుల్లో పోస్టింగ్ ఆర్డర్సు పంపిస్తానని వాగ్దానం చేయగా తిరుగు ప్రయాణం అవుతుంది ప్రయాణంలో తన క్లాస్ మేట్ వనజను కలుస్తుంది

తప్పకుండా వస్తానని చెప్పు అని వనజ అనడంతో అతడు వెంటనే వెళ్ళిపోయాడు

ఆమె పరిస్థితి ప్రవర్తనపై అనుమానం కలిగింది అరుందతికి వెంటనే అక్కడి నుండి వెళ్ళిపోవాలనిపించింది

బాత్‌రూములోకి పద మొహం కడుక్కుని కాస్త రిప్రెషయితే బావుంటుంది అంది వనజ

ఇద్దరూ బాతురూము నుండి రాగానే ఒక కుర్రవాడు టిఫను పొట్లం ప్లాస్కుతో కాపీ బల్ల మీద వుంచి వెళ్ళిపోయాడు

టిఫను అయేంతవరకు అరుందతి ఆమెను మరేం అడగలేదు

ఐతే ఆమెను గూర్చి తెలుసుకోవాలన్న జిజ్ఞాస మాత్రం పీడింపక పోలేదు

నువ్విప్పుడు నాటకాలు వేయడం లేదా? అడిగింది అరుందతి కాస్సేపైన తర్వాత

అవి మానేసి ఐదు సంవత్సరాలైంది నా జీవితం ఒక కథ అని చెప్పాను కదూ! చెబుతాను విను నా విషాద గాథ చెప్పుకోడానికి నీ కంటె ఆప్తులెవరు దొరుకుతారు? అంటూ చెప్పడం ప్రారంబించింది వనజ

ఆత్రంగా వినసాగింది అరుందతి

6

అయ్యా రామారావు గారూ! గొడుగు మూస్తూ లోపల కొస్తున్న పేరయగార్ని రండి అంటూ సాదరంగా ఆహ్వానించాడు రామారావు

బయట పెళ్ళున ఎండ కాస్తోందేమో లోపల కొచ్చేసరిక చీకటిగా అనుతోంది ఆపసోపాలు పడుతూ సోపాలో చతికిలబడ్డారు పేరయగారు

ఈ ఎడు ఎండలు మరి విపరితంగా వున్నాయిలెండి అంటూ అమ్మా వనజా! కేక వేసాడు రామారావు

మరచెంబుతో మంచినీళ్ళు పట్టుకొచ్చింది వనజ

ఎత్తిన చెంబు దించకుండా నీళ్లన్నీ గటగటా త్రాగేస కాస్త స్థిమితపడ్డారు పేరయగారు

ఇప్పుడు చెప్పండి వెళ్ళిన పనేమైందో అన్నాడు రామారావు

ఎమని చెప్పమంటారు? వాళ్లకమ్మాయి అన్నివిదాలా నచ్చింది ఐతే ఎటొచ్చి మాట పూర్తి చేయకుండానే పొడుం పట్టు పీల్చి తుండు గుడ్డతో ముక్కు వత్తుకున్నారు పేరయగారు

అతడేం చెబుతాడోనని ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారు రామారావు దంపతులు

మరేంలేదు అమ్మాయి నాటకాలేవో వేస్తూ వుంటుందని విన్నారట అందుకని

ఐతే ఏమయ్యా? నాటకంలో వేస్తే తప్పా? పెళ్లిక ఆమె నాటకాలలో వేయడానికి సంబంధం ఎమిటి?

అహ అదికాదు వాళ్ళ పాయింటు

మరేమిటయ్యా? మేమేమైనా నాటకాలు వేసుకుంటూ బ్రతకే వాళ్ళమా?

కాకుంటే కళ కోసం ప్రాకులాడే మనుషులం రేప్రొద్దున-పెళ్ళయిన తర్వాత మానేయమంటే మానేయదా? ఆ మాత్రానికి సంబందమే త్రోసిపుచ్చి పారేయాలా? మండిపడ్డాడు రామారావు

నన్నేం చేయమంటారు వాళ్ళన్న ముక్క మీ దగ్గరకు చేరవేసాను

సరేలెండి అంతకంటె మీరేం చేయగలరు?

మరి వస్తాను అంటూ లేచారు పేరయగారు

తండ్రి ఆరాటాన్ని అర్థం చేసుకుంది వనజ

అమ్మా వనజా ఆప్యాయంగా పిలిచాడు రామారావు

మౌనంగా నిలుచుంది వనజ

నువ్వేం బాదపడకు తల్లీ ఈ సంబంధం కాకుంటే దీనిని తలదన్నే మరో మంచి సంబందం తీసుకొస్తాను అంటూ ఆమెను దగ్గరకు తీసుకుని తల నిమిరాడు

నాన్నా! ఆ ఎలుపులో ఎదో తెలియని బాద దుఃఖం మిళితమై వున్నాయి.

దిగులుపడకు తల్లీ!

అదికాదు నాన్నా నా నటనను చూసి అద్భుతం అంటూ పూలమాలలు గుప్పించే ఈ సమాజం నా మెడలో తాళిగట్టడానికెందుకు సందేహిస్తోందో తెలీటం లేదు.



ఎవరో మూర్ఖులన్న మాటలు నువ్వు పట్టించుకోకమ్మా

ఒక డ్రామా యాక్టరైనంత మాత్రాన ఆమెకు శీలం వుండదనేనా ఈ సంఘం అబిప్రాయం ఆవేశంగా వున్నాయి ఆమె మాటలు

అందరూ అలానే వుండరు కళ అంటె ప్రాణం పెట్టే వాళ్ళూ కళాకారులను గౌరవించేవాళ్ళూ కూడా వున్నారమ్మా ఈ సంఘంలో లేకుంటె మనదేశంలో నాటకాలు నృత్యాలు సంగితం అన్నీ ఏనాడో మరుగున పడిపోయి వుండేవి ఈనాడూ ఇంకా కూచిపూడి నృత్యాలకు ప్రభుత్వం అవార్డులిస్తూనే వుంది ఆలాగే అలనాటి జానపద గేయాలు అనునిత్యం రేడియోలో వింటూనే వున్నాం జరిగిందానికి నువ్వేం దిగులు పెట్టుకోక హాయిగా వుండు ఊరడించాడు రామారావు ఆమె కళ్ళు తుడుస్తూ

అంతలో వనజా అంటూ బిగ్గరగా కేకవేసాడు సుదాకర్ లోపల నుంచి

ఎందుకన్నయ్యా ఆ గావు కేకలు నేనిక్కడే వున్నాను కదా విసుక్కుంది వనజ

సుదాకర్ హాల్లో కొస్తూ మరేం లేదే ఈ రోజు నాకు కేరమ్సు మేచ్ వుంది కాస్త ప్రాక్టీసు కోసం ఎలిచాను

సరేలే సింగిల్సా? డబుల్సా అంది వనజ అలమారా సందులో వున్న

త్రివేణీసంగమం

బొ ర్డును పైకి తీసూ_

మీ రిద్దరూ ఆడండి అన్నాడు రామారావు వారి సంభాషణలో పాల్గొంటూ

కాంతమ్మ కాఫీ పట్టు కొచ్చి ఇచ్చింది రామారావుకు

నాన్నా! మీరూ అమ్మా ఒక పార్టీ నేనూ చెల్లాయి ఒక పార్టీ అలాగైతే గేమ్ మాంచి ఇంటరెస్టుగా వుంటుంది అన్నాడు సుధాకర్

నేనంత తీరిగ్గా లేను అవతల బొలెడంత పనుంది అన్నది కాంతమ్మ

అదేం కుదరదు నువ్వూ నాన్నా కూడ ఆడాలి పట్టు పట్టింది వనజ

దాంతో చేసేదేమి లేక అందరూ కేరమ్స్ ఆడడానికుపక్రమించారు

ఆట జొరుగా సాగుతోంది

నువ్వెప్పుడూ మైనసులే వేసూ_ వుంటావు ఇలాగైతే మేచ్‌లో వెర్రిమొహం వేయవలసిందే చిరాకుపడుతూ అంది వనజ మధ్యలో

వాడింకా నయమే నాకెప్పుడూ డబుల్ మైనసులే పడుతూ వుంటాయి అన్నాడు రామారావు సుధాకర్‌ని సమర్థిసూ_

తండ్రి మాటలకు ఫక్కున నవ్వింది వనజ

అంతలోనే రిక్షా ఒకటి గుమ్మం దగ్గరకొచ్చి ఆగటంతో వారి ఆటకు అంతరాయం కలిగింది

మా చెల్లెమ్మ వచ్చింది అంటూ గబాలున లేచాడు ఆటలోంచి రామారావు

అత్తయ్యా" అంటూ వీధి గుమ్మంలోకి పరుగుతీసింది వనజ

రండి అంటూ ఆమె చేతిలోని బేగ్నందుకుంది కాంతమ్మ

ఏంరా సుధా బావున్నావా? అడిగింది వాళ్ళత్తయ్య రాజేశ్వరమ్మ

మీరంతా హాల్లో కూర్చుని మాట్లాడుతూ వుండండి అంటూ లోపలికి వెళ్ళింది కాంతమ్మ

ఏంమ్మా బాగా చదువుకుంటున్నావా? వనజను దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా అడిగింది రాజేశ్వరమ్మ

చదువైపోయిందత్తయ్యా ప్రసు_తం తినడం తిరగడం కార్యక్రమాన్ని చేపట్టాను

ఆ మాటలకు నవ్వింది రాజేశ్వరమ్మ

సరే అమ్మాయికి పెళ్ళి చేస్తానంటే చెప్పు మంచి సంబంధం ఒకటుంది అన్నది మళ్ళీ రామారావు నుద్దేశిసూ_

పెళ్ళి మాటలు తరువాత మాట్లాడుకోవచ్చు ముంది కాఫీ పుచ్చుకోండి అంది కాంతమ్మ

చెప్పనీయవే ఎలానూ ఈ ఏడు వనజకు పెళ్ళి చేసేయాలనుకుంటున్నాంగా అన్నాడు రామారావు

మా వూరు దగ్గర్లోనే చిన్న గ్రామంలో పెళ్ళికొడుకొకడున్నాడు అబ్బాయి చాలా బుద్ధిమంతుడు పశువుల డాక్టరు

పశువుల డాక్టరా? హేళనగా నవ్వింది వనజ చెల్లెలు గాయిత్రి

అంత తేలిగ్గా తీసి పారేయకు వెటర్నరీ డాక్టరంటే గజిటెడ్ రాంకు జీతం పదిహేను వందలు పైచిలుకే వుంటుంది సమర్థించాడు రామారావు

దాని మాటలకేం గాని చక్కని సంబంధం మన వనజకు ఈడు జోడు చూడముచ్చటగా వుంటుందనుకో

సరే రేపే మీ వూరు వెళదాం నేనెలానూ శలవులో నే వున్నాను భగవంతుడి కృపవల్ల ఈ సంబంధం సెటిలయిపోతే వెంటనే పెళ్ళి చేసేస్తాను అన్నాడు రామారావు

శుభం నేనసలు ఆ పనిమీదే ఇక్కడకు వచ్చాను వనజ పెళ్ళి నా చేతుల మీదుగా జరగాలని నా ఆశ

అరే అప్పుడే వనజ ముఖంలో పెళ్ళి కళ వచ్చేసిందే అన్నాడు సుదాకర్ వనజను ఆటపట్టించాలని

మాట్లాడకుండా సిగ్గుతో తలదించుకుంది వనజ

పెళ్ళిచూపులు నచ్చుకోవడాలు అన్నీ వారం రోజులలో ఐపోయాయి ఐతే వనజ అడపా తడపా నాటకాలలో వేసూ_ వుంటుందన్న విషయం ఎవరూ బయటపెట్టలేదు అతనికి కూడా చదూకున్న అమ్మాయిని చేసుకోవాలనే వుద్దేశం వుండటంతో పెళ్ళికి మరే సమస్య ఎదురవలేదు

వివాహమైన తొలి దినాలు ఆ నూతన దంపతులకెంతో మదురంగా వున్నాయి హనీమూన్‌కని మైసూరు బయలుదేరారు ఒక రోజు జూ మరో రోజు పేలస్ ఇంకో రోజు బృందావనం ఇలా ఒక్కొక్కటి తిలకిసూ_ పులకించారు వచ్చిన ప్రతి సినిమాకి కలిసి వెళ్ళేవారు ఆమె షో రూములో చూసి మోజుపడ్డ ప్రతి చీర కొనేవాడు పెళ్ళికి పెట్టిన నెల రోజుల శలవు ఇట్టే ఐపోయినట్లయిందతడికి

ఆ రోజు వనజ కాపరానికెళ్ళిన మొదటి రోజు

ఇంట్లో కావలసిన సరుకులు కొని పడేసి హాస్పటల్‌కెళ్ళాడతడు

వేళకు కంచం ముందు కూర్చుని తినడం తప్పా మరో పని చేతకాదు వనజకు తండ్రి గారాబం తల్లి ప్రేమ ఆమెనలా తయారు చేసాయనక తప్పదు

ఐతే అలసిపోయి ఇంటికి వచ్చిన భర్తకు ఏం వండి పెట్టాలి? అరగంటసేపు ఆలోచిసూ_ అలానే కూర్చుండిపోయింది అంతలో ఒక ఆలోచన తళుక్కున స్ఫురించింది

వెంటనే లేచి పెట్లోంచి వంటా వార్పూ అన్న పుస్తకం తీసి కార్యక్రమం ప్రారంభించింది

అతడు డైనింగ్ టేబిలు దగ్గర కూర్చున్నప్పుడు పేస్టులా తయారయిన అన్నాన్ని ప్లేటులో వడ్డించటానికి తనకే సిగ్గేసింది తన చేతగానితనానికి







బినాకా ఫ్లోరైడ్
ఇచ్చింది ఈ ఫ్లోరైడ్ రక్షణ



జీవితాంతం నిలిచి
వుండాలంటే మీ పళ్ళు
పిప్పి పళ్ళు కాకుండా ఉండేలా రక్షించుకో
వాలి మరి బినాకా ఫ్లోరైడ్ యిస్తుంది కీలకమైన
ఆ రక్షణని— ఫ్లోరైడ్‌తో ఎందుకంటే, హానిచేసే ఆమ్లాలు
పళ్ళ పైపొరను ఎదుర్కొన్నప్పుడు, పళ్ళలోకి ఫ్లోరైడ్ పీల్చుకోబడి
తద్వారా పళ్ళ ఎనామెల్‌ని పిప్పి పళ్ళు కాకుండా నిరోధించేలా చేస్తుంది
ప్రథమ దశల్లోనే పళ్ళు పిప్పిపళ్ళు కాకుండా చేసేది యిదే మరి
పళ్ళను పిప్పిపళ్ళు కానివ్వకండి, బినాకా ఫ్లోరైడ్‌తో వాటిని అరికట్టండి
జవజీవాలొలికే పళ్ళిక మీవి

బినాకా ఫ్లోరైడ్
టూత్‌పేస్ట్

అగ్రశ్రేణికి చెందిన భారతదేశపు ప్రభావంగల మొట్టమొదటి ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్

ULKA HCG BF 11 85 TEL

త్రివేణీసంగమం

ఏమంటాడో నని బెంగపడింది ఐతే తన ఊహ తారుమారైంది. అతడు ఊ ఆ అనకుండా తినడం చూసి ఆశ్చర్యపోయింది భగవంతుడులాంటి భర్తను పొందాననుకుని ఎంతో పొంగిపోయింది

ఏమండి, వంట బాగా లేదు కదూ!' ఉండబట్టలేక అడిగిందామె

వంటకేం బ్రహ్మాండంగా వుందే ఆ కూర మరి కాస్త వెయ్యి" అంటూ పది రోజుల నుండి పస్తున్నవాడిలా అవురావురుమంటూ తినసాగాడు

నిజం చెప్పండి' నిలదీసిందామె

నిజమే చెబుతున్నాను. వండిన పదార్థాలన్నీ ఎంతో రుచిగా వున్నాయి ఐనా నీకెందుకా సందేహం వచ్చింది?"

"నేనెక్కడ బాధపడతానో నని అలా అంటున్నారు'

అదేంకాదు'

"నేను నమ్మను "

సరే నీ ఇష్టం"

"అన్నం ముద్దయి పోలేదా?"

'నీ మనసెంతో సున్నితమైంది. అందుకే నువ్వొండిన అన్నంకూడా నవనీతంలా మృదువుగా వుంది"

అతడి మాటలు వింటూ అలా వుండిపోయింది వనజ

"వంట ఎలా వుంది అన్నది ముఖ్యంకాదు ఎలాంటి మనసుతో చేసావన్నదే ప్రధానం' అన్నాడతడు మళ్ళీ

అతని సంస్కారానికి, అవతల వ్యక్తి మనసు గాయపడకూడదన్న అతని పరిజ్ఞానానికి ఆమె ముగ్ధురాలైంది

క్రమేణా వంటావార్పు అన్నీ అతని ద్వారానే నేర్చుకుంది అతని సహనానికి, మంచితనానికి మనసులో నే జోహారర్పించింది నిజం చెప్పాలంటే అతడు తన ప్రాణంకంటే ఆమెను పదిలంగా చూసుకుంటున్నాడన్నా అతిశయోక్తి కాదేమో!

ఒక రోజు మావగారి వద్ద నుండి ఉత్తరం వచ్చింది.

రవీంద్రభారతిలో మేము ప్రదర్శించబోయే 'పతిత' అను నాటకంలో అమ్మాయిని నటించేందుకు అనుమతి ఇవ్వమని అభ్యర్థన - ఇది ఆ లేఖ సారాంశం

ఉత్తరం చదవడం తడవు 'వనజా' అంటూ బిగ్గరగా కేకవేసాడు

"పెళ్ళికి పూర్వం నాటకాలు వేసేదానివా?'

ఔనన్నట్లు భయంగా తలవూపింది వనజ

మీ వాళ్ళు పెళ్ళికి ముందా విషయం ఎందుకు చెప్పలేదు?

అతడి ముఖం ఎర్రగా కందగడ్డలా మారిపోయింది కోపం వచ్చినప్పుడు అతని ముఖం ఎలా వుంటుందో ఆమె మొదటిసారిగా అదే చూడటం

తలవంచుకుని మౌనంగా నిలబడింది

నాకు కావలసింది నీ మౌనం కాదు సమాధానం రెట్టించాడు

'నాటకాలలో వేషాలు వేయడం వల్ల నన్ను పెళ్ళాడేందుకు ఎవరూ ముందుకు రాలేదు ఈ సంబంధం కూడా ఎక్కడ తప్పి పోతుందో నని మా వాళ్ళు ఆ సంగతి బయటపెట్టలేదు " యదార్థాన్ని నిర్భయంగా బయటపెట్టింది వనజ

"ఐతే నన్ను మోసం చేసారన్నమాట

'మోసానికేముంది? నాటకం వేయడం నేరమేమీ కాదే అదీ కూడా అరవై నాలుగు కళలలో ఒక కళే అలాంటి కళను మీలాంటి సహృదయులు, విద్యావంతులు ప్రోత్సహించే బదులు, అందరిలా తక్కువగా అంచనా వేయడం దురదృష్టకరం'


' చూడు వనజా, నాకు నాటకాలు వేసే వాళ్ళంటే ఇష్టం వుండదు అది నీకెలా అనిపించినా, నా వ్యక్తిగత అభిప్రాయం జరిగిందేదో జరిగిపోయింది మరి నువ్వు నాటకాలలో నటించడానికి వీల్లేదు"

అతని శాసనాన్ని సమాధి చేయలేక, తన కోరికకు నీళ్ళు వదలేసుకుంది అతడు ఉద్యోగం చేసేది చిన్న గ్రామంలో తనకేమీ ఉబుసుపోయేది కాదు ఏ వీక్లీయో, నవలో చదువుతూ కాలం వెళ్ళబుచ్చసాగింది ఐతే సాయంత్రం కంఫల్సరీగా అతను హాస్పిటల్ నుండి రాగానే షికారుకు బయలుదేరేవారు తన గురించి అతడెంత ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నా ఏదో అవ్యక్తమైన దిగులు ఆమె హృదయంలో గూడుకట్టుకుంది ఎవరితోను చెప్పుకోలేని బాధ ఆమెది

తన వాళ్ళందరికీ దూరంగా వుండటం, నాటకాలలో నటించాలన్న కోరికను అతని కోసం బలవంతంగా చంపుకోవడం, సిటీలో మాదిరి ఫ్రెండ్స్‌తో నాగరికంగా తిరగడానికి అవకాశం లేకపోవడం తనకెంతో ఇబ్బందిగా వుంది తన స్వేచ్ఛను ఒక్కమారుగా ఎవరో వచ్చి హరింపజేసినట్లనిపించింది తన ఆశలు, ఆశయాలు చంపుకుంటూ కేవలం ఒక వ్యక్తికి తన జీవితం పరిమితం కావడం భరించలేకపోయింది ఒక మనిషిని హత్య చేయడంకన్నా, ఒకరి వ్యక్తిత్వాన్ని హత్య చేయడం దారుణమనిపించిందామెకు

ఒకమారు రామారావు స్వయంగా కూతుర్ని, అల్లుణ్ణి దసరాపండుగకు రమ్మనమని పిలిచాడు ఆ మేరకు శలవు పెట్టుకుని ప్రయాణానికి సిద్ధమయ్యారు అంతలో వాళ్ళు, ఏదో డ్రామా టూరులో మద్రాసు, మైసూరు వెళుతున్నట్లు అందువల్ల పండగకి రావద్దని ఉత్తరం వ్రాసాడు రామారావు ఇదెంతో అవమానంగా భావించుకున్నాడు వనజ భర్త

ఒకమారు వనజ పుట్టింట్లో వుండగా అతడు అత్తవారింటికి వెళ్ళాడు ఆమెను నాటకాలలో అనుమతించనందున, కావాలని ఆయనను





అవమానపరచారందరూ

ఇంటికి వచ్చిన అల్లుడితో ఎవరూ మాట్లాడేవారు కాదు అంతా ముభావంగా వున్నారు కాఫీ గట్రా ఏ పనిమనిషిచేతో అతనుండే గదిలోకి పంపేవారు

విస్తర దగ్గర కూర్చునప్పుడు తప్పదన్నట్లు ఇంత ముద్ద పడేసేవారు ఈ అవమానాలు భరించలేక వున్నపళంగా బయలు దేరాడతను అతని ఆకస్మిక ప్రయాణానికి కారణమడిగారు

అప్పుడతడు అనవలసిన నాలుగు ముక్కలు అనడం జరిగింది

అసలు నిన్ను రమ్మనమని ఎవరు పిలిచారు అంది అత్తయ్య

దాంతో అతని కోపం తారస్థాయి నందుకుంది పెద్ద రగడయింది వండిన వంటలలాగే వున్నాయి భోజనమైనా చేయకుండా రాత్రికి రాత్రి బయలుదేరి వచ్చేసారు

జరిగిందంతా మనసులో పెట్టుకుని "ఇక మీ వాళ్ళకు మనకు సంబంధం తీరిపోయిందని, ఉత్తరాలు కూడా వ్రాయవద్దని, వీలైనంతవరకు వాళ్ళను మరచిపొమ్మని' వనజను శాసించాడు

అతడికలా కోపం రావడంలో అర్థం లేకపోలేదు కాని ఆమెకు తలిదండ్రుల మీద అమితమైన ప్రేమ వుంది అందుకే బాధపడింది పుట్టింటితో ఋణం తీరిపోయినందుకు బెంగపడింది ఐతే భర్తకు జరిగిన అవమానం గురించి ఇసుమంతైనా ఆలోచించలేదు

ఆ రోజునుండి వనజ పుట్టింటి ప్రసక్తి ఎప్పుడైనా వస్తే మండిపడుతూ వుంటాడు అలా అని ఆమె లాలన పాలనా విషయంలో వీసం కూడా లోటు చేయడు

ఒకనాడు అమ్మా నాన్నా గుర్తుకు వచ్చి వనజకు ఏడుపొచ్చినంత పనైంది వంటరిగా దీనంగా కూర్చుంది ఎటో చూస్తూ

'ఏం వనజా ఈ రోజు అదోలా వున్నావేం?' అడిగాడతడు

నాకేం బాగానే వున్నానుగా' అందామె లేని నవ్వు ముఖాన్న పులుముకుంటూ

పెదిమలపై బలవంతంగా చిరునవ్వు తెచ్చుకుంటున్నా, నీ మనసు అర్థం చేసుకోలేననుకున్నావా?

అబ్బే, అదేం లేదండి

ఏది లేదు నువ్వలా దిగులుగా కూర్చుంటే భరించలేను

'ఐతే, ఏం చేద్దామంటారు?

ఎట్లైనా అలా సరదాగా తిరిగొద్దామంటాను '

సరే మీ ఇష్టం '

యాంత్రికంగా అతనిననుసరించింది వనజ

ఇలా రోజులు గడుస్తున్నాయి

ఒకమారు వనజ తండ్రి జరిగిందానికి అల్లుణ్ణి క్షమాపణ కోరుకుని, అమ్మాయి నొకమారు పుట్టింటికి పంపమని ప్రాధేయపడ్డాడు

మామగారి అంతటి పెద్ద మనిషి ఇంటికి వచ్చి బ్రతిమాలితే కాదనలేక పోయాడు

పుట్టింట్లో అడుగు పెట్టడంతోనే అందరూ ఆయన్ని విమర్శించడం మొదలు పెట్టారు

అతనంత కోపిష్ఠి మరొకడుండడని, వనజను పుట్టింటి వారినుండి దూరం చేయడమే అతని ప్రధాన ధ్యేయమని– ఇలా రకరకాలుగా ధోరణి సాగింది

రక్త సంబంధికులకు దూరంగా వుంటూ, వ్యక్తిత్వాన్ని చంపుకుని కూపస్త మండూకంలా జీవించడానికి మరి ఆమె మనసంగీకరించ లేదు .


మరో ఆలోచన మనసులోకి రానీయకుండా మరి అతనితో కాపరం చేయనని ఉత్తరం వ్రాసేసింది ఆ విధంగా ఆ ఆలుమగలిద్దరూ విడిపోయారు చిలకా గోరింకలలా నిత్యం అంటుకు తిరిగే, ఆ జంట ఎలా విడిపోయిందో అందరికీ ఆశ్చర్యమే

(ఇంకాఉంది)

వ్యక్తిగతం



ప్రఖ్యాత హాలీవుడ్ టి వి చిత్రాల నటుడు రాక్‌హడ్సన్ (59) అక్టోబర్ 2వ తేదిన లాస్ ఏంజల్స్‌లోని బీవర్లీ హిల్స్‌లో ఉన్న తమ స్వంత ఇంట్లో నిద్రలో నే మరణించారు గత సంవత్సర కాలంగా ఆయన ఎయిడ్స్ (అక్వయిర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సింద్రోమ్) వ్యాధితో బాధపడుతున్నారు ఆ విషయాన్ని ఆయనే స్వయంగా మూడు నెలల క్రితం వెల్లడి చేసినప్పుడు ప్రపంచం అంతా దిగ్భ్రాంతి చెందింది అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పలుచోట్ల, పారిస్‌లోని పాశ్చర్ ఇన్స్టిట్యూట్‌లో ఆయనకి అత్యుత్తమ చికిత్స లభించినా ఆయన ఆ వ్యాధికి బలికాక తప్పలేదు అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రతినిధుల సభలో కూడా రాక్‌హడ్సన్ విషాదాంతం కలవరపాటుని కలిగించింది కమ్ సెప్టెంబర్, జైంట్, మాగ్నిఫిషియంట్ అబ్సెషన్, పిల్లో టాక్ చిత్రాలతో సహా రాక్‌హడ్సన్ మొత్తం 60కి పైగా హాలీవుడ్ చిత్రాలలో నటించారు తర్వాత పూర్తిగా టిలివిషన్ చిత్రాలకి మారిపోయారు ప్రఖ్యాత హాలీవుడ్ నటీమణి ఎలిజబెత్ టేలర్ ఇటివల ఎయిడ్స్ వ్యాదిగ్రస్తుల చికిత్సకోసం ఒక నిధిని నెలకొల్పుతున్నట్లు ప్రకటించారు వెంటనే ఆ నిధికి మొట్టమొదటి విరాళంగా రెండున్నర లక్షల డాలర్లు (30 లక్షల రూపాయల పైచిలుకు) రాక్‌హడ్సన్ అందచేశారు □



జమ్మూ-కాశ్మీర్ నీటి పారుదలశాఖ మంత్రి హకీమ్ యాసీన్‌కి ఆ రాష్ట్రంలోని లోదెర్ గ్రామ మహిళలు సెప్టెంబరు 1న బడితె పూజ చేశారట అక్కడికి పర్యటన నిమిత్తం వెళ్లిన మంత్రిగారు తమ ప్రియ మిత్రులతో కలిసి ఒక ఇంట్లో కొందరు అమ్మాయిలని కొట్టి అసభ్యంగా ప్రవర్తించారట మంత్రిగారు, ఆయన స్నేహబృందం ప్రవర్తించిన తీరు అక్కడ శాంతిభద్రతల పరిరక్షణ కోసం నియమింపబడిన కాశ్మీర్ సాయుధ రక్షక దళం వారికి కూడా ఆగ్రహాన్ని కలిగించిందట ఆ అమ్మాయిల కేకలు విన్న ముగ్గురు సాయుధ రక్షకభటులు లోపలికి వెళ్లి వారిని రక్షించారట ఈలోగా అక్కడ చేరిన మహిళలు మంత్రిగారిని పట్టుకుని బడితె పూజ చేశారట కాళ్లకి, భుజాల మీద తగిలిన దెబ్బలతో మంత్రిగారు కాలికి బుద్ధి చెబితే, అక్కడి ఫరూక్ అనుకూల వర్గం వారు కొందరు ఆయన్ని పట్టుకుని మరో విడత దేహశుద్ధి చేసి పంపారట! □

వారఫలం

25-10-1985 శుక్రవారం మొదలు 31-10-1985 గురువారం వరకు

★ **మేషం :** రాశి చక్రమున మీకు అనుకూలమైన మార్పులు రానే వచ్చాయి వ్యాపారమందైనా, వ్యవహారమందైనా, క్రయ విక్రయాల ఘందైనా, కళాసాహితీ రంగానైనా మంచి ఫలముల ఆశించవచ్చు స్త్రీలకు ఉద్యోగమందు పైఅంతస్థుకు పోగల అవకాశాలు, బాగా చెప్పదగిన ధనలబ్ధి

★ **వృషభం :** నూతనాంశాలు గ్రహిస్తారు సాదుసజ్జనులగోష్ఠికి అవకాశం, వృత్తి యందు కొంత మేలు కనిపించటం, ఉద్యోగమందు పైఅంతస్థును అందుకోగల సదవకాశాలు లభ్యం కాగలవు చాలమందికి ప్రభుత్వ పరంగా రావలసిన ధనం లభ్యం స్త్రీలకు తలచిన శుభం జరిగే అవకాశాలున్నాయి, విపరితపు ఖర్చుల నెదుర్కొనవలసిన అగత్యం

★ **మిధునం :** దూరపు ప్రయాణ సన్నాహాలుంటాయి సంఘసేవా పరాయణత్వం, వ్యాపారమందు ఆశించిన దాని కన్న మిన్నగ లాభగణనకు అవకాశమున్నది తమ సంతానం కొరకు చేసే ఉద్యోగ యత్నాలు ఫలించగలవను సూచనకు ఆస్కారం గలవారం స్త్రీలకు సుఖసంతోషాలు, ఆనందం

★ **కర్కాటకం :** ఇదివరకటి కన్న బాగా చురుకుగా పని చేయగల సామర్థ్యం లభ్యం అంటే ఆరోగ్యభాగ్యమున్నందున అన్ని విధాలా మేలున్నది విపరీతపు ఖర్చులు పైనబడుతాయి అయినా అంతకు అంత అయివోజ కూడ లభ్యమయ్యే పర్థితులు కూడా ఉంటాయి నూతన వ్యక్తుల సాంగత్యం స్త్రీలకు తమకు గౌరవ పదవులు లభ్యం కావటమో, సభాగౌరవం చేకూరటమో?

★ **సింహం :** మి మాటలకు చేతలకు విపరితపు వాఖ్యానాలు చేసే వారుంటారు శతృవర్గియులు ఈవారం విజృంభిస్తారు, మిమ్ము పట్టి చూడాలనే తలంపు వారికి, జాగ్రత్త! ఆరోగ్య రీత్యా కూడా శ్రద్ధ వహించదగిన వారంగా గ్రహించాలి రాజకీయ రంగాన ఎలాంటి మేలు లేదని గ్రహించాలి తాపత్రయం అనవసరం స్త్రీలకు కళాసాహితీ రంగాన మీ ప్రతిష్ట హెచ్చుతుంది

★ **కన్య :** జాయింటు వ్యాపారం చేసినా, భారీ వ్యాపారం చేసినా, విశ్రాంతి లేకుండా క్రయవిక్రయాలందు మునిగిపోయినా శ్రమకు ఓర్మి వహిస్తే మంచి లాభాలు గడించుటకు అవకాశం గల వారం రచనా వ్యాసంగాన నాటక నాట్య విధానాన, చలన చిత్రరంగాన చాలమందికి సదవకాశాలు లభ్యం అయ్యే వారంగా గ్రహించాలి స్త్రీలకు వ్యాపార రంగాన, ఉద్యోగరీత్యా ఉన్నత స్థితి ఏర్పడుటకు ఆక్షేపణ లేదు ధనలబ్ధి, ఆరోగ్యమందభివృద్ధి

★ **తుల :** మి మనస్తత్వ ప్రకారం నడచుకోక యిదివరకు యిబ్బంది పడినారు చాల ప్రయాసకు గురియైనారు ఇకనైనా జాగ్రత్తగా ఉండాలని ఈ వారం తెలిసికొంటారు వస్తువిక్రయిమందు లాబిస్తుంది స్త్రీలకు వృద్ధి అన్నిరంగాలలో చెప్పనైన మార్గం

★ **వృశ్చికం :** గత కొన్ని వారాల కన్నా అన్నివిదాలా, అన్నిరంగాలలో మిన్నగా ఉండటం గ్రహింపగలుగుతారు పరిచితులో, ఆప్తులో దాపునకు రాగల అపకాశమున్నది మొదటగా మీకు తోచిన రితిగనే వర్తించండి మాటిమాటికి మార్చకండి స్త్రీలకు వస్తు, వస్త్ర సేకరణకు అవకాశమున్నది

★ **ధనుస్సు :** దైవ బలయుతులు, అందుకు తోడు గ్రహానుకూల్యత గలవారం ఇతరులు చెప్పింది వినే వారకే, స్వబుద్ధిని ఉపయోగించి మేలు పొందామని గ్రహింపగలరు పదుగురు మెచ్చేలాగు సంచరింపగలుగుతారు స్త్రీలకు స్థిరచరాస్తులు పెంపొందే అవకాశం గలవారం గ్రహించండి

★ **మకరం :** వ్యాపారం పెంపు చేసికోవాలన్నా, వ్యవహారాన గొప్ప కీర్తి తెచ్చికోవాలన్నా, 'కోర్టు' వ్యవహారాలందు అనుకూలత సాధించాలన్నా, ఓర్మి అవసరం గత కొన్ని వారాల కన్నా, ధనాదాయం మెరుగ్గా ఉంటుంది ప్రయాణంలో వస్తువులో, డబ్బుగాని పోగొట్టుకోగల అవకాశాలుంటాయి, గ్రహించండి స్త్రీలకు చాలమందికి నూతన వాహన యోగమున్నది, స్వల్పాదాయం

★ **కుంభం :** అపకారం చేయతలపెట్టే వారున్నారు, వారికి చేసిన ఉపకృతి కూడా మరచినట్లే పదిమందిలో పేరుప్రతిష్టలు రాగల అవకాశాలుంటాయి అత్యవసరమయితేనే తప్ప ప్రయాణించటం న్యాయంగాదు, శ్రేయంగాదు స్త్రీలకు అధిక విద్యావకాశం, వృత్తి యందు పెంపు

★ **మీనం :** రాజకియంగా మేలు చేకూరుతుంది ఒకానొక విషయంలో అనుకొనని విధాన ఆదాయం చేకూరుతుంది కళాసాహితీ రంగాన సదవకాశాలు లభ్యం కాగలవు కొందరు అనుకొనని విధంగా దూరప్రాంతాలకు పోగల అవకాశాలున్నాయి స్త్రీలకు అప్పుసప్పులు వసూలు చేసికొనుటకు, నూతన ఉద్యోగ యత్నాలందు సఫలులగుటకు ఈ వారం అనుకూలం గ్రహించండి

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

ది
న
ఆంధ్రపత్రికలో
త్రి
క

★ మన సినిమాలు
★ దినవారఫలాలు
★ ఇది వారీదృక్పథం

★ డాక్టరుకబుర్లు
★
★ యుద్ధకాండ

★ కలైడోస్కోపు కార్టూన్
★ శ్రీకృష్ణభాగవతం
★ వింతయధార్థం

★ ఇంకా — వ్యాసాలు,

గేయాలు, కార్టూన్లు

ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో

సరికొత్త ఆకర్షణలు

ప్రవేశపెడుతూనే ఉంటాము.

వెంటనే ఆంధ్రపత్రిక

చందాదారుగా చేరండి !

* * *

పెద్దకథ

మలుపు

ఆదూరి సావిత్రి

(గత సంచిక తరువాయి)

తరువాత ట్రిప్ సింహాచలం!

కొండ మీద బస్సు ఆగాక మెట్లెక్కి వెళ్ళాలి ఎన్నో మెట్లు లేవు పైన ఉన్నాడు దేముడు అక్కడ శుభ్రంగా రోడ్డు వేసి ఉంది ఫ్రెష్‌గా ఉన్న పనసతొనలూ ముంజలూ చూస్తూ దర్శనం చేసుకొచ్చాక కొనుక్కుందాం అన్నాడు జయరాం

తీగ సంపంగి పూలు కొని తల నిండా పెట్టుకుంది ఉదయ చక్కని శువాసనతో ఘుమఘుమలాడి పోతున్నాయవి

కొబ్బరి కాయలు, కొనుక్కుని గుళ్ళోకెళ్ళారు దర్శనానికి మాత్రమే టిక్కెట్లు కొన్నారు క్యూలో జనం లేకపోయినా క్యూమాత్రం చాలా పొడవే ఉంది గంధం ఒలిచే ఉత్సవానికి జనం విపరీతంగా వస్తారట

అప్పుడయితే ప్రశాంతంగా చూడటానికి వీలవదని తాము ఏడి రోజుల్లోనే వెళ్ళారు

లోపల లావుగా ఎత్తుగా ఉన్న స్తంబం దగ్గర కొందరు దణ్ణాలు పెడుతూ ప్రదక్షిణాలు చేస్తూ ఉంటే కుతూహలంగా నిలబడింది ఉదయ

ఇలా కూర్చోమ్మా అన్నాడక్కడ వాటి నంతా మానేజ్ చేస్తున్న పూజారి లాంటాయన

చెక్కిట చెయ్యి చేర్చుకు కూర్చుని ఆయన చెప్పేది వింటోంది ఉదయ

ఈ స్తంభాన్ని కావలించుకుంటే మనసులో ఉన్న కోరికలన్నీ తీరిపోతాయి ఈ స్తంబ స్పర్శతో తీరని కోరికలు కూడా తీరతాయి మనిషికి అయిదు రూపాయల చొప్పున కట్టి మీ దంపతులిద్దరూ కావలించుకోండి అన్నాడాయన

తల ఎత్తి చూసింది ఉదయ అప్పటికే జయరాం కొంచం దూరం వెళ్ళి నిలబడి ఆమె కోసం చూస్తున్నాడు గబగబా వెళ్ళి అతన్ని కలుసుకుని ఆ స్తంభాన్ని కావలించుకుంటే కోరికలన్నీ తీరతాయిటండీ

అంటున్న ఉదయ మాటల కడ్డొస్తూ ఏమిటీ! స్తంబాన్ని కావలించుకుంటావా! ఇంకానయం, నన్ను కావలించుకుంటే నీ కోరికలన్నీ వెంటనే తీరిపోతాయనటం నాచురల్‌గా ఉంటుంది గానీ స్తంభాన్ని కావలించుకోటమా! సిల్లీ! అని నవ్వాడు జయరాం

మీకసలు భొత్తిగా భయం సిగ్గూ లేవు! గుళ్ళోకూడా సరసాలే ఎర్ర బడ్డ ముఖంతో అన్నదామె

రక్తి ముక్తి పక్కపక్కనే ఉంటాయిలే ఆ రెంటికీ చాలా స్నేహం అందుకని సరసం ఎక్కడాడినా పర్లేదు గుళ్ళో నిషేదం కాదు

సరే పదండి బాబూ! మిమ్మల్ని ఆపటం నా బుద్ధితక్కువ అంటూ హాస్యంగా చెంపలు వాయించుకుంది ఉదయ

దర్శనం చేసుకున్నాక కాంప్లెక్స్‌లో ఉన్న చెప్పులు వేసుకుని దొన్నెలో పెట్టి అమ్ముతున్న ముంజలు పనస తొనలు కొనుక్కుని జనం కాస్త పల్చగా ఉన్నచోట కూర్చున్నారిద్దరూ

ముంజల మీద చెక్కులు ఒలిచి అందిస్తోందామె

పసుపు రంగు పట్టు చీర పచ్చ బ్లౌజ్ జడనిండా పచ్చ సంపంగిపూలు తిలకం బొట్టుకింద కొంచం వెడల్పుగా పాకిన దేముడి కుంకుమ కాటుక కళ్ళు

విరబూసిన ప్రకృతి కన్యలా ఉన్నావు ఉదయా అన్నాడు జయరాం

మీకెప్పుడూ నన్ను వర్ణించటమే పని! అంటూ ముద్దుగా విసుక్కుందామె

వైజాగ్ చుట్టుపట్ల ఉన్న సుందర ప్రదేశాలన్నీ చూపించాడు జయరాం ఆమెకు, అతనితో కలిసి వెడితే బీడు భూముల్లో కూడా సౌందర్యం కనిపించేదామెకు

ఆదివారం వచ్చిందంటే వాళ్ళకు ఆట విడుపు రెండు సంవత్సరాల కాలం కళ్ళెం లేకుండా పరుగెత్తింది

బాబు పుట్టాడు వాళ్ళకు వాడు అచ్చం జయరాం లా ఉంటాడు పేరు రవికిరణ్

ఆఫీస్ నుంచి సరాసరి ఇంటి కొచ్చేస్తాడు జయరాం అతనికింక ఉదయ కిరణ్‌ల తోటిదే లోకం

ఉదయం నుంచీ వాడు చేసిన అల్లరి పనులన్నీ ఆమే ఏకరువు పెడుతుంటే అతను ఆసక్తిగా వింటాడు ముగ్గురూ కలిసి బాల్కనీలో ఆడుకుంటారు

* * * * *

జయరాం ఆఫీస్‌లో కాంతి అనే అమ్మాయి చేరింది తరుచుగా జయరాంతో సంబంధం ఉండే సీటామెది అదీగాక అతనా ఆఫీస్ బ్రాంచికి బాస్

కాంతి బావుంటుంది

ఎర్రగా మండుతున్న మంటలా ఉంటుంది ఆమె సౌందర్యం మగవాళ్ళు మిడతల్లా ఆకర్షింప బడతారు!

ఆమె ఆ ఆఫీస్‌లో అడుగు పెట్టాక అందరి బాహ్య స్వరూపాలూ అలవాట్లు మారిపోయాయి

కాంతి తమతో మాట్లాడితేనే చాలనుకునే వారు ఎవరికి వారే

ఆమె అందరితోనూ సోషల్‌గానే ఉంటుంది కానీ ఆమెకు జయరాం అంటే చెప్పలేనంత ఆకర్షణ అతని అందం హోదాతో పాటు అతనామెను పట్టించుకోక పోవటం కూడా ఒక పెద్ద ఆకర్షణగా మారిందామెకు

అతని నిర్లక్ష్యం ఆమె అహానికో దెబ్బ దాన్నామె సవాల్‌గా తీసుకుంది

శీలం దాన్ని కాపాడు కోటం లాంటి పిచ్చి పిచ్చి సెంటిమెంట్స్ తనకు లేవు ఏమిటి తని అహంబావం?

అతనికి భార్య అంటే చాలా ఇష్టంట! ఇంతా చేస్తే తనే ఆమెకన్నా వెయ్యి రెట్లు అందంగా ఉంటుంది మరి?

అతని పోజేమిటో చూడాలి. ఎలాగయినా సరే అతన్ని తన పాదాక్రాంతుణ్ణి చేసుకోవాలి ఇలా ఉండేవి కాంతి ఆలోచనలు

మగవాళ్ళంతా తన చుట్టూ పిచ్చి కుక్కల్లా తిరగటం ఆమెకిష్టం

క్లుప్తంగా కాంతి మెంటాలిటీ ఇది!

నిప్పు సెగకు అతి సమీపంలో ఉన్న వెన్న నెమ్మదిగానయినా కరగటం సహజం

తను అతని కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలియనివ్వకుండా అంతా సహజంగానే జరిగినట్లు ప్రవర్తించేది కాంతి ఇలాంటి వామెకు వెన్నతో పెట్టిన విద్య జయరాం మనసులో కాంతి కొంచం కొంచంగా చోటు చేసుకోసాగింది

సరే! ఈ రోజు నాపుట్టినరోజు మీ ఒక్కరికే డిన్నరిస్తున్నాను మా ఇంట్లో తప్పకుండా వస్తారుగదూ? ప్లీజ్! మృదువుగా వినయంగా అడుగుతున్న కాంతిని తల ఎత్తి చూశాడు జయరాం

ఆమె అతని కళ్ళలోకి దూసుకుపోయేంత సూటిగా చూసింది

ఆరోజు ఆమె ప్రత్యేకంగా అలంకరించుకుంది దేదీప్యమానంగా వెలిగిపోతోంది

చిలకాకు పచ్చ రంగుకు జరీ బోర్డరున్న బెనారస్ ఆర్గండీ చీర, మాచింగ్ బ్లౌజ్ ఆమె ఒంటి ఒంపుల్ని స్పష్టంగా బహిర్గతం చేస్తున్నాయి మెడలో పొడవుగా ఉన్న సన్నని రెండు పేటల చంద్రహారం పైట మీదుగా వేలాడుతూ మెరుస్తోంది

పొడి పొడిగా ఉన్న నొక్కుల జుట్టును క్లిప్పులో

బిగించి ఒకేఒక్క గులాబి తురుముకుంది

ట్రిమ్ చేసిన కనుబొమ్మలు తడిగా ఎర్రగా ఉన్న పెదవులు

ఒంగి కాయితం అందుకోబోతున్న కాంతి ఒంపుల్ని స్పష్టంగా చూస్తున్న జయరాం మనసు ఒక్క క్షణం లయ తప్పినట్లయింది

వస్తారు కదూ?' కళ్ళు చిన్నవి చేస్తూ అడిగిందామె

వస్తాను తల తిప్పుకుంటూ అన్నాడు జయరాం

థాంక్స్ సర్ కొంటిగా నవ్విందామె

ఆ రాత్రి ఏడింటికి కాంతి ఇంటికి డిన్నర్‌కెళ్ళాడు జయరాం అక్కడ ఆమె చూపిన చనువూ చొరవా అతన్నొక ఊపు ఊపి వదిలాయి

ఇంట్లో ఎవరూ లేరా' అతని ఆశ్చర్యం

నేనున్నాను గదా? సరిపోనా? అదే మీకు కంపెనీ ఇవ్వటానికి ఆమె కొంటితనం

అదికాదు మీ పెద్దవాళ్ళు

ఎవరూ లేరు నాకు ఏకాకిని'

సారి

ఫర్లేదులెండి

క్షణంలో మూడ్ చేంజ్ చేసుకొని చాలా ఉత్సాహంగా ప్రవర్తించింది కాంతి

ఆ తరువాత జయరాం ఏ పని చేస్తున్నా ఆలోచనలన్నీ కాంతి చుట్టూ తిరుగుతుండేవి

అతన్నంత వరకూ లాక్కొచ్చిన కాంతి అక్కడే వదిలెయ్యకుండా ఇంకా ముందుకు లాగింది

జయరాంలో క్రమక్రమంగా వస్తున్న మార్పు తన పట్ల చూపుతున్న ఉదాసీనత ఉదయ గమనించకపోలేదు

మగవాడు ఎన్నేళ్ళు గడిచినా ఇంకా పెళ్ళయిన కొత్తలో లాగే ఉండాలంటే ఎలా కుదురుతుంది?

ఈమె తనది అనే ఒక అచంచలమైన భావంతో పాటు కాలం కూడా తోడయి కొత్త ఉబుకును కొంత తగ్గించటం సహజం అనుకుని సరిపెట్టుకునేదామె ఆమెకు అతను మోసం చెయ్యగలడు అనే భావమే లేదు

ఒక్కోసారి అతని నిర్లక్ష్యం మనసును బాధించినా సర్దుకుపోయేది

ఆమె దైనందిన జీవితం భర్త కొడుకు అనే రెండు భాగాలుగా చీలటంతో ఒక భాగం నిర్లక్ష్యం చేసినా రెండో భాగం దాన్ని కవర్ చేసేది

కిరణ్ ఆటపాటలు ముద్దు ముదిపాల్లో మునిగితే ఉదయ జయరాం నిర్లక్ష్యాన్ని అట్టే పట్టించుకునేది కాదు

ఎప్పుడయినా మీలో ఈ మార్పేమిటి? అని ఆమె నిలదీసి అడిగినా నయం' నీ కొడుకు మురిపెంలో పడి నువ్వు నన్ను పట్టించుకోవటంలేదు పైగా నెపం నా మీదకే తోస్తున్నావా' అని తిప్పికొట్టేవాడతను జయరాంను పూర్తిగా తన దాసుణ్ణి చేసుకోటంలో విజయం సాధించింది కాంతి

ఒక వెన్నెల రాత్రి తలనిండా సన్నజాజులతో తడిసిన జాజిమొగ్గలా అతని పక్కన ఒరిగిపోతూ ఎన్నాళ్ళిలా? మనం పెళ్ళిచేసుకుందామండీ లేకుంటే అంతా మనని క్రిటిసైజ్ చేస్తారు అన్నది కాంతి గోముగా అతని జుట్టుతో ఆడుకుంటూ

అప్పటికే ఆమె ఆకర్షణలో పూర్తిగా కూరుకుపోయిన జయరాం విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయాడు

నేను మిమ్మల్నొదలి ఉండలేనండి' అన్నది కాంతి

నీ ఇష్టం వచ్చినట్లే చేద్దాంలే అనేశాడతను



అతనికప్పుడు ఉదయ బాబు గుర్తు రాలేదు

* * * *

తన ఆఫీస్‌లో పనిచేసే కాంతి అనే అమ్మాయిని జయరాం పెళ్ళి చేసుకున్నాడనే వార్త విని దిమ్మెరపోయింది ఉదయ

ఇది నిజమా! నిజమా నిజ ని !

మరి బాబు తను?

జయరాం ఇలా చేశాడా!

అతను తన భర్త! బాబుకు తండ్రి వాడి భవిష్యత్తు నిర్దేశకుడు తమ గురించిన సర్వ బాధ్యతలూ అతనివి

ఇవన్నీ అతనికి గుర్తు లేవా?!

ఇంతటి బంధాన్ని అష్టాల్ ఒక ఆడదాన్ని మెప్పుకోసం ఒక్క తృటిలో తెంచేశాడా!

ఆమె అందగత్తె అవుగాక

అయితే మాత్రం?

అందానికి ఎంతటి అనుబంధాన్నయినా తుంచేసే శక్తి ఉంటుందా?

ఆ తప్పు అందానిది కాదు అతని మానసిక బలహీనతది

అతని భార్య అయిన తనలో లేని బలహీనత జయరాంలో మాత్రం ఎందుకుండాలి?

తను మగాడు ఎవరూ నిలదీసి ప్రశ్నించరనా?

ఎవరి మీదా ఆధారపడక్కర్లేని స్వతంత్ర జీవననే అహమా?

ఉదయ మనసు ఉడికిపోతోంది లావాలా సెగలు చిమ్ముతోంది

జయరాం రాగానే అడిగితే నిజమే కానీ నువ్వేదో ఊహించుకుంటున్నావు కాంతి చాలా మంచిది అన్నాడు

ఒకప్పుడు నా విషయంలో కూడా ఇలాగే అనేవారు నిష్ఠూరంగా అన్నది ఉదయ

ఆమె నన్నే నమ్ముకుంది

నేనింకొకర్ని నమ్ముకున్నానా?

అమె ఆమెకెవరూ లేరు

నాకున్నారా?

మలుపు

జయరాంకెలా చెప్పాలో తెలీటల్లేదు ఉదయ ప్రశ్నలకు తడబడుతున్నాడు ఆ తడబాటు చికాకును కలిగిస్తోంది

మమ్మల్నేం చెయ్యదలుచుకున్నారు?

ఏం చెయ్యటమేమిటి?

నేను మీ మీద కేసు పెడితే?

ఈ విషయం ఆలోచించే కాంతి మా పెళ్ళికి సాక్ష్యాదారాలు లేకుండా చేసింది

జయరాం మొహం చూడాలంటే మొదటిసారిగా అసహ్యమేసింది ఉదయకు

అనదలుచుకున్నవన్నీ అప్పుడనేసింది సంకోచం లేకుండా

నీకిష్టమయితే ఈ ఇంట్లో ఉండు లేకుంటే

లేకుంటే? అతని మాట కర్కమొస్తూ రెట్టించింది ఉదయ

నీ ఇష్టం అనేసి వెళ్ళిపోయాడు జయరాం

కోపం ఉక్రోషం నిస్సహాయత పట్టుదల ఒక్కసారిగా కమ్ముకున్నాయామెను

ఒక పాటకు స్పందిస్తే ఒక బాధకు చలిస్తే ఆ కన్నీళ్ళకు ఆడా మగా తేడా లేదు వాటికో అడ్డు కట్ట లేదు

ఆమెలో ఆ శోకం ప్రవాహంలా ప్రవహించి ప్రవహించి ఆగిపోయింది

తరువాత గుండె దిటవు చేసుకుంది

ఇప్పుడు తనేం చెయ్యాలి?

రెండు కాపురాలు మెయిన్‌టెయిన్ చెయ్యటం కష్టం అనే నెపంతో బహుశా అతను కాంతిని ఈ ఇంటికే తీసుకురావచ్చు ఇంత జరిగినా తను చేసింది తప్పని అనుకోలేని ఆ మనిషి ఆమెనిక్కడికి తేవటానికి మాత్రం వెరుస్తాడనుకోటం తన భ్రమ

ఎందుకిలా జరిగింది?

మగాడిలో ఇలాంటి దౌర్బల్య ప్రవృత్తి ఎందుకిలా పెరిగిపోతోంది?

జయరాం ప్రవర్తన కర్థమేమిటి?

తను అతని మీద ఆధారపడి బ్రతుకుతోంది గనుక తను అతని ప్రతి చర్యనూ సమర్థించి ఆమోదించాలే గానీ ప్రశ్నించగూడదనా?

అతనేం చేసినా ఏ ఆధారమూ లేనిది గనుక తను చచ్చినట్టు పడుంటుందనా?

బిడ్డతో ఏకాకిగా బయటకెళ్ళి బ్రతకలేదనే తన నిస్సహాయతే అతనికి అలుసుగా పరిణమిస్తోందా?

ఆడదాని జీవితానికింత భద్రత లేకపోవటానికి కారణం తనకు మగాడే భద్రతనివ్వాలని ఆమె ఆలోచించటం తన మనుగడ కోసం తను కొంచెం కూడా ప్రయత్నించకుండా భర్త మీద పేరసైట్‌లా జీవించటం

ఇవే కారణాలు మగాడి అహంభావానికివే కారణాలు

కాంతిలాంటి చీడ పురుగులు తమని పట్టకుండా చూసుకోవటం జయరాం లాంటి బాధ్యత భార్యాబిడ్డలు వాళ్ళ పట్ల తన బాధ్యత మమకారం ఆ చీడకు యాంటీగా పనిచెయ్యాలి కాని

తమ విషయంలో అలా జరగలేదు

తనూ బాబూ కాంతీ అతనూ కలిసి ఒకే ఇంట్లో ఉండటం అసాధ్యం

అతను నీ ఇష్టం అనేశాడు

ఇంకా తను అతన్ని దేవిరించటం అనవసరం

ఒక నిర్ణయానికొచ్చేసింది ఉదయ

తనవీ బాబువీ బట్టలు తన నగలు ఇంకా ముఖ్యమైన వస్తువులూ సర్దుకుంది ఆత్మస్థైర్య మనే బలమైన తోడును వెంట తీసుకుని మెడ్రాస్‌లో ఉన్న తన స్నేహితురాలింటికి వెళ్ళిపోయింది


ఇదేమిటింత హఠాత్తుగా ఊడిపడ్డావ్?! అలా ఉన్నావేమిటి? ఆదుర్దాగా అడిగింది లత

అంతవరకూ బిగబట్టి ఉంచిన దుఃఖం ఒక్కసారిగా రిలీజయింది

లతను పట్టుకుని ఏడిచేసింది ఉదయ

ఉదయ చెప్పిందంతా నిదానంగా విన్నది లత

నువ్వేం అధైర్యపడకు మేమున్నాం అని వెన్ను





ఛాయాచిత్రాల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 250/- పొందిన ఫోటో



ఉషోదయం'

ఫోటో శ్రీ కె బవానీ శంకర్

సాంకేతిక వివరాలు

స్పీడ్ 1/250 సె 125 ఎ ఎస్ ఎ (బ్లాక్ అండ్ వైట్) లెన్స్ నార్మల్ సమయం ఉదయం

తట్టి ధైర్యం చెప్పిందామె

ఉదయ గ్రాడ్యుయేట్ లత ఆమె భర్త మోహన్‌ల సాయంతో టైపూ షార్ట్‌హాండూ పాసయి ఉద్యోగంలో చేర్చింది

నీలాంటి స్నేహితురాలు ఎంతమందికుంటుంది? ఇది లేని నిర్భాగ్యుల గతేమిటి? నువ్వు లేకుంటే నేనేమయి ఉండేదాన్నో కృతజ్ఞతగా అంటున్న ఉదయను వారిస్తూ నేను నీకు పెద్దగా చేసిందేముంది? కాస్త అండగా ఉన్నానంతే మిగతావన్నీ నీ కష్టంతోనే నువ్వు సాధించుకున్నావు అన్నది లత స్నేహంగా

ఉదయ ఉద్యోగం చేస్తోంది బాబు చదువుకుంటున్నాడు

లత ఏం చెప్పిందో తండ్రి గురించి ఏమి అడగడు వాడు పగలంతా తరుముకొస్తున్నట్లు గడిచిపోయేది ఉదయకు రాత్రి బాబు కూడా నిద్రపోయాక మిగిలిపోయిన ఏకాంతం ఆమెలోని గత స్మృతుల్ని తోడి తెచ్చి ఆమె ముందు కుప్పపోసేది

తనూ జయరాం ఎంత అన్యోన్యంగా ఉండేవారు! అతని ప్రతి కదిలికా ప్రతి స్పందనా తనకు గుర్తే!

మరి అతనెలా మర్చిపోగలిగాడు? బాధ్యత మమత అనే బంధాల నుంచి అంత ఈజీగా ఎలా తప్పించుకోగలిగాడు? బంధుత్వాన్నెలా తెంపేసుకోగలిగాడు?!

జయరాం ఎందుకిలా చేశారు? మనం పెంచుకున్న కుక్క చనిపోతే ఆ దిగులు మన గుండెల్లో నుంచి కొన్నాళ్ళ దాకా పోదు

అలాంటిది సంవత్సరాల తరబడి మనం కలిసి కాపరం చేశాం మనసునూ శరీరాన్నీ పంచుకున్నాం వాటిని ఏకం చేసుకుని ఒక బిడ్డకు జన్మనిచ్చాం

ఇలా బాబుతో సహా నన్ను ఒంటరి ఆడదాన్ని కబళించటానికెప్పుడూ కబంధ హస్తాల్ని చాపుకుని వుండే ఈ సమాజంలోకి నిర్దాక్షిణ్యంగా ఎలా విసిరెయ్యగలిగారు?!

ఏ దురదృష్ట క్షణాలు మీలో ఉండే మానవత్వాన్ని సమూలంగా పెకలించి వేశాయి?

ఒంటరిగా ఈ సుదీర్ఘమైన జీవితాన్ని నేనెలా గడపను జయరాం ఎలా? ఎలా? ఎలా?

ఎన్ని రాత్రుల్ని పోగేసుకుంటే ఒక సంవత్సరమవుతుంది? ఎన్ని సంవత్సరాల్ని కుప్ప చేస్తే జీవితం పూర్తవుతుంది?

నా వల్ల కాదు జయరాం ఈ చిన్ని ప్రయాణానికే నేను చాలా అలిసిపోతున్నాను మీరు తోడు లేకుండా నేనీ సుదీర్ఘమైన ప్రయాణాన్ని చెయ్యలేను

నేను బాబు మీకు గుర్తురామా?

ఉదయ ఆలోచనలకూ కన్నీళ్ళకూ అంతం

ఉండేదికాదు

అతనికి లేని వ్యధ నీకు దేనికి? ఆత్మాబిమానంతో అతన్ని వదిలేసి వచ్చిననాటి నీ ధైర్యం ఎమయిపోయింది?

ఎవతినో పెట్టుకుని హాయిగా అతను జీపితాన్ని హైలాపచ్చీసుగా గడిపేస్తుంటే నువ్వు నీ కొడుకుని పెట్టుకుని ఎందుకిలా కుమిలి పోవాలి?

అతనికి లేని సెంటిమెంట్ నీకు ...ఎందుకు?

నువ్వు ఇరవయ్యో శతాబ్దానికి చెందిన స్త్రీవి బిసి నాటి యువతిలా ఆలోచించకు వివేకవంతంగా నీ జీవితాన్ని నువ్వే తీర్చిదిద్దుకో

మా వారి ఫ్రెండ్ అబిలాష్ తెలుసుగా? అతను నువ్వంటే ఇష్టపడుతున్నాడు నీ గురించి అతనికంతా తెలుసు నీకబ్యంతరం లేకపోతే నిన్ను పెళ్ళి చేసుకోటానికి సిద్ధంగా ఉన్నాడు ఈ అవకాశాన్ని కాలదన్నుకోకు అని నచ్చచెప్పటానికి ప్రయత్నించేది లత


అభిలాష్‌నా!

ఛీ!

తొలిసారిగా పవిత్రమైన తాళితో సహా తనను తాకిన పురుషుడు జయరాం తన సర్వస్వానికి అదినేత తన ప్రతిస్పందనకూ నిర్దేశకుడు తన జీవితానికి అర్ధం అతను తన బిడ్డకు తండ్రి

ఆ అనుబంధం అనురాగం తెంచుకుంటే పోయేవి కావు

అఫ్‌కోర్స్! అతనికా ఉద్దేశ్యం లేకపోవచ్చు



మలుపు

ఇది సెంటిమెంటుకాదు ఇదో అనుభూతి ఈ అనుభూతికో అక్షర రూపాన్నివ్వటం అసాధ్యం

ఒక స్థానాన్ని ఇంకొకరెప్పటికీ ఆక్రమించలేరు ఒక తల్లికి ఇద్దరు బిడ్డలుంటే ఏ కారణానో ఒక బిడ్డదూరమయితే రెండో బిడ్డ ఆ లోటును పూడ్చలేదు ఎవరిస్థానం వాళ్ళదే!

అలాంటిది తన భర్త స్థానాన్ని ఎవరోవచ్చి పూడ్చగల రనుకోటం భ్రమ ఏ విషయంలో జయరాం తనకు గుర్తురాకుండా ఉంటాడు

ఈ కంపారిజన్‌తో కూడిన జీవితం ఎంత అసంబద్ధంగా అసహ్యంగా ఉంటుంది? ఇంకో వ్యక్తి నెందుకు దీనికి బలిచెయ్యాలి?

జయరాం దుష్టుడూ నికృష్టుడే కావచ్చు

ఒకప్పుడు తనను అపురూపంగా ...సుకున్నాడు అనే కృతజ్ఞత మాత్రం కాదిది అల ...నుకుంటే తనుకూడా అతన్ని కొన్నిరెట్లు ఎక్కువ అపురూపంగా చూసుకుంది

రెంటికీ చెల్లు


ఇప్పుడు తను హఠాత్తుగా వచ్చేసి తప్పయిపోయిందని క్షమాపణ చెప్పి తనను ఏలుకోవాలనే కోరిక తనకులేదు

చేతిలో ఉన్న సున్నితమైన అద్దాన్ని ఇచ్చాపూర్వకంగా అతను కరుకురాతికేసి విసిరికొట్టాడు అది తుత్తునియలై పోయింది తిరిగి దాన్ని అతికించాలనే ప్రయత్నం ఎవరివేపునించి జరిగినా అది వ్యర్ధం

అసలెందుకిలా జరిగింది? ఎందుకు జరగాలి? ఇదే తన ప్రశ్న అలా జరకుండా ఉంటే ఎంత బావుండేది అనే ఆశ జరిగినందుకు బాద అంతే ఆ నాటి జీవితాన్ని ఆ మదురమైన అనుభూతుల్ని తలుచుకు తలుచుకు దు ఖిస్తుండేది ...

అబిలాష్‌ని జయరాంలా చూడగల... అసాధ్యం అసలే మగాణ్ణి తను అలా చూడలేదు తన మెంటాలిటీ ఇంతే అ...

(ముగింపు ... వారం)



కాదేది 'పన్ను' కనర్హం?
ARUN
Rs 5
TAX Rs 10/-
ఎమ్వీఆర్
అప్పనండీ టిక్కెట్ ముప్పై రూపాయలే కానీ 'ట్రావెలింగ్ టాక్స్' ఎనిమిది రూపాయలు
BUS BOOKING COUNTER
అన్నట్టు చెప్పటం మర్చాను 'షేవింగ్ టాక్స్' పావలా ఎక్స్ట్రా సార్ మరి ఏమంటారా?
స్కూలు ఫీజులతో పాటు 'ఎడ్యుకేషనల్ టాక్స్' అని వుందట నువ్వు అది కట్టలేదట డాడీ టీచరుగారు పంపించేశారు
UDC
ఆఫీసులో మనం కూర్చునే కుర్చీల మీదా రాసుకునే బల్లల మీదా కూడ టాక్స్ వేసినా ఆశ్చర్యం లేదు !
అవును మీరు మానగరం చూడాలని పొరుగూరు నుండొచ్చారు బావుంది అయితే విజిటర్స్ టాక్స్ కట్టాల్సి వుంటుంది మరి
అత్తయ్యగారిని ఇకనుంచీ హరికథలకి పురాణాలకి వెళ్లొద్దని చెప్పండి వీటి మీద కూడా టాక్స్ వేసే ప్రమాదం ఉంది !

సీరియల్

కాంచన సౌధం

రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

ఎలక్షన్స్ హడావిడి చాలా ముమ్మరంగా ఉంది ఈసారి రాయుడు మరి పట్టుదలగా ఉన్నాడు మామూలుగానే గూడేనికెళ్ళి మనిషి మనిషికీ చెప్పాడు ఓటు తనకేవేసి గెలిపించమని ఓటుకు వంద రూపాయలిస్తానని కూడా ప్రామిస్ చేశాడు

చౌదరి తక్కువేం తిన్లేదు అతనటు వెళ్ళగానే తనూ వెళ్ళి చెప్పాడు

రాయుడంత దుర్మార్గుడు ఇండియా మొత్తంమీద లేడన్నాడు!

స్వార్థంతో పాలేరుకి తాగుడలవాటు చేసి రాత్రింబవళ్ళూ తన దగ్గరే వుంచుకుని గాడిద చాకిరి చెయించుకుంటూ వాడి పెళ్ళాం బిడ్డల్ని దిక్కులేని వాళ్ళుగా చేశాడన్నాడు!

తిండి లేక మలమల మాడిపోతున్న వాళ్ళకి దయదల్చి ఆశ్రయం కల్పిస్తే డాక్టర్‌మీద రకరకాల కదలల్లి ప్రచారం చేయించాడన్నాడు

అయినా ఏనుగెళ్తుంటే ఊర కుక్కలు తెగ అరుస్తాయి! అంతమాత్రాన ఏనుగు పరువుకేం నష్టం కలగదని ఈసడించాడు

చివరికి పవిత్రమైన మీ ఓటు నాకే వెయ్యండి! అన్నాడు అతి వినయంగా

అంతా రాయుడికి ప్రామిస్ చేసినట్లే చౌదరికి ప్రామిస్ చేశారు తమ వోట్లన్నీ ఆయనకేనని!

తృప్తిగా వెళ్ళిపోయాడు చౌదరి

తన గురించి జనానికి చెప్పమని కూతుర్ని మేనల్లుణ్ణి కూడా కోరాడు

అలాగే! అన్నారు వాళ్ళిద్దరూ

ఎలక్షన్లు నెల్లాళ్ళల్లో కొచ్చాయి!

పరిస్థితులు చూస్తే ఈసారి చౌదరే గెల్చేలా ఉన్నాడు అనుకున్నారు చాలామంది

కారణం!

విశ్వం హాస్పిటల్ మమత స్కూలు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి పూళ్ళో అందరికీ వాళ్ళిద్దరూ దేవుళ్ళు

రాయుడి గుండెల్లో రాయి పడింది! పైగా అందరూ-

మీరు నెగ్గరు రాయుడుగారూ! అనవసరంగా హైరాన పడకండి! అని ఆయన మొహంమీదే అనేశారు

జరిగిన కథ -4 పెద్దకామందు రాయుడిగారింట్లో పాలేరు వీరడు వీరడి భార్య మంగి వారి సంతానమయిన పోలిగాడికి జ్వరం వస్తే చౌదరి మేనల్లుడు డా విశ్వం వైద్యం చేస్తాడు విశ్వం కంపౌండరు దాసుని పనిలోంచి తొలగిస్తాడు మంగిని హాస్పిటల్ తుడవడానికి మంచి నీళ్ళు తేవడానికి పనిలో పెట్టుకుంటాడు మమతకు బావ విశ్వం అంటే ప్రాణం దాసు డాక్టరుపై కోపంతో డాక్టరుకి మంగికి అక్రమ సంబంధం ఉందని వీరడితో చెపుతాడు మంగి వేరే ఇల్లు తీసుకుని కాపురం పెట్టగా వీరడు వచ్చి మంగిని మళ్ళీ ఇంటికి రమ్మని పిలుస్తాడు మంగి రానంటే తన్నబోతాడు మంగి ఎదురు తిరుగుతుంది మమత గూడెపువాళ్ళ దగ్గరికెళ్ళి వారికి చదువు చెప్తానని చెబుతుంది

ఒక్క ఎరుపు తప్ప అంతా ఆయనకు ఎరుకుంచే నూరిపోశారు ఘాతుయితో సహా

వీరడు మాత్రం-

ఎందుకు నెగ్గరండీ! నేను సెప్తున్నాను సూడండి మీరే నెగ్తుతారు! అంటూ అభయం ఇచ్చేశాడు

అతని మాటలతో తాత్కాలికంగా ఆయన మొహంలో క్రొత్త వెలుగొచ్చినా వెంటనే పరిస్థితులు గుర్తొచ్చి ముడుచుకుపోయేది

తిండి నిద్ర మానేశాడు

పోస్ సర్వన్నీ ముగించుకొచ్చిన కల్పన ఆయనకి గెలుస్తావని ధైర్యం చెప్పకపోయినా-

పోన్లే నాన్నా! పెదవ పదవులు! ఎప్పుడూ అవి శాశ్వతంకావు! దీనికోసం మనసుపాడు చేసుకోకండి! అంటూ ధైర్యం చెప్తూనే ఉంది

కల్పనకి కొన్నాళ్ళపాటు విశ్వం దగ్గర పని నేర్చుకోవాలనుంది అయితే దానికి తండ్రి ఎంతమాత్రమూ అంగీకరించడని ఆమెకు తెలుసు అయినా తను స్వంతంగా ప్రాక్టీసు పెట్టుకునేలోగా కొన్నాళ్ళు అతని దగ్గర పని చెయ్యాలని నిర్ణయించుకుంది! వీలు చూసుకుని మెల్లగా ఆ విషయం తండ్రికి చెప్పాలని సమయం కోసం ఎదురు చూడసాగింది

* * * * *

బావా!

ఏం మరదలా? ముసుగులోంచే పలికాడు విశ్వం

ముందు లే! మంచి మాట చెప్తాను! ఊరించింది మమత

ఏమిటో చెప్పు! ముసుగు తియ్యకుండానే అన్నాడు

ముసుగు తియ్యకుండా ఎలాగమ్మా? గోముగా అంది మమత

పరవాలా! చెప్పు!

ఊహూ! మంచి మాట! మొహం చూసిగాని చెప్పను!

పోనీ ఓ పని చెయ్యి!

ఏమిటి?

నువ్వు కూడా ఈ ముసుగులోకొచ్చెయ్యి! కొంటెగా దుప్పటి తప్పించి అన్నాడతను

ఛ! సిగ్గులేదు! మమత చెంపలు కందిపోయాయి

ఇందులో సిగ్గుపడ్డానికేముంది? ఎంచక్కా మంచి మాటకెప్పుడూ చెంపకి చెంప ఆన్చి చెప్తేనే

చ! పూరుకో! నాన్న వింటారు! గబాల్న పరిసరాలు చూస్తూ అంది మమత

ఎన్నడూలేంది విశ్వం అంత చిలిపిగా మాట్లాడ్డం వింతగానూ మరింత మధురంగానూ వుందామెకి

చూడని! త్వరలో లగ్నాలు పెట్టించేస్తాడు! అల్లరిగా అన్నాడు విశ్వం మమత చెయ్యి లాగుతూ

ఏయ్! నేను చెప్పేది ఆమాటే! సిగ్గుగా అంది మమత


ఏమిటి? చటుక్కున లేచి కూర్చున్నాడు విశ్వం

అవును బావా! నాన్న శాస్త్రిగారికి కబురు పంపారు! తలవంచి నేల చూపులుచూస్తూ అంది మమత

అనిపించిందతనికి ఆరాదనగా అలా చూస్తూ ండిపోయాడు

వాళ్ళిద్దరి పరిస్థితి చూసిన చౌదరి-

త్వరలో వీళ్ళకి నాలుగు అక్షంతలు వేసేయాల' అని మరోసారి అనుకున్నాడు



ఎందుకు?

నా బొందెకి' చిరాగ్గాఅంది మమత

సారి డియర్' ఇప్పుడు చెప్పు' మన పెళ్ళి ముహూర్తాలు ఎ నెలలో నట' చిలిపిగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు విశ్వం

మమత కళ్ళు వాలిపోయాయి

ఏవిఁటి? అదంతా సగ్గే? లేచి చూపుడు వేలితో ఆమె చుబుకాన్ని సున్నితంగా ఎత్తి అన్నాడు విశ్వం

మమత చెంపల్లో గులాబీలు పూశాయి

రెండు చేతుల్లో ముఖాన్ని దాచుకుని ఒక్క అంగలో గదిలోంచి బైట పడింధి

అల్లరి మమత ఒక్కసారిగా అలా సగ్గుల మొగ్గైపోతే చిత్రంగా

* * * * *

సాయంత్రం నాలుగు దాటింది

కల్పన మెల్లగా విశ్వం హాస్పటల్‌కేసి నడిచింది ఆమె వెళ్ళేసరికి ఒ పి చూస్తున్నాడతను

కొత్తగా పెట్టిన కాంపౌండర్ నర్సు అతనికి సహాయం చేస్తున్నారు

నమస్తే డాక్టర్' విష్ చేస్తూ వెళ్ళింది కల్పన

కల్పనని చూసి తెల్లబోయాడు విశ్వం అంతలోనే తేరుకుని-

నమస్తే రండి' అంటూ తడబడుతూ ఆహ్వానించాడు లోనికొచ్చింది కల్పన

ఆ రూమ్‌లో కూర్చోండి' ఇప్పుడే వస్తాను' అన్నాడతను

పరవాలేదు' మీరు మెల్లగా అందర్నీ చూసే రండి' నాకేం తొందర పన్లు లేవు' నవ్వుతూ అతని గదిలోకి నడిచింది కల్పన

అతను పేషెంట్స్‌ని చూస్తున్నంతసేపూ అతని మాటలు వింటూ ఓ మెడికల్ జర్నల్ తిరగేస్తూ కూర్చుంది

దాదాపు గంట తర్వాత వచ్చాడు విశ్వం సారి చెప్తూ

సారనా' ఎందుకు' నవ్వింది కల్పన

మిమ్మల్ని చాలాసేపు కూర్చోపెట్టాను ఇవాళ ఒ ఎ మరీ ఎక్కువగా ఉంది అందుకే

పరవాలేదు' వాళ్ళే మన కృష్ణాగోవిందులు' వాళ్ళెంత మందొస్తే మనకంత మంచిది' మళ్ళీ నవ్వింది కల్పన

విశ్వం కూడా నవ్వాడు

మీకు బోర్‌గా వుందికదూ? అన్నాడు

బలేవారే' నాకు బోరేవిటి? . రేపట్నుంచి నేను చెయ్యబోయేది ఇదేగా? కాకపోతే మీరు ట్రీట్ చేసే పద్ధతి చూస్తున్నాను నిజంగా డాక్టర్లకుండవలసిన పేషెన్స్ మీకు బాగా వుంది' మెచ్చుకోలుగా అంది

థాంక్యూ' . ఆఁ ఇంతకీ ఏవిటిలా వచ్చారు ఆమె కెదురుగా కూర్చుంటూ అన్నాడు విశ్వం

మిమ్మల్ని చూద్దామని'

ఆ? తృళ్ళిపడ్డాడతను

కంగారు పడకండి' మీతో మాట్లాడాలని వచ్చాను అంతే' నవ్వింది కల్పన

క్షణం సిగ్గుపడి ఆపై తేలిగ్గా నవ్వేశాడతను– భలేవారే' అంటూ

చిన్న రిక్వెస్ట్ విశ్వంగారూ'

చెప్పండి'

మీరు నాకో ప్రామిస్ చెయ్యాలి'

ప్రామిస్సా?

అవును'

చిన్నప్పుడు మమతతో కలిసి ఈ అమ్మాయి ఎప్పుడూ తిరుగుతూండేది తనతో తెగ కబుర్లాడేది' ఆ తరవాత మామయ్య పంతాలు పట్టింపుల మూలంగా దూరం అయ్యారు కాని హఠాత్తుగా ఇప్పుడెందుకొచ్చినట్టు? అన్న ఆలోచనలో పడ్డాడు

ఏమిటాలోచిస్తున్నారు? అందికల్పన

తృళ్ళిపడి సర్దుకుని–

ఆలోచించడం కాదు అర్థం అయేలా చెప్పమంటున్నాను' నవ్వుతూనే అన్నాడు విశ్వం

నేను త్వరలో ఈ వూళ్ళోనే ప్రాక్టీసు పెట్టబోతున్నాను'

నాకు పోటీగానన్నమాట' అయినా పరవాలేదు' మనదేశంలో రోగులకేం కొదవలేదు అందుకే నా శుభాకాంక్షలందుకోండి' తమాషాగా అన్నాడు విశ్వం

థాంక్స్' కానీ నాకు మీరో సాయం చెయ్యాలి

చెప్పండి'

మీరు నాకు కొన్నాళ్ళపాటు గురువుగా వుండాలి'

గురువుగానా?

అదే నేను ప్రాక్టీసు పెట్టేలోగా మీ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేస్తాను'

అంటే ఉద్యోగం కావాలన్నమాట' గాంభీర్యాన్ని నటిస్తూ అన్నాడు విశ్వం

అంతే అనుకోండి'

అలాగే' ఇస్తాను' కానీ జీతం ఇవ్వను'

ఏమిటి? ఒక్క రూపాయి కూడా ఇవ్వరా? తనూ గంభీరంగానే అంది కల్పన

ఉహుఁ'

అయితే లాభం లేదు' దిగులుగా అంది కల్పన

విశ్వం నవ్వేశాడు

కల్పన కూడా నవ్వింది

చెప్పండి' నిజంగానే నా దగ్గర పని చెయ్యాలనుకుంటున్నారా? అన్నాడతను

అవును డాక్టర్' మీ దగ్గర కొన్నాళ్ళుంటే చాలా అనుభవం వస్తుందని నా ఆశ' అందుకే కాదనకండి ప్లీజ్'

కానీ మీ నాన్నగారు

ఆ సంగతి నేను చూసుకుంటాను'

అలా అయితే నాకేం అభ్యంతరంలేదు పైగా థాంక్స్ చెప్పుకుంటాను' ఒక్కణ్ణే ఈ పేషెంట్స్‌ని చూసుకోలేక నానా అవస్థా పడుతున్నాను? మనస్ఫూర్తిగా అన్నాడు విశ్వం

థాంక్స్' థాంక్స్ డాక్టర్' సంతోషంగా అంది కల్పన

తర్వాత కాసేపు లోకాభిరామాయణంలో పడ్డారిద్దరూ ఊళ్ళోని రాజకీయాలు చర్చించుకున్నారు తరవాత మెల్లగా–


ఇంక నేను వెళ్తాను డాక్టర్' అంది కల్పన


ఎప్పట్నుంచి వస్తారు?

ఓ మంచి రోజు చూసి'

మీకూ ఆ నమ్మకాలున్నాయా?

ఈ సంఘంలో నేగా నేనూ ఉన్నది? తియ్యగా నవ్వింది కల్పన





ఛాయాచిత్రాల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 250/- పొందిన ఫోటో



"నిరీక్షణ"

ఫోటో : శ్రీ ఎస్ ఎస్. మూర్తి

సాంకేతిక వివరాలు :
కెమెరా : ఫ్యూజికా 1 2 8 ఎఫ్ 38 ఎం ఎం ఫిలిం
కొడాక్ సేఫ్టీ ఫిల్మ్ 5035 స్పీడ్ 100 ఎ ఎస్ ఎ
సమయం మధ్యాహ్నం 12 గం

కల్పనగారూ! మెల్లగా అన్నాడు విశ్వం

ఏమిటి డాక్టర్?

మీకు నేను కృతజ్ఞతలు తెల్పుకోవాలి!

నాకు కృతజ్ఞతలా? ఎందుకు? ఆశ్చర్యంగా అంది కల్పన

నా గురించి మా మమతకి మంచిగా చెప్పినందుకు!

ఓ! అదా? దానికి కృతజ్ఞత లెందుకు? ఉన్న విషయం చెప్పాను!

అవుననుకోండి! ఆ రోజు మీరు దైవికంగా కనిపించి అంత వివరంగా చెప్పకపోతే మా మమత నన్నో చూపు చూసేది! నవ్వుతూ అన్నాడు విశ్వం

మీరు మరీ అన్యాయంగా మాట్లాడుతున్నారు మమతకి మీరంటే ప్రాణం!

అఫ్‌కోర్స్! కానీ

ఇంక ఆ విషయం ఆలోచించకండి! నవ్వేసింది కల్పన అతనూ నవ్వేశాడు

★ ★ ★ ★ ★

మేనల్లుడు చెప్పింది విని అదిరిపడ్డాడు చౌదరి ఆయనకి రాయుడిమీద పిచ్చి కోపం వచ్చింది

అంటే కూతుర్ని నిమిదికొదిలి ఓట్లు సంపాయించుకోవాలనుకుంటున్నా డన్నమాట ఆ రాయుడు! అన్నాడు ఆవేశంగా

బిత్తరపోయాడు విశ్వం

ఛ! ఛ! అవేం మాటలు మామయ్యా! ఆమె డాక్టర్ ఈ వూళ్ళో మరో డాక్టర్ లేడు నేను తప్ప స్వంతంగా ప్రాక్టీసు పెట్టుకోవాలనుకుని ఎక్స్‌పీరియన్స్ కోసం నాలుగు రోజులు నా దగ్గర పని చెయ్యాలనుకుంటోందే తప్ప ఇందులో నువ్వూహించే ప్లాన్లేం లేవు! పైగా రాయుడిగారికి విషయం ఇంకా తెలియదు కూడా! అసలాయన ఒప్పుకుంటాడా? అన్నది కూడా కాస్త అనుమానమే! అన్నాడు

పిచ్చివాణ్ణి చూసినట్టు చూశాడు చౌదరి అతన్ని

విశ్వం! ఇంకా నీకు రాజకీయాల గురించి పూర్తిగా తెలియదురా! ఈసారి అతనికి డిపాజిట్ కూడా రాదన్న బెంగ పట్టుకుంది నిన్ను పట్టుకుంటే ఓట్లు దండిగా పడతాయని కూడా గ్రహించాడు అందుకే ఈ ఎత్తు వేశాడు

లేకపోతే ఏనాడూ లేంది ఆ ఎల్ల నీ దగ్గరికి రావడం ఏమిటి? మొదట్నుంచి ఆ అభిప్రాయంవున్న మనిషైతే ఒక్క సారైనా వచ్చి నీతో మాట్లాడదూ? ఆమె నీకేం కొత్త కాదుకదా! మరి ఒక్క రోజైనా మనింటకొచ్చి మాట్లాడదేం? నిలదీశాడు

ఆయన మాటలకి విశ్వం ఏం సమాధానం చెప్పలేకపోయాడు ఎక్కనే ఉన్న మమత కేసి చూశాడు

కాంచనసౌధం

చూదాం నాన్నా! ఆ అమ్మాయి వచ్చినంత మాత్రాన మనకొచ్చే నష్టం ఎముంది! పైగా చాలా రోజులుగా బద్ధ శతృత్వం పాటించే మన కుటుంబాలు రెండూ మళ్ళీ దగ్గరయ్యే అవకాశం కూడా వుంది! అంది మమత

ఓ! అంటే ఇందులో నీ చెయ్యికూడా ఉందన్న మాట కఠినంగా అన్నాడు చౌదరి

అబ్బే నాకేం తెలియదు నాన్నా! బావ చెప్తేనే నంగింది మమత

అయితే మీరిద్దరూ కలిసి ఓట్లన్నీ నాకొచ్చేలా చేస్తారని కొండంత ఆశతో నేనుంటే మీరు నాకు తెలియకుండా ఆ రాయుడి గారికి సహాయం చేస్తున్నారన్న మాట! విశ్వాన్నే సూటిగా చూస్తూ అన్నాడు

చ! చ! దీని మూలంగా మన ఓట్లు ఎక్కడికి పోవు మావయ్యా! చిన్నగా నవ్వుతూ అన్నాడు విశ్వం

ఓట్లు మాటటుంచి ఆ ఎల్ల ఇక్కడికి రావడంలో ఎన్ని రా కీయి లున్నాయో నాకు బాగా తెలుసు! ఓ రోజు హటత్తుగా విశ్వం నా అల్లుడు! అన్నా అనెయ్యగలడు! కోరగా అన్నాడు చౌదరి

నిర్ఘాంతపోయాడు విశ్వం!

మమత మొహం పాలిపోయింది!

ఓసారి బావ మొహంలోకి చూసింది అతని మొహం ఎర్రబడింది

మావయ్యా! ఆయన అల్లుడు అని ప్రకటించేస్తే నేను ఆయన అల్లుణ్ణాయిపోతానని నీ ఉద్దేశమా? అన్నాడు గంబీరంగా

చౌదరి మాట్లాడలేదు,

పోన్లే నాన్నా! నాలుగు రోజులేగా అయినా కల్పనకి మా గురించి బాగా తెలుసు! త్వరలో మా ఇద్దరికీ పెళ్ళని కూడా తెలుసు అనునయంగా అంది మమత

సరే! కానీ! పెద్దవాణ్ణి! అనుబవం ఉన్నవాణ్ణి! ఆ రాయుడి గురించి పూర్తిగా తెలిసినవాణ్ణి! ముఖ్యంగా నీకు తండ్రిని! నా మాట కాదని నిప్పుని ఒళ్ళో కట్టుకుంటానంటే కట్టుకో! ఎవరి జీవితానికి ఎవరు కర్తలు! అంటూ విసురుగా బైటికి వెళ్ళిపోయాడు చౌదరి

ఈ మద్య ఇంటా బయటా అందరూ శతృవుల్లాగే కనిపిస్తున్నారు

మమతా విశ్వం అలా నిల్చుండిపోయారు

బావా! మెల్లగా అంది మమత

ఎమిటి మమతా?

నిజంగా కల్పన రావటంలో ఎదైనా రాజకియం ఉందేమో! అంది

మమతా! తెల్లబోయాడు విశ్వం

అవును బావా! కల్పన మంచిదే కావచ్చు! కానీ రాయుడు గారు మాత్రం సామాన్యులు కారు! . మనవంటే మండిపడే ఆయన ఇప్పుడు హటాత్తుగా కూతుర్ని మన దగ్గరికి పంపుతున్నాడంటే నాన్నన్నట్టు ఏదో పెద్ద ప్లానే ఉన్నట్టుంది! ఏదో ఆలోచిస్తూ అంది మమత

అసలు ఈ విషయం రాయుడి గారికి చెప్పలేదట మమతా!

ఎమో! నీ ఇష్టం! బాగా ఆలోచించు! గంభీరంగా అంది మమత

మమతా!

ఊఁ!

ఒక్కటడుగుతాను చెప్పు!

ఏమిటి బావా? నవ్వడానికి ప్రయత్నించింది మమత

కల్పన నా దగ్గర పనిచెయ్యడం నీకు ఇష్టంలేదా?

చ! చ! నాకిష్టం లేకపోవటం ఏమిటి బావా! నీకు గుర్తు లేదేమో కల్పన నా స్నేహితురాలు! కానీ ఊరికే అన్నానేగానీ మీ ఇద్దరిమీదా నాకు పూర్తి నమ్మకం ఉంది! మనస్ఫూర్తిగా అంది

థాంక్స్! మమతా! థాంక్యూ! నాకిది చాలు! తృప్తిగా అన్నాడు విశ్వం

★ ★ ★ ★ ★

దాసు ఆయాలు వీదినపడ్డారు

ఏదో బెదిరిస్తాడే తప్ప నిజంగా పన్లోంచి తీస్తాడని వాళ్ళు ఊహించలేదు దాసు ఎదో తలలు మార్చి సంపాదించుకు తింటున్నా ఆయా రమకి మాత్రం ఇల్లు గడవటం చాలా కష్టంగా ఉంది

అడపాదడపా ఆ ప్రాంతాల్లో పురుళ్ళు పో ు ఆ ఓ ు తో అతి బారంగా కాలం ఈడుస్తోంది

అ కాలం గ ు విశ్వం మీద కోపం పెరిగిపోతోంది అకారణంగా తమని ఎన్లోంచి తీసేసాడని తెలియని చోట్ల ప్రచారం చేసింది

కొన్ని చోట్ల డాక్టర్ నా చెయ్యి పట్టుకున్నాడు అందుకే పని వదిలేశానని చెప్పింది

ఆమె అందం చూసి కొందరు అమాయకులు


నిజమే కాబోలు" అనుకున్నారు కూడా

అయితే దాసు మాత్రం ఆమెకి మాట సాయంచేస్తున్నాడు మిగతా కథ మామూలుగానే సాగుతోంది

రమ దాసుల ఇళ్ళు పక్క పక్కనే!

ఆరోజు పక్క వూరెళ్ళి పురుడు పోసి వచ్చేసరికి దాసు వీదిలో





కాంచనసౌధం

తచ్చాడుతున్నాడు

ఏమిటి? అన్నట్టు చూసింది రమ తాళం తీస్తూ

ఏంలేదు! ఇకిలిస్తూ లోపలికొచ్చాడు దాసు

ముఖం చిట్లించింది రమ

ఆమె మొహం అప్రసన్నంగా ఉంది

అలా వున్నావేం? అన్నాడతను

ఎలా వున్నాను?

మామూలుగా లేవు!

మామూలుగానే ఉంటాను! నువ్వో పని చేస్తే! గంభీరంగా అంది రమ

ఏమిటి? చెప్పు! ఒక పనికాదు! నీకోసం వంద పన్లు చేస్తాను! ఉత్సాహంగా అన్నాడు దాసు

వందొద్దులే! ఒక్క పని చాలు! నవ్వింది రమ

చెప్పు!

నా మెళ్ళో పసుపుతాడు కట్టు!

తృళ్ళిపడ్డాడు దాసు

ఏం అలా తృళ్ళిపడ్డావ్! మనం అనుకున్నదేగా?

అవును కానీ

ఊఁ! కానీ?

అప్పుడే తొందరేమిటి? నవ్వబోయాడతను

నీకు లేకపోవచ్చు కానీ నాకు తొందరే మరి!

దాసు మొహం పాలిపోయింది

కొంపదీసి

అదేంకాదు నాకు పెళ్ళి కావాలి!

పెళ్ళే కదా! చేసుకుంటాను! తేలిగ్గా అన్నాడతను

పెళ్ళిచేసుకుంటావ్! కానీ నాక్కావలసింది నన్ను చేసుకోవడం! కఠినంగా అంది రమ

ఈసారి మరి బిత్తరపోయాడు దాసు

ఏమిటివాళ అదోలా మాట్లాడుతున్నావ్? అన్నాడు ఆమె చెయ్యి పట్టుకోబోతూ

ముందు నేనడిగిందానికి సమాధానం చెప్పు! చెయ్యి విదిలిస్తూ అంది రమ

దాసుకి చిరాకు కలిగింది అయితే ఆ చిరాకుని మనసులోనే దాచుకొని

ఏమిటి రమా! ఏమిటి నీ ధోరణి? అన్నాడు నవ్వు తెచ్చుకుంటూ

అవును నా ధోరణి ఇంతే మరి! మొగుడు పోయి దిక్కులేకుండా పొట్ట నింపుకోవడానికొచ్చిన నన్ను నీ మాయ మాటలతో లోబర్చుకొన్నావ్! పెళ్ళాడతానని కొత్త జీవితానిస్తానని నమ్మించావ్! చివరికి నోటి ముందు కూడు కూడా తీశావ్! ఇప్పుడు పొరుగూళ్ళో ఎల్లని చూసొచ్చావ్! నన్ను నట్టేట ముంచాలని ప్రయత్నించావ్!

నీ మాటలన్నీ నమ్మి నిజంగా ఒక రోజున నన్ను పెళ్ళిచేసుకుంటావని నువ్వేం ఆటలాడినా సమర్థించినదాన్ని ఇప్పుడు హటాత్తుగా నిలదీస్తే వింత కొకేమిటి? వికటంగా నవ్వింది రమ

బిగుసుకుపోయాడు దాసు

అప్పుడు ఆమె అతని కళ్ళకు అందమైన యవ్వనవతి అయి, యువతిలా కనిపించలేదు! కబంధ హస్తాలు చాచి భయంకరంగా నవ్వుతూ కౌగిట్లోకి ఆహ్వానిస్తున్న మృత్యుదేవతలా కనిపించింది!

రమా! నీకు నా మీద ఎవరో గిట్టనివాళ్ళు ఏవేవో చెప్పారు కానీ

పక్కున నవ్వింది రమ

ఆ పిల్ల అదే మొన్న నువ్వు చూసొచ్చిన ఎల్ల తండ్రే స్వయంగా చెప్పాడు! ప్రస్తుతం విషయమంతా చెప్పేశాను


కానీ దాసూ! ఒక్కటి బాగా గుర్తుంచుకో! నా నుంచి అంత తేలిగ్గా తప్పుకోలేవు! నన్ను కచ్చితంగా పెళ్ళి చేసుకోవల్సిందే! తొందరేంలేదు! బాగా ఆలోచించుకో! లేకపోతే నిన్ను ఓ ఆటాడిస్తాను! అంది రమ గంభీరంగా

అంతే! ఆ మాటలకి అంత పెద్ద మగాడు ఒణికిపోయాడు

ఛ! ఛ! జీవితంలో నిన్ను తప్ప ఎవర్ని పెళ్ళాడను మొన్న ఎవరో బలవంతం చేస్తే ఆ పిల్లని చూశానంతే! ఒట్టు! అన్నాడు తేరుకుని

సరే! నేనన్నది గుర్తుంచుకో! అదోలా నవ్వింది రమ

(ఇంకా ఉంది)



ఎవరికి వారే...

లక్ష్మీ శ్రీనివాసన్



ఆరోజు ఫస్టు తారీఖు

జీతం తీసుకుని ఆఫీసునుంచి ఇంటికొచ్చాడు ఈశ్వర్రావు

కాఫీతో బాటు కావాల్సిన సరుకుల లిస్టు అతని ముఖాన పడేసింది భార్యామణి సరోజ

జీతం తీసుకొని ఇంటికి రాగానే ఇదొకటి తయారు ఒక్కరోజు ఆలస్యం కావటానికి వీల్లేదు! విసుక్కున్నాడు ఈశ్వర్రావు

తినడం మానేస్తే సరి! విసురుగా సమాధానం చెప్పింది సరోజ

మరి బతకట మెలాగ?

గాలి పీల్చుకుని

సమాదానాలకు లోటులేదు! గుర్రుగా సరోజ వైపు చూశాడు ఈశ్వర్రావు

లేకపోతే ఏమిటండి! బతకాలంటే తినాలి తినడానికి ఇవన్నీ కావాలి ఔనా? అందుకని బుద్ధిగా బజారు కెళ్లి బియ్యంతో సహా అన్నీ తీసుకుని తొందరగా ఇంటికి రండి ఇందాక కొబ్బరికాయలు కావాలని ఎవరో వచ్చారు మీ రొచ్చాక రమ్మని చెప్పాను అవి అమ్మేస్తే మనందరం కొత్త బట్టలు కొనుక్కోవచ్చు! అంది ఇక ఈశ్వర్రావు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా సరోజ

కాదనుకున్నా సరోజ చెప్పినవి తేవటం తప్పదు గనక – కాఫీ తాగటం పూర్తిచేసి సరోజ అందించిన సంచీ సైకిలు తగిలించుకొని బజారుకు బయల్దేరాడతను

ఈశ్వర్రావు మధ్య తరగతి మానవోత్తముడు అతడు చేసే చాకిరికి ఆఫీసు వారిచ్చే జీతం ఏడొందలు ముచ్చటగా ముగ్గురే పిల్లలు వుంటున్నది సొంతిల్లు కాబట్టి అద్దె బాధలేదు ఆ ఇంటి చుట్టూ వున్న గ్రౌండ్‌లో అతడి తాతల కాలంనాటి కొబ్బరి చెట్లు ట్రిప్పుకు ఏడెనిమిది వందల కాయవరకూ దిగి అప్పుడప్పుడూ అతన్ని ఆదుకుంటూ వుంటాయి

భార్య ఇచ్చిన ప్రకారం సరుకులన్నీ తీసుకొని గంట తర్వాత ఇంట్లో కడుగుపెట్టిన ఈశ్వర్రావు – సరుకులతో వున్న సంచీ విసురుగా క్రిందపడేసి – ఇక లాబం లేదు! లాబంలేదు!! అంటూ మంచంమీద కూలబడ్డాడు

అతడి మాటలు ఏకోశానా అర్ధంగాని సరోజ ఏమిటి లాబంలేదు? అంది అయోమయంగా

మనలాంటి మనుషులు బతికి లాబంలేదు! చెప్పాడు ఈశ్వర్రావు

చావొచ్చేవరకూ బతకడం తప్పదే! ఇంతకీ మీ కొచ్చిన కష్టం ఏమిటి?

కష్టం అని నెమ్మదిగా అంటావేమిటి? ఇదిగో ఈ లిస్టు చూడు ఈ లిస్టులో దర్మయ్యశెట్టి వేసిన ధరలు చూడు అమ్మమ్మ ఒక్క కొబ్బరి నూనె తప్ప – మెంతులు దగ్గర్నుంచి మినప్పప్పువరకూ టూత్‌పేస్ట్ దగ్గర్నుంచి ఫేస్ పౌడర్‌వరకూ అన్నీ రేట్లు పెరిగిపోయాయ్! ఈ రేట్లు ఇలా పెరుగుతూంటే మనం ఎందుకు బతకాలి? ఎలా బతకాలి? ఇక లాబంలేదు ఇక్కడ స్వార్ధపరు లెక్కువైపోయారు ప్రజల్ని దోచుకు తింటున్నారు ఇక ఈదేశం బాగుపడదు బాగుపడదు అంటూ ఆయాసం రావడంతో ఆగాడు ఈశ్వర్రావు

ఎందుకండీ అంత బెంబేలు పడిపోతున్నారు? దరలు పెరిగితే మీకు జీతాలు పెంచుతారు కదా! అంది బర్త ఇచ్చిన లిస్టు చూస్తూ సరోజ

ఈశ్వర్రావు ఏదో అనేటంతలో బయటనుంచి పిలుపు వినిపించింది ఎవరో చూడు! అన్నాడు సరోజతో

బయటికెళ్లి చూసొచ్చి ఇందాక కొబ్బరికాయలకోసం వచ్చాడని చెప్పానే అతడేనండీ! వచ్చి మాట్లాడండి! అంది సరోజ

ఈశ్వర్రావును చూస్తూనే బయట నిల్చున్న వ్యక్తి ఓ నమస్కారం పారేసి తనొచ్చిన పని మరోసారి చెప్పుకున్నాడు

ఎలా తీసుకుంటున్నారు? అన్నాడు ఈశ్వర్రావు

వంద నూటపదిచేసి కొంటున్నామనుకోండి ఇందాక అమ్మగారు కాయ సైజు చూపించారు అన్నీ అలాగే వుంటే నూటఇరవైచేసి తీసుకుంటానండి! అన్నాడా ఆసామి

ఈశ్వర్రావు కొన్ని క్షణాలపాటు ఆలోచించి వాటిని ఇప్పుడు అమ్మదల్చుకోలేదు! అన్నాడు

పోనీ నూట ముప్పై తీసుకోండి!

అమ్మను మొర్రో అంటూంటే అర్ధం కావటం లేదేమిటయ్యా నీకు? మరోసారి చెబుతున్నాను ఇప్పుడు నేను కొబ్బరికాయలు అమ్మను ఇక నువ్వు వెళ్లొచ్చు! అని రుసరుసలాడుతూ లోపలి కొచ్చేశాడు ఈశ్వర్రావు

బాగుంది మీ వరస! కాళ్ల దగ్గర కొచ్చిన బేరం చెడగొట్టారేమిటి? ఇప్పుడు వందరూపాయలకు మించి కొబ్బరికాయ ఎవరూ కొనడంలేదు తెలుసా? ఇంతకీ మీరు వాటిని కొబ్బరి నూనె ఆడించదల్చుకున్నారా? అంది సరోజ

పిచ్చిదానా ఈ నెలా పోతే కొబ్బరికాయ దర అద్భుగా పెరిగిపోతూంది కొబ్బరి నూనె మళ్లీ కె జి అరవై రూపాయల అమ్మి తీరుతుంది అలా చూస్తూవుండు! అవేం చెడిపొయ్యేవి కాదుగదా ధర పెరగనియ్యి పెరిగాకనే అమ్ముదాం! అన్నాడు అతి మామూలుగా ఈశ్వర్రావు

అదేమిటండీ ఇప్పుడేగా ధరలు పెరిగిపోతున్నాయి – అందరూ స్వార్ధపరులే అంటూ గొడవ చేశారు – మరి మీరే ధరలు పెరగాలని చూస్తున్నారేమిటి!? ఆశ్చర్యంగా అని చూశారా ఇలా ఎవరికి వారే స్వార్ధంతో ప్రవర్తిస్తుంటే – ప్రతి మనిషి మరి యొకరిని దోచుకు తినటానికే ప్రయత్నిస్తూంటే ఇక ఈ దేశం ఎలా బాగుపడుతుందంటారు? అంది కించిత్ ఆవేశంతో సరోజ

సరోజ కెలా సమాదానం చెప్పాలో ఈశ్వర్రావుకా క్షణంలో తెలియలేదు □

కాలగర్భంలో కలసిపోతున్న

మల్లాం శిల్పసంపద

ఆంధ్రప్రదేశ్ నెల్లూరుజిల్లా నాయుడుపేట తాలూకాలోని ఒక గ్రామం మల్లాం అది చారిత్రకంగా వాస్తు శిల్ప రంగాలలో ప్రముఖమైనదని పేర్కొనవచ్చు ఈ గ్రామమునకు నెల్లూరు గూడూరు నాయుడుపేట ప్రాంతాల నుండి సరాసరి బస్సు సౌకర్యములు కలవు

ఈ గ్రామములోని సుబ్రమణ్యస్వామి ఆలయములో సుమారు 27 తమిళ శాసనములు లభ్యమైనవి వీటినిబట్టి మల్లాం చారిత్రక నామము తిరువంబూరు అని పల్లవులు చోళులు తెలుగు చోళులు తెలుగు పల్లవులు పాండ్యులు మొదలగు దక్షిణ భారత రాజవంశీయుల ఏలుబడిలో ఈ ప్రాంత ముండినదని తెలియు చున్నది పల్లవులు చోళులు లలిత కళా ప్రియులు శైవ మతస్థులు వాస్తు శిల్ప కళా రంగాలకు ఎంతో సేవ చేసిరి వీరి తరువాత వచ్చిన విజయ నగరరాజుల కాలములో ఈ రంగము ఎంతో అభివృద్ధిని సాధించినది నాటి వారి కళాతృష్ణకు నిదర్శనాలుగా ఎన్నో కళా ఖండాలు ఉద్భవించినవి కాని రాజ వ్యవస్థ గతించినందువలన ఈ కళ ఖండాలు కూడా క్రమేణా కాలగర్భంలో కలసి పోతున్నాయి అటువంటి వానిలో మల్లాం గ్రామంలోని సుబ్రమణ్యస్వామి ఆలయము ఒకటి

శివాలయం

మల్లాం గ్రామంలో రెండు ఆలయాలు ఉన్నాయి ఒకటి శివునిది రెండవది సుబ్రమణ్యస్వామిది శివుని దేవాలయం ఊరి మధ్యలో ఉంది దీనియొక్క వాస్తు శిల్ప రీతులనుబట్టి ఇది రెండవ దానికన్నా ప్రాచీనమైనదని తెలియుచున్నది ఈ దేవాలయమునందు చెప్పుకోదగ్గ వాస్తు శిల్పములు మనకు కానరావు ఇటువంటివి మల్లాం చుట్టు ప్రక్కల ప్రాంతమందు కూడా ఉన్నవి తొలి చోళ కాలపు నిర్మాణ లక్షణాలను ఇవి పొంది ఉన్నవి

సుబ్రమణ్యస్వామి గుడి

ఇక రెండవది సుబ్రమణ్యస్వామి గుడి గ్రామ ప్రవేశమునందే ఇది నిర్మించబడి ఉన్నది దీనిని చోళులకు ముందే నిర్మించినట్లు శాసనములబట్టి తెలియుచున్నది కాని చోళుల కాలమునందే ఇది శిల్ప కళా వైభవమును పొందినది మలి చోళుల కాలమునందే ఈ ప్రాంతము వాస్తు శిల్ప కళా రంగమున పరాకాష్ఠకు చేరుకున్నది

ఆలయ ప్రాంగణము చాలా విస్తీర్ణమై ప్రధానాలయము వివిధ దేవతా గృహాలు మరియు చక్కని శిల్ప కళా సౌరభాలు వెదజల్లు అత్యంత రమణీయ సుందర కళ్యాణ మండపము మొదలగు కలవు దీని చుట్టూ పెద్ద ప్రాకారము నిర్మించబడియున్నది ప్రవేశ ద్వారము శిదిలావస్థలో ఉన్నది అక్కడే పడియున్న దాని యొక్క భాగములను పరిశీలించిన పిదప ప్రవేశ ద్వారముయొక్క గొప్పదనమును మనము ఊహించవచ్చును

ప్రధానాలయము గర్భ గృహము అంతరాళము మండపమును కలిగియున్నది ఇందలి మూలవిరాట్టు సుబ్రమణ్యస్వామి విగ్రహము 5 అడుగుల ఎత్తు కలిగి ఆధునికముగా ఉన్నది దీనికన్నా చిన్నదిగా ప్రక్కనే అసలైన స్వామి వారి విగ్రహము పడి ఉన్నది గుడి మొత్తం ఒక ఉన్నత, సుమారు 4 అడుగుల ఎత్తు గల అధిష్ఠానముపై

కలారి మూర్తి



మండప అదిష్ఠానము



నిర్మించబడి ఆలయ మొత్తానికి గొప్పదనమును చేకూర్చుచున్నది ఈ అదిష్ఠానము ఉపాన పద్మములు పట్టికలు మరియు త్రిప్పట్ట కుముదలతో చక్కగా అలంకరించబడి ఉన్నది గర్భ గృహమునకు నలు వైపుల వెలుపలి కుడ్య బాగములపై దేవకోష్ఠములు ఏర్పఱచబడి అందు విష్ణువు బ్రహ్మ దక్షిణామూర్తి దుర్గ విగ్రహ మూర్తులను ఉంచిరి

లతా మంటపము లేక కళ్యాణ మంటపము

ఈ దేవాలయము చుట్టూ ప్రాకారము నిర్మితమై ఉన్నది ఈ రెండు ప్రాకారముల మధ్య పరివార దేవతా గృహములు మరియు ఈశాన్యముగా అత్యంత రమణీయ శిల్ప కళా సమన్వితమై అలరారు లత లేక కళ్యాణ మండపము కలదు ఇతర భాగములకన్నా ఈ కళ్యాణ మండపము సౌందర్య భరితమై ఆకర్షణీయముగా ఉన్నది

ఈ మండపముయొక్క అధిష్ఠానమునందు కేవలము సాధారణ లక్షణములైన పట్టికలు కలపలు వృత్త మరియు త్రిప్పట కుముదములే కాక వివిధ మత సంబంధ మరియు లౌకిక శిల్పములు కూడా మలచబడియున్నవి రామాయణ మహా బారత కావ్య దృశ్యాలను కడు ఆకర్షణీయముగా శిల్పించిరి ఈ మండపము దీర్ఘ చతురస్రాకారముతో ముందు బాగము ముఖ మండపము కలిగి ఉన్నది దీనియొక్క అదిష్ఠాన భాగము అశ్వాయుత రథ రూపములో మలచబడియున్నది

ఇట్టు ఒక మండపమును లేక కళ్యాణ మండపమును ఒక ప్రత్యేక నిర్మాణముగా రూపొందించుట అదియుగాక దానిని అశ్వాయుత రథ రూపంలో నిర్మించు పద్ధతిని మనము ఎక్కువగా చోళులు పాలించిన ప్రదేశములోని ఆలయములలో చూడగలము దారాశరమున రెండవ రాజరాజచే నిర్మితమైన ఐరావతీశ్వరాలయమునందు కూడ ఇటువంటి మండపము కలదు అయితే ఇక్కడ అశ్వముల స్థానములో మాతంగములు చోటు చేసుకొన్నవి తిరువూరు, కుంబకోణం మొదలగు ప్రాంతాలలో కూడ ఇటువంటి నిర్మాణములు కలవు తరువాత కాలంలో విజయనగర శిల్పులు ఈ పద్ధతిని ఇంకా వృద్ధి గావించి స్వతంత్ర రాతిరథములను రమ్యంగా మలిచి ఆలయ ముఖ భాగమున ఉంచడం జరిగింది హంపి తాడిపత్రి మొదలగు ప్రాంతములలో లభ్యమైన రాతి రథములు ఈ రీతికి చక్కని ఉదాహరణములు

మండపముయొక్క వితాన భాగము సుమారు 64 వృత్త మరియు చతురస్ర స్తంబములమీద ఆధారపడియున్నది ఆలయ శిల్ప సంపదలోని అధిక భాగము ఈ స్తంబాలమీదనే చోటు చేసికొన్నది వైష్ణవ శైవ శిల్ప భరితమై అతి మనోహరముగా మలచబడిన ఈ స్తంభములు



మహిష మర్ధని

పండిత పామరులన్ను ఇట్టే ఆకర్షించ గలుగు తున్నాయి కలారిమూర్తి త్రిపురాంతకమూర్తి గజాసుర సంహారమూర్తి భైరవ భిక్షాటనమూర్తి సుబ్రమణ్య గణేశ మహా సదాశివ మొదలగు శైవ శిల్పములను మలచుటలో శిల్పి అనన్య సామాన్యమైన నైపుణ్యమును ప్రదర్శించినాడు ఇదే రీతిలో భూవరహామూర్తి యోగ నరసింహ గోవర్ధన వేణుగోపాల కువలయ పీడన వధ పూతన వధ మున్నగు వైష్ణవ మూర్తులను కూడా చక్కగా స్తంభములమీద చెక్కబడినవి పార్వతి దుర్గ ప్రతిమలలో జీవము అట్టే ఉట్టిపడుచున్నదిగా గోచరించును ఈ శిల్ప సృష్టి శిల్ప శాస్త్ర నిబద్ధమై ఉందనుట ఏమాత్రము అతిశయోక్తి కాదు ఒక్కొక్క శిల్పము ఎంతో నైపుణ్యముతో కళాత్మక హృదయముతో మలచబడినవిగా కనిపించును రసపిపాసకులు సౌందర్యాధకులు కళా హృదయులేగాక సామాన్యులు సహితం ఈ శిల్ప సౌందర్యాన్ని ఆస్వాదించగలరు.

చోళ వాస్తు శిల్ప కళకు నిలయమై విరాజిల్లుతున్న ఈ కుమారస్వామి ఆలయముయొక్క ప్రాముఖ్యతను అటు పురావస్తు శాఖ వారు ఇటు కళలపై ఆసక్తి ఉన్న జిజ్ఞాసువులు తగువైన ఆదరణ చూపకపోవుట కడు విచారకరమైన విషయం ప్రాచీన శిల్ప సంపద యొక్క ప్రాముఖ్యతను గమనించిన గ్రామస్థులు మల్లాంలోని కొన్ని అపూర్వమైన శిల్పములకు ఆధునిక అలంకరణలనుచేసి నాటి ప్రాచీన ప్రాశస్త్య మునకు అంతరాయము కల్పించు చున్నారు కాన పురావస్తు శాఖ వారు తగు జాగ్రత్తలు తీసుకొని మల్లాం నందలి వాస్తు శిల్ప సంపదను పోషించవలసిన అవసరము ఎంతగానో ఉన్నది

వ్యాసం, ఫోటోలు వి రవికుమార్

ప్రణయ పిపాస

డాక్టర్ పమ్మనూరు రమేష్ బాబు



కొన్నాళ్ళుగా నాకు అర్థంకాకుండా వేదిస్తున్న ప్రశ్నొకటి ఉంది దానికి ఎలా సమాధానం చెప్పుకోవాలో అర్థం కాకుండా ఉంది

ఆమెపట్ల నాలో పెరుగుతున్న మోహం నన్ను చంపేస్తోంది రాత్రీ పగలూ అనిలేకుండా ఆమె రూపమే నన్ను కవ్విస్తోంది

మోహమని ఎందుకంటున్నానంటే నేనామెను ప్రేమించడంలేదు కాబట్టి నేను ప్రాణ ప్రదంగా ప్రేమించిన వాసంతికి తప్ప నాహృదయంలో మరెవ్వరికి చోటులేదు వాసు ఇప్పుడు నా భార్య ! మాకో బాబు కూడా! వంశీకృష్ణ !

మరైతే ఈమెపై ఎందుకీ ఆరాటమన్నది అర్థంకాకుండా ఉంది వాసుకన్నా ఆమె ఎ విషయంలోనూ ఎక్కువకాదు మరెందుకీ వ్యామోహం ?

ఆమె నాకు దూరపు చుట్టమవుతుంది కళ్యాణి ఆమెపేరు ఎంతో కలుపుగోలుగా ఉంటుం చనువుగా అన్ని విషయాలు మాట్లాడుతూ ఉంటుంది మగ ఆడ తేడా లేకుండా నిర్మొహ మాటంగా నిర్ద్వంద్వంగా ఆమె తన అభిప్రాయ లను వ్యక్తం చేస్తూ ఉంటుంది అందుకని ఆమంటే ఇష్టమా ?

నో ! పదిమందిక పాఠాలు చెప్పే నేను అలాంటివాళ్లను ఎందరో చూచి ఉంటాను మరి ఈమె ప్రత్యేకత ఏమిటి ? ఎందుకు నన్నిలా అయస్కాంతం లాగినట్లు లాగేస్తోంది ! ఏమిటి పరిస్థితి !

ఏదో తప్పు చేస్తున్నానన్న భావం నాలో కలుగుతోంది వాసు ముందు గిల్టీగా ఎల్లవు తున్నాను ఏ పని చేయడానికి మనస్కరించడం లేదు

కళ్యాణికి కవిత్వ మంటే ప్రాణం నేను బాగా

కవితలు అల్లగలనని ఆమె నమ్మకం ఓ రోజడిగింది- నాకళ్లల్లో ఆమె బొమ్మలను చూస్తూ!

కవిత్వానికి శక్తి ఎక్కణ్నుంచి వస్తుంది? - అని

అంతరంలో నుంచి పుట్టుకొచ్చే బావమే కవిత్వానికి శక్తి కాబోలు అన్నాను

ఆ బావశక్తిలా మి అంతరంలోంచి నేను పుట్టుకొనివస్తాను ప్రణయ కవిత్వాన్ని సృష్టిస్తారా? - అంది

విస్మయంగా ఆమెవైపు చూచాను

జారిన పమిటలోంచి పాలవెట్టలు రివ్వుమంటూ దూసుకెళుతున్నాయి సౌందర్యం రాశిపోసిన సజీవ శిల్పంలా బాసించింది విద్యుల్లతలా నన్ను విభ్రాంతుణ్ని చేసింది నా వివశత్వాన్ని పరవశాన్ని ఆమె గమనించింది నాకు దగ్గరగా వచ్చింది

ఎం! మాన్య మానవ బావసంస్కారంతో బారతీయ సంప్రదాయానికి వన్నె తెచ్చే ఒకే ఒక్క శృంగార పద ప్రబంధం రాస్తారా! - అంటూ సూటిగా నా కళ్లల్లోకి చూస్తూ రెప్పవాల్చడం నిలిపివేసింది.

బహుశా ఇలాంటి దేదో నన్ను ఆకర్షిస్తూ ఉండి ఉంటుంది అందుకే కళ్యాణిని చూస్తేనే నాలో ఎదో ఆనందం పెల్లుబుకుతోందని అనిపించింది అయితే అది శరీర వ్యామోహానికి ఎందుకు దారి తీస్తోంది అర్ధం కావడంలేదు

శృంగారమంటే మి కెందుకంత ఇష్టం? - ప్రశ్నించాను- తడబడుతూనే ఎదురుప్రశ్న- సకల చరాచర జగతికి శృంగారమే ఆదారం శృంగారమంటే ఇష్టంలేని వారెవరు? ఈ సంసారమంతా శృంగారమే కదా! శృంగారమంటే సంసార సారమే కదా!- ఆమె మాటలు విచిత్రంగా విపరీతంగా తోచాయి నేను ఆమెను నఖశిఖపర్యంతం చూచాను అలా చూడడం అప్పటికి చాలాసార్లు అయి ఉంటుంది అయినా తనివితీరడంలేదు!

కామదృష్టి లేక శృంగారం లేదు కామమే శృంగారంకాదు నిరంతరం సంసార వ్యాపకానికి కామశృంగార అంగారాలు తప్పనిసరి కామి కానివాడు మోక్ష కామి కానట్లే సరస శృంగార ప్రియుడు కాలేనివాడు సంసార సముద్రాన్ని దాటలేడు రాసలీల నెరిపినవాడే తత్వబోద చేసాడు విశ్వరూపాన్ని ప్రదర్శించినవాడే బోయవాని చేతిలో అసువులు బాసాడు-

ఆమె మాటలకు అడ్డు తగిలాను

దర్మర్ధ కామ మోక్షాలలో ప్రసక్తిలేదు మితిమీరిన కామం శృంగారమే కాదు బగవంతుని ప్రియునిగా బావించి అమలిన శృంగారం పేరిట కామక్రీడలను వర్ణించే కావ్యాలన్ని మానవ బలహీనతకు తార్కాణాలని నేననుకొంటాను గుళ్లూ గోపురాలూ మొదలైన వాటిమిద తీర్చిదిద్దుకొన్న కామపరమైన శిల్పాలన్నీ లైంగిక పరమైన బలహీనతలే అని నా నమ్మకం

ఆమె నవ్వింది మల్లెపూలు గుబాళించాయి మత్తుగా మగతగా నా కళ్లకు బైర్లు కమ్మాయి అనిర్వచనీయమైన అనుబవంలో మునకలేయసాగాను

కామదృష్టితో చూచే వారికి అన్నీ అలాగే కనిపిస్తాయి కాముకత బావుకత కాకూడదు అనుబవించాలన్న తపన వేరు అనుబవించ వలసిన బాద్యత వేరు ఇందులో -తపనలో కాని బాద్యతలో కాని కామం లేదని అనలేము తపన బలహీనత కావచ్చు బాద్యత మాత్రం గురుతరమైనది అమలిన శృంగారం అనే పదమే నాదృష్టిలో చిన్నది అమలిన అనడంలోనే మనిషి బలహీనత బయట పడుతోంది గురుతరమైన బాద్యతతో - ఈ సమాజ శ్రేయస్సును ఆశిస్తున్నంత వరకు - మానవ కల్యాణాన్ని అబిలషిస్తున్నంత వరకు-బాగా పరిశీలిస్తే ఏది కామమో ఏది కామం కాదో అర్ధమవుతుంది దర్మంలో కాని అర్ధంలో కాని కామంలో కాని మోక్షంలో కాని సంయమన ముండాలి శృంగారం వీటన్నింటిలోనూ ఉంది లేదని అనడం తెలియని తనమని నేనను కొంటాను ఇప్పుడు కామానికి శృంగారంనికి బేదం అర్ధమయిందను కొంటాను -

ఆమె మాటలు ఆపి నావైపు చూచింది

నేను మంత్ర ముగ్ధునిలా ఆమెనే చూస్తున్నాను!

ఆమె నాకు బాగాదగ్గరగా వచ్చి రెండు చేతులూ నా భుజాలపైన వేసి చటుక్కున నా పెదవులపై గట్టిగా ముద్దు పెట్టుకొంది ఆ అనుభవం పాతదే



అయినా ఏదో విద్యుత్తు నా నర నరంలోకి ప్ర వహించింది ఆమెను గట్టిగా అదిమి పట్టుకొన్నాను వదలించుకోవడానికి ఆమెకు కొన్ని క్షణాలు పట్టి ఉంటుంది

నేనిచ్చిన ముద్దు మీకెలా అనిపించింది – అందామె

ఏమిటీ మనిషి? ఏమిటీ ప్రవర్తన? ఎందుకిలా మాట్లాడుతోంది? – అనుకొన్నాను

మీ బాబు నాన్నా అంటూ పెదవుల మీద ముద్దు పెట్టు కొన్నప్పటి అనుభూతి కలిగిందా? బాబూ ! అంటూ మీ అమ్మ మిమ్మల్ని ముద్దు పెట్టుకొన్నప్పటి రసగితి పలికిందా? ప్రభూ !అంటూ దేవుని పాదాల మీద ముద్దు పెట్టుకొన్నప్పటి రసార్ద్రత కలిగిందా? దైవ సమానంగా మిమ్మ భావించిన మీ భార్య ఎంతో ప్రేమతో మిమ్మల్ని పెనవేసుకొని ముద్దిచ్చినప్పుడు కలిగే సంస్పందన పలికిందా? చెప్పండి ఇందులో ఏ ఒక్కటి కలిగి ఉన్నా అది శృంగారమే! దానికి భిన్నమైన ప్రతిస్పందనైతే అది కామమే! అర్థమయిందను కొంటాను –

అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినా అందుకొనే స్థాయిలో నేను లేను భౌమిక భౌతిక దైహిక వివశతలో కొట్టుకొని పోతున్న నాకు ఆమె చెప్పేదేమి తల కెక్కడంలేదు ఆమె దేహ సౌందర్యం ఎచ్చెక్కిస్తోంది ఆమె ఆత్మ సౌందర్యాన్ని

ప్రణయ పిపాస

చూడగలిగే స్థితిలో నేను లేను

తదేకంగా ఆమెనే చూస్తున్న నన్ను అదోలా చూచింది

ఆలోచించండి హృదయాంతర్య సీమలను మథించండి ప్రణయ సముద్ర కెరటాలతో ఓలలాడండి. భవబంధాల కతీతమైన శృంగారరసాను భూతిని సాక్షాత్కరింప జేయండి –

ఆమె వెళ్ళి పోయింది

ఇసుకలో ఆమె అడుగుజాడలను చూస్తూ ఉండిపోయాను

రాత్రి నిద్ర రావడం లేదు మనస్సు ప్రశాంతంగా ఉండటంలేదు అర్థంకాని అనూహ్యమైన అలజడి ప్రారంభమైంది ఏదో తృష్ణ! మృగతృష్ణ!!

చక్రాల్లా తిరిగే ఆమె కళ్ళు కెంపుల్లా మెరిసే ఆమె చెక్కిళ్ళు గిరి శిఖరాల్లా కన్పించే ఆ వక్షోజాలు కాల నాగుల్లా కదలాడే శిరోజాలు

అవే కన్పిస్తున్నాయి కళ్ళెదుట కదలాడుతున్నాయి

ఆమె ఒంపుసొంపులు కడు యింపుగా రెచ్చగొడుతున్నాయి ఆమె అందచందాలు బాహుబంధాలలోకి రమ్మని అరడి చేస్తున్నాయి

లేచి కూర్చున్నాను కళ్ళు నలుపుకొన్నాను

వాసు నిశ్చింతగా నిద్ర పోతోంది తల నిమిరాను నొసటిపై ముద్దు పెట్టుకొన్నాను లేచి వరండాలోకి వచ్చాను పచార్లు చేయసాగాను

ఆమె కావాలి! కావాలి!! కావాలి!!! అంతరంగం పోరు పెడుతోంది

ఆమె సుఖం! అమర సుఖం!! అత్యంత మధుర సుఖం!!! ఉసిగొలుపుతోంది అంతరాత్మ

ఇక తమాయించుకోలేక పోయాను ఆమె గది వైపుకు వెళ్ళాను కిటికీలోంచి చూచాను ఆమె డయిరీలో ఏదో రాస్తోంది తనలో తనే చదువుకుంది బల్లమీద డయిరిని పెన్నుని ఉంచి పడుకొంది బెడ్ ల్యాంప్ వెలుతురులోనే ఆమె రాసుకొంటోందంటే ఏమై వుంటుందో నేను ఆలోచించసాగాను

ఆమె పడుకొంది టేబిల్ ఫ్యాన్ గాలికి ఆమె పయ్యెద పూర్తిగా తొలగిపోయింది జవనాశ్వాలు ఎగిరెగిరిపడుతున్నాయి అంతవరకు అదుపులో ఉన్న నా ఆవేశం కట్టలు త్రెంచుకుంది తలుపు తోశాను గడియ వెయ్యలేదు కాబట్టి తలుపు తెరచుకొంది గదిలోకి వెళ్ళి తలుపుకు గొళ్ళెం పెట్టాను ఆమెకు దగ్గరగా వెళ్ళాను

మంచీ చెడూ ఆలోచించే నా మనస్సప్పుడు మైకంలో ఉంది నీతి నియతీ గురించి రాసే నాలోని వ్యక్తి అప్పుడు నిద్రపోతున్నాడు వావీ వరుసా సమాజం ఏవీ గుర్తుకు రావడంలేదు ప్రపంచంలో ఎక్కడా లభ్యంకాని అపురూపమైన వాసు

చిన్న నవలలు రాసే వారికి మనవి!

భారతిలో వేసేందుకు చిన్న నవలలు పంపవలిసిందిగా రచయిత్రులనీ రచయితలనీ కోరుతున్నాము!


ఒక్కొక నవలా సుమారు 50 అర రావు కాగితాలు ఉండవచ్చు!

ఒక అర రావు పేజి ఇంచు మించు 20 x 30 సెంటీ మీటరులు ఉంటుంది!

సంపాదకుడు

భారతి
ఆంధ్రపత్రిక కార్యాలయం
గాంధీనగరం
విజయవాడ - 520 003

ఛాయాచిత్రాల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 250/- పొందిన ఫోటో



మధుపము

ఫోటో శ్రీపి రఘోత్తమ

సాంకేతిక వివరాలు

కెమెరా : యాషికా 635 (క్లోస్ అప్) ఫిలిం : ఇందు 120 400 ఎ ఎస్ ఓ అపెర్చర్ : 16 స్పీడ్ 300

సాంగత్యంలోని మదురిమ అప్పుడు స్ఫురణకు రాలేదు మనిషి రూపంలో మృగం రాక్షస వాంచతో చెలరేగుతోంది నిలువెల్లా నిండుకొన్న కామం బుసలు కొడుతోంది

ఆమె కళ్ళు తెరచింది నన్ను చూచి మీరా' అంది లేచి కూర్చొంటూ నా వాలకం చూచి కనుబొమలు చిట్లించింది

ఒక్క నిమిషం ఆ డయిరిలో చివరి పేజీ చదవండి ఆ తరువాత మి ఇష్టం నేనల్లరి చేయను చేస్తే నాకొచ్చే నష్టంకన్నా మీకే ఎక్కువ నష్టం మిమ్మల్ని మనసారా నమ్ముతున్న మి శ్రిమతి మిరంటే అసహ్యంచుకొంటుంది అంతకంటె వేరే నరకం మి కక్కరలేదు నేను రచ్చకిడిస్తే ఒక కవిగా మిరు తెచ్చుకొన్న పేరూ ప్రతిష్టా గంగపాలవుతాయి అంతకుమించి మి అంతరాత్మ అనుక్షణం మిమ్మల్ని చిత్రహింస పెడుతుంది

ఆమె మాటలు నాలో సంస్కారాన్ని తట్టి లేపాయి నాలోని మృగాన్ని రంపు పెడుతున్నా అదుపులో పెట్టగలిగాను

ప్రణయ పిపాస

ఆమె డయిరి ఇచ్చింది

అక్షరాల వెంబడి నా కళ్ళు పరిగెత్తసాగాయి

రాజీవ్' మనసా వాచా కర్మణస్యా నీవూ నేనూ ఒకటేనని నమ్ముకొని ప్రాణానికి ప్రాణం అనుకొన్నాం కాని నన్ను ఒంటరిదాన్ని చేసి నీవెళ్ళిపోయావ్' తాళిబొట్టు కట్టలేదు కాని నా సర్వస్వం నీవే' నీకు ప్రణయ కావ్యాలంటే ఎంతిష్టమో నాకు తెలుసు నా ఆత్మ శాంతించాలంటే మృదు మదుర మనోహర శృంగార రస కావ్యామృతంతో నా సమాదిని అబిషేకించు చాలు అందులో తడిసి అమరజీవినై నీ ఒడిలోకి వస్తాను అనేవాడివి గుర్తుందా' అందుకోసం పదాలను వెన్న ముద్దలుగా మలిచే మహాకవి రవిబాబును ఆశ్రయించాను అయితే అతనిలోని మామూలు మనిషి నా శరీరాన్ని కోరుతోంది లోపలి కవిని మేల్కొలపాలని నేను మాతృ బావనతో ఆయనకు దగ్గరవుతున్నాను నాశ్రమ ఫలించి ప్రణయకావ్యం సద్ధిస్తే రాజీవ్' నీవు నా దగ్గరికొస్తావు కదా' నీ కళ్యాణి

నా కళ్ళు వర్షించాయి

కన్నీళ్లలో కరిగిన నాలోని కవి తాండవం చేయసాగాడు


ఆమె దగ్గరికెళ్లాను లాలనగా దగ్గరకు తీసుకొన్నాను కన్నీళ్ళు తుడిచాను పాపటపై ముద్దుపెట్టుకున్నాను ఆమె బరువుగా ఊపిరి పీల్చుకొంటోంది

మహోన్నతమైన మి సంస్కారాన్ని అర్ధం చేసుకోలేక పోయింది నాలోని కవి కాదు నేనే క్షమించండి

తలుపు తెరచుకొని బయటకెళ్ళిపోయాను

నీలి నీడలు లీలగా ప్రణయ పిపాసలోని మాధుర్యాన్ని కవి గుండెల్లో నింపుతుంటే హృదయం ఉప్పొంగి పోతోంది వినూతనావేశం - ఉరవడించి రవళిస్తోంది నృత్యిస్తోంది' బావాలు అక్షరాలై తరలి తరలి వస్తున్నాయి' □

సీరియల్



ప్రతిభ



డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

అలాగే వెళ్ళిపోవడమా? లేక కబురు పెట్టడమా?

వాత్సాయనశర్మ మాటల ననుసరించి ప్రతిభ మానసిక పరిస్థితి స్పష్టంగా అవగతం చేసుకోవలసి వుంది సుధారాణి విదేశాలకు వెళ్ళడం వల్ల అమె పొందే లాభనష్టాలేమిటి? కేవలం తన తోడును మాత్రమే కోల్పోతున్నదా లేక ఆదర్శచ్యుతి జరిగినట్లు భావిస్తున్నదా?

ప్రతిభ కళాశీలానికి ఇదొక పరీక్ష అనుకున్నాడు బవభూతి

వాత్సాయనశర్మను పిలిచి మళ్ళీ ఇలా అన్నాడు

నీకొక మాట చెప్తాను విను ఈనాడు లోకంలో విమర్శకులు లోపించారు విమర్శకులే తక్కువయినప్పుడు సద్విమర్శకులు మరీ తక్కువగా ఉన్నారని వేరే చెప్పనక్కరలేదు నీ కవుల కళాశాలలో మంచి ఆదర్శ విమర్శకునొకని తయారుచేయి విమర్శ అంటే తిట్టడం అని ఈనాడు సామాన్య ప్రజలు అర్థం చేసుకొంటున్నారు. విమర్శ అంటే మంచి చెడులు రెండింటిని నీరక్షీర న్యాయంతో వివేచన చేసి వినేవాడికి విమర్శింపబడే వాడికి కూడ ఎటువంటి బాధ కలగకుండా చేసే రచనయే

ఈ మాట వింటుండగానే వాత్సాయనశర్మ ఎగిరి గంతేశాడు

ఒరే నాయనా! నీకు పుణ్యముంటుంది అలాంటి ఉత్తమ విమర్శకుడెలా ఉండాలో ఊహించుకుని నన్నే తయారుచేయి నీవల్ల ఆదర్శ విమర్శకునిగా రూపొందిన నేను క్రమంగా శిష్య ప్రశిష్యుల చేర్చుకొని మన కవుల కళాశాలలో విమర్శక బృందాన్ని కూడ తయారు చేస్తాను ఈవిధముగా తయారయిన నేను నా తోకలు సమాజం మీద పడతాం

జరిగిన కథ–11 ప్రతిభకి హైదరాబాదులో బవభూతి పరిచయం అవుతాడు వాత్సాయన శర్మ విపంచి అనే కవుల కాలేజీ ప్రారంభిస్తాడు దానికి ప్రిన్సిపాల్ ఆరంగేట్రం ఆండాళ్ బవభూతి రాసిన క్షీర సాగర మదనంలో మోహిని పాత్రను అబినయించడానికి ప్రతిబ అంగికరిస్తుంది ప్రతిబ ఆమె బృందం ద్రాక్షారామంలో ప్రదర్శన ఇచ్చేందుకు బయలుదేరి వెళ్లారు వారితో పాటు బవబూతి వెళ్లాడు ప్రతిబ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది బవబూతికి పారిజాతమ్మ ఆనందవల్లి కద చెపుతుంది ప్రతిబ ఆనందవల్లి కూతురని వినికిడి బెంగుళూరు వెళుతున్న సుదారాణిని బవబూతి వెంబడించి ఆమెను కలుసుకుంటాడు సుధారాణి తన కదను బవబూతికి చెప్పి గిరిజ తన కూతురని చెపుతుంది కవుల కాలేజీ వల్ల అప్రతిష్ఠ వస్తున్నదని బవబూతి వాత్సాయన శర్మతో చెపుతాడు

భవభూతి నవ్వాడు

నిజం చెప్పాలంటే నీవే ఉత్తమ విమర్శకునిగా ఈ సమాజాన్ని ఎందుకని చీల్చి చెండాడకూడదు?

అన్నా! నీకొక విషయం చెప్పవలసి వుంది బహుశా నీకది తెల్సిందే అయినా చెప్తాను నాదొక విచిత్రమైన మనఃప్రవృత్తి అది ముగ్ధమో సాత్వికమో జడమో నేను చెప్పలేను కొంచెం లజ్జాగుణం కూడ వుంది ఏదో మేకపోతు గాంభీర్యంతో నలుగురిలో మాట్లాడుతూ వేదికపై ఉపన్యాసాలిస్తుంటానే కాని నా అంతరాంతరాలలో ఒక విధమైన లజ్జ దాక్కొని వుంది అందుకే నేను నీ వంటి వాడితో సంభాషణల్లో సదసద్వివేచన శాస్త్రీయ చర్చ చేయగలనే కాని కలాన్ని గళాన్ని అంకుశంలా వజ్రాయుధంలా గాండీవంలా మార్చి సమాజాన్ని ఝుళిపించడానికి ఎంతవరకు పనికొస్తానో చెప్పలేను నాకు తెలిసిన విమర్శక లక్షణాల్ని యథాశక్తి నీకు వివరిస్తాను నీవు వాటిని అవగతం చేసుకొని సమాజానికి తోడ్పడు

ఒరేవా? ఇంక అదర్శమేముంది? విద్య నేర్చిన మరునాడే ముందుగా కళారంగాన్ని తీసుకొంటాను ప్రతిభ సుధారాణి అరంగేట్రాల ఆండాళ్ వంకాయల జనార్ధన్‌రావు ఇలా ఒకరేమిటి? అందరిని శాస్త్రీయంగా విమర్శిద్దాం

బవబూతి నవ్వాడు

చూడు వాత్సాయనశర్మా! నీకొక చిన్న విషయం చెప్తున్నాను విను అబినయమంటే ఏమిటో ఈనాటి విమర్శకుల్లో చాల తక్కువమందికి తెలుసు బరతుడు నాట్యశాస్త్రం వ్రాశాడు నందికేశుడు అబినయదర్పణం వెలయించాడు అందులో రకరకాల ముద్రలు హస్తాలు వాని ప్రబేదాలు వివరింపబడి వున్నాయి ఆయా హస్తాలను లేదా ముద్రలను రంగస్థలం మీద చక్కగా అబినయిస్తే అది ఉత్తమమైన అబినయమని ఈనాడు అనుకొంటున్నాము కాని ఇది నిజంకాదు బరనబభరవ అని రాస్తే అది ఉత్పలమాల అవుతుంది కాబట్టి గణదోషం లేకుండా చందస్సులు సక్రమంగా రాస్తే అదే పద్య కవిత్వమని భ్రమించడం ఎలాంటిదో హస్తాలను ముద్రలను శాస్త్ర సమ్మతంగా చూయిస్తే అదే అబినయమని పొరపాటు పడడం కూడ అలాంటిదే ఛందస్సువల్ల నాద సౌందర్యం వస్తుంది చెప్పదల్చుకున్న బావానికి ఈ లయ నేపథ్యంగా పనిచేస్తుంది ఇదే చందస్సులోని రహస్యం అదే విదంగా నాట్యధర్మిని లోకధర్మిని దృష్టిలో పెట్టుకొని కేవలం అబినయించడమే కళ కాదు అబినయమే కళ అయితే ఆ పని మూగవాడు కూడ చేస్తున్నాడు బుజించడానికి చేతిని పైకెత్తి నోరును చూపుతాడు బయాన్ని ప్రదర్శిస్తూ పెదవులు వణికించి కళ్ళు పెద్దవి చేస్తాడు నిద్రకు చేతులు తలగడగా చూపించి తల కొంచెం వంచుతాడు ఇలా ఆహార నిద్రా బయ మైదునాది బావాలన్నీ

మూగవాడు కూడ అబినయిస్తుంటాడు దీనిని మైమ్ అనవచ్చా? ఈ అబినయం కళయేనా? సరస్వతీ నమస్తుభ్యం అనగానే కళాకారుడు వీణను పుస్తకాన్ని చూపి సరస్వతిని వేదికమీద ఒక రూపకల్పన చేస్తున్నాడు కాబట్టి ఇదే కళ అని ఈ అబినయమే కళ అని ఉత్తమశ్రేణికి చెందిందని అనుకోవడం పొరపాటు దీని వెనక మరొక పరమార్థముంది పరమ రహస్యముంది అదే రసతత్వం రసావిష్కరణకు నీ అబినయం మైమ్ తోడ్పడాలి అది లేనపుడు అవి మూగవాని చేష్టలే అవుతాయి కాబట్టి సారాంశం ఎమంటే నాట్యకళకు అబినయం కేవలం తొలిదశనే అబినయమే సర్వస్వం కాదు అదిగో అదిగో అల్లదిగో శ్రీహరివాసమూ పదివేల పడగల శేషుని మయమూ అనే అన్నమాచార్యుల కీర్తన వుంది దీన్ని అబినయించే సందర్భంలో శ్రీహరివాసమన్నప్పుడు ఆకాశం వైపు చేతులు చాచటం పదివేల శేషులు అన్నపుడు చేతితో పదిని అబినయించడం సర్పాకృతిని చూపడం పడగలు అన్నపుడు పడగలను



చూపడం ఇదంతా నిజమైన కళకు ప్రదమ సోపానం మాత్రమే ఇంకొక విశేషం కూడ వుంది కొన్ని కొన్ని బావాలు వ్యక్తపరచడానికి సంగీతంలో కాని సాహిత్యంలో కాని కొన్ని కొన్ని సంకేతాలను ఆశ్రయించవలసి వుంటుంది ఆధ్యాత్మికొన్నత శక్తిని ప్రదర్శించడానికి కవులు కమలాన్ని తీసుకొంటే నటీమణులు తమ రెండు చేతులు జోడించి ముకుళించిన వ్రేళ్ళను విప్పార్చి కమలం వికసించినట్లు అబినయిస్తారు శ్రీకృష్ణుడు అనగానే వేణునాదాలు వినిపింప జేయడం ఇలాంటి సంకేతమే ఇలా సంకేత ప్రాయంగా బావాన్ని వ్యక్తం చేయడం గూడ మహోన్నత కళా శిఖరాలలో మరొక మెట్టు మాత్రమే ఈ మైం ముద్రలు సంకేతాలు కూడ దాటి కన్నులతో పెదవులతో జరిపే సాత్విక బావాబినయంతో రసావిష్కరణ జరుగుతుంది అదే కళకు పరమార్ధం,

వాత్సాయనశర్మ నవ్వాడు

ఔను సుమా' మొన్న ఈ మద్య అండాళ్ శిష్యురాలు ఒకామె రంగప్రవేశం చేసింది ఆమె రామ శబ్దమని ఒకటి అబినయించింది దశరథ వర కుమారుడవైతివి దివ్య కౌశికు యాగము గాచితివి రసికుడ సీతను పెళ్ళాడితివి రవి కులమున బలవంతుడవైతివి అంతట వనవాసము చేసితివి హరిణ మృగమ్మును వెంటాడితివి అల సుగ్రీవున్క కబయ మొసంగితివి హనుమంతునికిని ఆశ్రయమిస్తివి ఇలా సాగుతుంది ఇందులోని ప్రతి బావానికి ఆ నర్తకి అబినయం పడతున్నది హనుమంతుని లంకకు పంపించిన చరణం వచ్చినపు డామె హనుమంతుని అబినయించింది నాకప్పుడనిపించింది నా పై పంచెను తీసి పొడుగుపాటి తోకను పెట్టుకొని రెండు బుగ్గల క్రింద రెండు జామకాయలను పెట్టుకొని పళ్ళను పైకి క్రిందికి ఆడిస్తూ హనుమంతునికిని అబయమొసగితివి హనుమంతునికిని అబయ మొసగితివి అంటూ రంగస్థలం మొత్తం ప్రేక్షకులు బయపడిపోయేలా నేను గెంతాలనిపించింది అది అబినయం కాదని ఆండాళ్ అనగలదా?

బవబూతి నవ్వి పర్వాలేదు వాత్సాయనశర్మా నీవప్పుడే క్రిటిక్ శర్మగా మారిపోతున్నావు అన్నాడు

10

వాత్సాయనశర్మ వెళ్ళిపోయిన తర్వాత బవబూతి ప్రతిబ నాట్యాలయానికి వెళ్ళాడు వెళ్ళేసరికల్లా అక్కడ సుధారాణి శిష్యులకు నాట్యం నేర్పిస్తోంది ఆమె బవబూతిని చూసి చిరునవ్వుతో ఆహ్వానించింది బవబూతి నట్వంగం నిర్వహించి చాపమీద కూర్చున్నాడు కొత్తగా ఒక పాప నాట్యశాస్త్రం నేర్చుకుంటోంది అమెకు సుదారాణి శాస్త్రంలోని మొదటి శ్లోకాలను నేర్పుతున్నది

ప్రణమ్య శిరసాదేవౌ పితామహ మహేశ్వరౌ
నాట్యశాస్త్రం ప్రవక్ష్యామి బ్రహ్మణా యదు దౌహృదమ్

తా సృష్టికర్త యగు పితామహునకును నటరాజగు మహేశ్వరునకు శిరము వంచి నమస్కారము చేసి బ్రహ్మచే చెప్పబడిన ఈ నాట్యశాస్త్రమును చెప్పెదను అని బరతముని మిగిలిన మునులతో చెప్పెను

దేవతానాం శిరస్తస్థ
గరూణా మాస్య సంస్థిత
వక్షస్థశ్చైవ విప్రాణాం
శేషేత్వ నియమో బవేత్

దేవతలకు నమస్కరించునపుడు శిరముపైనను గురువులకు నమస్కరించునపుడు నుదుటి కెదురుగను పూజ్యులైన వారికి నమస్కరించునపుడు వక్షస్థలమున కెదురుగను చేతుల నుంచవలెను మిగిలిన వారికి నమస్కరించవలెనను నియమము లేదు

విష్ణుశక్తి సముత్పన్నే
చిత్ర వర్ణే మహీతలే
అనేక రత్న సంపన్నే
భూమి దేవి నమోస్తుతే


విష్ణుశక్తిచే పుట్టినట్టియు అనేక రంగులు కలిగినట్టియు వివిదములైన రత్నములు కలిగినట్టియు నగు ఓ బూదేవి' నేను నీకు నమస్కరించుచున్నాను


సముద్ర వసనే దేవి
పర్వత స్తన మండలే
నాట్యం కరిష్యే బూదేవి
పాదమాత క్షమస్వమే

అమ్మా! సముద్రమునే వస్త్రముగా దరించి పర్వతములను స్తనములుగా కలిగిన నిన్ను నాట్యముతో బాదించుచున్నందుకు నన్ను క్షమింపుము

కటి కర్ణ సమాయత్ర
కూర్పరాంశ శిరస్తదా
సమున్నత మురశ్చైవ
సౌష్టవం నామ తద్బవేత్

నడుము చెవి సమానముగా నుంచి చేతులు బుజములు తల సమానముగా నుంచి వక్షస్థలమును ముందుకు వచ్చునట్లు పెట్టుట






నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే

మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారి, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది–చూడండెలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు
తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే
సూక్ష్మజీవులు పెరుగుతాయి




కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ
లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన
కలిగించే ఆహారపు తునకల్ని, దంతక్షయాన్ని
కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు
తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన,
తాజా శ్వాస, దాంతోటే దృఢమైన,
ఆరోగ్యమైన పళ్ళూను

భోజనం చేసిన తర్వాత ప్రతిసారి మీ కుటుంబంలో వారంతా
కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి



దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

GK&E B84 55 Tel

ప్రతిభ

సౌష్ఠవము అనబడును

ప్రామేణ కరణే కార్యో
వామో వక్షస్థితః కరః
చరణ శ్చాను గచ్ఛాపి
దక్షిణస్తు బవేత్కరః

నాట్యమును చేయునపుడు చేతులను, వక్షస్థలమునకు ఎదురుగా పాదములను ప్రక్కకు పెట్టి కుడిచేతితోను మరియు కుడి కాలితోను మొదలుపెట్టి నాట్యమును ప్రారంబింపవలెను


ఆ పాప పేరు బేబీ శైలజ ఆమె తల్లి పేరు పద్మావతమ్మ ఆమె నట్వంగం చేసే చోట కూర్చుని కుమార్తె చేసే విన్యాసాన్ని ఆనందంగా తిలకిస్తూంది ఆమె నగరంలోని పెద్ద అధికారి బార్య సామాన్యంగా ఇలాంటి అధికారుల పిల్లలను చేర్చుకోవడం వల్ల ఆ నాట్యశాస్త్రాలు చాల లాభాన్ని పొందుతాయి ఇలా ఆ పిల్లలను చేర్చుకోవటంతో ఆ పిల్లల మిద ప్రేమతో తల్లిదండ్రులు నాట్యశాస్త్రాలకు ఆర్థికంగా సహాయపడటమే కాకుండా, తమ పలుకుబడిని ఉపయోగించి ఆయా నర్తకీమణులకు దేశవిదేశాలలో వివిధ ప్రదర్శనలు నిర్వహించేందుకు సహాయపడతారు అందు కోసం ఆ పాపలు బాగా నర్తించినా, నర్తించక పోయినా వారి అబినయాలు, అవయవాలు ప్రామాణికంగా ఉన్నా లేకపోయినా నాట్యాలయాలలో మాత్రం వారిని తెగ పొగడుతూ వుంటారు సుదారాణి కూడ ఒక చిన్న ప్రశంసా వాక్యాన్ని వదిలింది

ఈ పాపకేమండి' గొప్పగా నాట్యం చేస్తుంది వయస్సు చిన్నదే అయినప్పటికీ ఆమెకు గొప్ప లయజ్ఞానం వుంది ఈ వయస్సులో ఆమె ఎంత విద్య నేర్చుకున్నదన్నది ముఖ్యంకాదు అసలు లయజ్ఞానం ఉన్నదా లేదా అన్నది ముఖ్యం

పద్మావతమ్మ నవ్వి మా పాపకు చక్కగా జయదేవుని అష్టపదులు, క్షేత్రయ్య పదాలు నేర్పించండి రవీంద్రబారతిలో చక్కగా అరంగేట్రమ్ పెట్టిద్దాం అంది

ఈ నాట్య సంస్థలవారు మామూలుగా గుత్తకు మాట్లాడుకుంటారు పదివేలు తీసుకోవడం మూడేళ్ళలో నో నాలుగేళ్ళలో నో మొత్తం కోర్సు నేర్పించడం ఆ తర్వాత వాళ్ళను రంగప్రవేశం చేయించడం ఆనవాయితీ

కొంచెంసేపటికి శిక్షణ ముగిసింది పద్మావతమ్మ, బేబీ శైలజ ఇత్యాదులు వెళ్ళిపోయారు బవభూతి సుదారాణి వైపు చూసి కొంపదీసి ఈ పాపకు నిజంగా మిరు జయదేవుని అష్టపదులు, క్షేత్రయ్య పదాలు నేర్పిస్తారా ఏమిటి?



నేర్పిస్తే ఏం"

అదేమిటి అలా పసిఎల్లలా ప్రశ్నిస్తారు? ఆ పిల్లెంత? ఆమె వయస్సెంత? అబినయమెంత?

ఇవ్వాళే నేర్పించను మొత్తం శిక్షణ పూర్తయ్యేలోగా నేర్పిస్తాను

అప్పుడు మాత్రం ఎలా కుదురుతుంది? ఇదేం యాంత్రికాబినయమా ఏమిటి? ఒక్కొక్క రసాన్ని అబినయించడానికి ఒక్కో వయోపరిమితి వుంటుంది శృంగార రసప్రదానమైన ఆ పదాల్ని అబినయించడానికి కనీసం పదహారు సంవత్సరాల వయస్సైనా కావలసి వుంటుంది బావాల్లో కూడ కొన్ని ముగ్ధలు చూపేవి, కొన్ని ప్రౌడలు చూపేవి ఉంటాయి ఆ వయస్సు వారే ఆయా భావాలను చక్కగా అర్థం చేసుకుని అబినయించగలుగుతారు అంతే కాని ముక్కుపచ్చలారని పసిపిల్లను మొదలే శృంగారాభినయం చేయమనడం సమంజసంకాదు

మేము అవన్నీ ఆలోచించం ఏదో మా కోర్సు ముగిస్తాం అంతవరకే

బవభూతి తమాషాగా నవ్వాడు అందుకే కళ ఇలా ఉన్నది' అని అర్థం ధ్వనించేటట్లు

నేనొక శుబవార్త విన్నాను

ఏమిటది

సుదారాణి విదేశాలకు వెళ్ళి నాట్యప్రదర్శనలు ఇస్తున్నదట గదా

సుదారాణి నవ్వి ఎవరన్నారు '

ఎవరేమిటి? ఊళ్ళో అంతా చెప్పుకుంటున్నారు

అందరూ చెప్పుకునే వరకూ వచ్చిందా? అయినా నేనేం పత్రికా ప్రకటన చెయలేదే?

ఇలాంటి విషయాలు ప్రకటించనక్కరలేదు ముఖం నుండి ముఖానికి చాల త్వరగా ప్రాకి వెళ్తాయి ప్రతిబ వెళ్ళడం లేదా?

లేదు

అదేమిట మి ఇద్దరు కవలఎల్లల వలె వదిలి ఉండరు గద'

కవలలేమిటి? 'జీవాత్మ పరమాత్మలే సమయం వచ్చినపుడు విడివడ్డాయి ఇంతకు నేను వెళ్ళడం కేవలం కళా ప్రదర్శనలు ఇవ్వడమే గాదు విదేశాల్లో మన బరతనాట్యానికి ఆదరణ కల్పించి నాట్య విద్యాలయాన్ని స్థాపించాలన్న సత్సంకల్పంతో

కాని లోకంలో అందరూ అలా అనుకోవడంలేదు మీకు ప్రతిబకు పడడంలేదని మిరు ప్రతిబను వదిలిపెట్టి వేరే స్కూలు పెట్టుకోవాలని అనుకొంటున్నట్లుగా అనుకొంటున్నారు

అనుకోనివ్వండి నకు ప్రతిబకు నష్టంలేదుగా - ప్రతిబను గూర్చి కూడ చాలమంది చాల అనుకున్నారు అలా అని ఆమెలోని కళాతృష్ణ ఆగిపోలేదు అన్నట్లు మికేమైన అర్జంటుగా వెళ్ళాల్సిన పని వుందా కవిగారు?


అలాంటిదేం లేదు ఏమిటి విశేషం?

మిరు బాగా సన్నిహితులయ్యారు కాబట్టి నా మనసులోని మాట మీకు చెప్పుకుంటే నాకు కాస్త వూరట కలుగుతుంది ప్రతిబ జన్మ వృత్తాంతాన్ని మీకు చెప్పాలనుకొంటున్నాను

బవభూతి ఆశ్చర్యపోయాడు తాను వినాలనుకొంటున్నది అదే అనకన్నా ముందే తన మనోశక్తి వల్ల సుదారాణిలో ఈ రకమైన కోరిక కలిగిందా?

సుదారాణి ప్రతిబ కదను చెప్పడం మొదలుపెట్టింది

(ఇంకా ఉంది)



(జీ) వనగానం

పాలడుగు వెంకటేశ్వరరావు

చల్లని ఎల్లని తెమ్మెరలు మెల్లగా కదిలి పోతున్నయ్ వృక్షతతులతో ఎచ్చాపాటి చెబుతూనే ఆకాశంలో నవ్వుతూ పయనిస్తూ వున్న చందమామ వెండి వెలుగుల్లో కొండలూ కోనలూ వాగులూ వంకలూ తరులూ లతలూ లతాంతాలూ స్నానాలు చేస్తూ మౌనగీతాలు ఆలపించటంలో లీనమయి వున్నయ్ పరవశించి పోతూ వున్నయ్ అనుభూతి పరంపరల్లో

ఎత్తుగా ఎదిగి ఆకాశాన్ని ముద్దు పెట్టుకొనటాన్కి ఆరాటపడుతున్న మదగజంలాటి ఆశైల శిఖరాగ్రాన ఒక చిన్న బొరియ వుంది ఆ కన్నం దగ్గర కాపు వేసి ఏకాగ్ర చిత్తంతో చూపులు నిగిడ్చి మెడ రిక్కించి చాలా సేపట్నుంచి వేచివుంది ఒక తొండ ఆ కలుగులో - మట్టిని తొలుస్తూ గుజ గుజ లాడుతూ వేషాలు వేస్తూవున్న ఒక మట్టి పురుగుకి ఆ సంగతి తెలియదు

ఒక చిన్న మబ్బు తునక ఎట్నుంచో గాలికి కొట్టుకుని వచ్చి చంద్రుడ్ని కప్పివేయగా- ఆ ప్రదేశాన నీడలు అలముకున్నయ్ ఆ నీడల తెరలు కలుగు లోపలికి చొరబడ్డాయ్ ఎమిటి విచిత్రం! - అనుకుంటూ బొక్కలో నుండి బయటికి వచ్చి బొరవిరుచుకుని నిలబడి ఆకాశంలోకి తేరిపార చూడబోయింది- పురుగు

చందమామకి అడ్డు తొలగింది ఆ నల్ల మబ్బు తునక ప్రక్కకి జరిగి పోయింది వెన్నెల వాన తిరిగి కురవసాగింది పచ్చ వెలుగు ఆ ప్రదేశాన్ని ప్రకాశవంతం చేసింది మళ్ళీ

అకస్మాత్తుగా దౌర్జన్యం తొంగి చూసింది ఆ నీరవ నిశీధి సమయాన ప్రశాంతతని స్వల్పంగా భంగపరుస్తూ కండ బట్టిన మట్టి పురుగు కాళ్ళు గిజగిజ లాడాయ్

అవకాశం కోసం ఎదురు చూస్తూవున్న తొండ చడీ చప్పుడూ లేకుండా లాఘవంగా లంఘించి పురుగుని పట్టుకుని- గిజగిజ లాడుతూవున్న ఆ పురుగు అసలు ఎం జరుగుతూవుందో గ్రహించేలోగానే- నోట్లో వేసుకుని చప్పరించింది తృప్తిగా తోకని ఎగరేసింది హాయిగా దవడ ఆడించి తలని పైకీ క్రిందికి వూగించింది

ఆ తొండకి అల్లంత దూరంలో పొదమాటున పొంచివున్న అడవి ఎల్లి ఎర్రటి గోళాల్లాంటి కళ్ళతో- జరుగుతూ వున్న సంగతిని నిశితంగా పరికిస్తూ వుండింది ఆ క్షణాన దాని బుర్రలో మెరుపు మెరిసింది వెంటనే అది ఆ తొండ మీదికి లంఘించింది గిలగిలలాడుతున్న ఆ తొండ- క్షణాలలోనే అడివి పిల్లికి ఆహార మయింది ఆ క్షణాన

దూరాన్న కొండ లోయల్లోంచి దట్టమైన అడవి వృక్షతతుల నుంచి భయంకరమయిన చప్పుళ్ళు వినవచ్చాయ్ ఆ దిక్కుగా చెవులు రిక్కించి కళ్ళు నిగిడించి చూపులు సారించింది అడవి ఎల్లి కన్నెపట్లోనే ఆ చప్పుళ్ళును కొండలు మ్రింగి వేయగా- నీరవ నిశ్శబ్దం ఆ ప్రాంతంలో రాజ్యం చేసింది మరలా

అమాయకంగా వెన్నెల్లో ఆడుకుంటూ గడ్డిపరకలు గిరుకుంటూ వున్న చూడి లేడిని నాలుగు రేచులు చుట్టుముట్టాయి క్షణాలలోనే గడ్డిపరకలు రక్తసిక్త మయ్యాయ్ గిలగిలలాడి నిర్జీవి అయిన లేడి రక్తంతో రేచుల మూతులు ఎర్రగా అయినయ్ విందులు గుడిచి

అదంతా చిత్రంగా అన్పించి - తగుదునమ్మా అంటూ ఆ మధ్యకి దూకి ఒక కండని అందిపుచ్చుకో బోయింది వుషారుగా అడివి ఎల్లి కోపంతో బుసలు కొట్టూ వున్న ఒక కుర్రరేచు- ఆటకాయి తనంగా ఆ ఎల్లి మీదకి లంఘించి బలంగా దాని మెడమీద కొరుకు కొరికి రక్తం పీల్చింది


మివ్ మివ్ అని గిలగిలలాడుతూ విగతజీవి అయింది అడివి ఎల్లి రక్తం రుచి నరనరాల్లో ఉత్సాహాన్ని రేకెత్తించగా- తోకలు ఎత్తి మోరలు సాచి- శవాల చుట్టూ అడుగులు వేస్తూ నృత్యం చెయ్యసాగాయి రేచులు

ఆ ప్రక్కనే -

ఎత్తుగా ఎదిగిన చెట్టు కొమ్మ నాశ్రయించి ఆకుల గుబురుల్లో దాగి ఇదంతా గమనిస్తూ వున్నాడు ఒక సిపాయి అతని వడిలో గన్ వుంది అతని యూనిఫాం చిరిగి పేలికలుగా అయివుంది అతని కళ్ళు లోతుకు పోయి వున్నాయి అతనిక ఆహారం అంది నాలుగు దినాలయింది అతని గొంతు దాహంతో ఎండి పోయి వుంది అతని వద్ద గన్ తప్ప మరేమి లేదు

నిశితమయిన దృక్కులతో అతను ఆ ప్రదేశాన్ని గాలిస్తున్నాడు అతను ఆరడుగుల పొడగరి ఆజానుబాహువు ఆహారం లేకపోవటం వలన అతని మొహం ఎక్కి పోయి వుంది నిద్ర లేకపోవటం వలన అతని కళ్ళు ఎర్రగా జ్యోతుల్లాగా వెలుగుతున్నాయ్ అతని కడుపు వెన్నుపూసకు అతుక్కుపోయి వుంది అతని చంపలు లోపలికి తోసుకు పోయి వున్నాయ్

నాలుగు రోజుల క్రిందటే - ఒక నిశిరాత్రి అక్కడికి ఒక పర్లాంగు దూరంలో- కొండ అంచున- భయంకర పోరాటం జరిగింది శత్రువు దాటికి అతని పటాలంతో చాలా మంది చనిపోగా- మిగిలిన కొందరు పారిపోగా- చాలాసేపు ఒంటిచేతో



పోరాడి- తను శత్రు సేనల మధ్యన వున్నానని గ్రహించినవాడయి- అదృష్టవశాత్తూ శత్రు సైనికుల బారి నుండి ఎలాగో తప్పించుకుని- అతను ఆ చెట్టు కొమ్మల మీద ఆకుల సందుల్లో దాగుకున్నాడు ప్రమాదాన్నుంచి తప్పించుకున్నాడు

అతనెవరో గ్రహించి నట్లున్నారు శత్రు సైనికులు! అతన్ని పట్టుకొనటాన్కి విశ్వ ప్రయత్నం చేశారు ఈ నాలుగు రోజులూ- ఆ శత్రు సైనికులు ఆ

(జీ)వనగానం

ప్రాంతమంతటా- పట్టుదలతో- అడుగడుగూ గాలించటం అతనూ గమనించాడు ఆ సాయింత్రం చీకటపడేవరకూ సైనికుల పాద షట్టనలు ఆ ప్రాంతాన్ని దద్దరిల్ల జేస్తూనే వున్నయ్! వారి మాటలు అతనికి వినిఎస్తూనే వున్నయ్

చీకట పడిన తర్వాత- సాయం సంధ్యా సమయాన

విచిత్ర మయిన విదంగా-సైనికుల చలనం దూరమయింది ఆ ప్రాంతాన్ని నీరవ నిశ్శబ్దం ఆవరించింది క్రమ్ముకుని వచ్చిన చీకట్లని ఆ తర్వాత బలంగా వ్యాపించిన వెండి వెన్నెల వెలుగులు పారద్రోలాయ్

అదపాదడపా తుపాకుల ప్రేలుళ్ళ మోతలక దూరాన్నున్న కొండలోయలు ప్రతిధ్వనిస్తూ- తిరిగి ప్రశాంతతకి ఆహ్వానం పలుకుతూ-క్రూర మృగ గర్జనల షట్టనల క్కూడా అవకాశం కల్పిస్తూ ఒక విచిత్ర పరిస్థితిని వెల్లడి చేస్తుండగా- అప్పుడు-

రక్తం రుచికి -ఉత్సాహం పురకలు వేస శివ మెత్తి గంతులు వేస్తూ కరాళ నృత్యంలో మునిగి వున్న ఆ రేచుల్ని-వాటి చెయిదాల్ని గమనించి కసిగా అప్రయత్నంగానే అతని చేయి గన్ మీదక పోయింది వాస్తవ పరిస్థితి విస్మరింపబడి

డాం! డాం!డాం దిక్కులు దద్దరిల్లేటట్లుగా అతని చేతిలోన వుండిన ఆ గన్ పేలింది ఎ ఒక్క తూటా కూడా గురి తప్పలేదు

రేచులు కోరలు వెళ్ళబెట్ట నేల కొరిగాయ్

మరు నిముషాన-

అతని వెనుక నుంచి తుపాకులు ప్రేలాయ్! అడవి అదిరిపోయి గిజగిజ లాడింది దెబ్బ తగిలిన ఎట్టలాగా - అతను నేల మీద పడి పోయి గిలగిల లాడాడు దబదబమని సైనికుల బూట్లచప్పుళ్ళు అతన్ని సమీపించాయ్

ప్లాష్ లైట్లు వెలిగాయ్! ఆరిపోతూ మళ్ళీ వెలుగుతూ గాలింపు కొనసాగించాయ్ అతన్ని చుట్టుముట్టిన సైనికులు అతన్ని గుర్తించారు మరుక్షణం!

ఆ సాయంత్రమే -శత్రు సైనికుల్ని ఆ ప్రాంతాన్నించి పారద్రోలి- తప్పిపోయిన తమ కాప్టెన్ కోసం గాలిస్తున్న సైనికులు -అకస్మాత్తుగా వినవచ్చిన అతని తుపాకీ ప్రేలుడుక - కంగారుపడి అతన్ని శత్రుసైనికుని గా భ్రమించి -అతని పైన కాల్పులు జరిపారు! ఆ కాల్పులకి చెట్టు మించి ఎట్టలాగ రాలి పడిన కాప్టెన్ భుజానికి తూటాలు తగిలాయ్ ఎర్రగా రక్తం స్రవించింది అతను గిలగిలలాడాడు- అంతకుముందు ఆ ప్రదేశంలోనే-అదే అవస్థలో గిలగిలలాడిన మట్టిపురుగులాగా తొండలాగా అడివి పిల్లిలాగా లేడిలాగా రేచుకుక్కల్లాగా-గాయపడి అవసాన దశలో వున్న ప్రతి ఒక్క జీవిలాగా తమ కాప్టెన్‌ని సైనికులు భుజాల మీద మోసుకుంటూ-- దబ్బు దబ్బుమని అడుగులు వేస్తూ తమ స్థావరాన్కి తీసుకుపోగా- మరు నిముషాన- వన జీవన పునరుజ్జీవన సూచకంగా- అంత వరకూ అక్కడ జరిగిన బీభత్సానికి గజగజలాడిన ఆ బేల వనజాలాన్ని ఓదార్చటానికా అన్నట్లుగా చల్లని ఎల్ల తెమ్మెరలూ చందమామ సుతారపు వెండి వెలుగులూ ప్రశాంత నీరవ నిశ్శబ్దమూ ఆ ప్రాంతానికి తరలి వచ్చాయ్ □

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గతసంచిక తరువాయి)

"పిన్నీ పిన్నీ ఏమన్నాడు బాబాయ్ ఇటు చూడు మాతో చెప్పు ఎవరికి చెప్పంగా అన్నది రాణి సరోజ ముఖాన కప్పుకున్న చేతులు తీయడానికి ప్రయత్నిస్తూ

పిన్ని సమాధానం చెప్పలేదు కళ్ళు తెరచి శూన్యంలోకి చూస్తోంది ఆలోచిస్తోంది సరోజ

అక్కయ్య బిడ్డల కోసం ఇక్కడికి వచ్చాను ఇలా రావడమే పొరపాటన్నమాట ఇటువంటి నీచులు లోకంలో వుంటారని తెలుసుకోవడం ఇదే మొదటిసారి మరి కొద్ది రోజులుంటే ఈ వెధవ ఏ అఘాయిత్యానికైనా పాల్పడవచ్చు వెంటనే వెళ్ళి పోవాలి అయినా నేనే గనుక కాలేజి చదువు కంటిన్యూ చేసివుంటే ఇక్కడకు రావలసిన అగత్యం వుండేది కాదు కదా డబ్బు లేదు చదువు లేదు చదువుకుందామనే ఆసక్తి కూడా నశించి పోతోంది ఆశలు కోర్కెలు అన్నీ చచ్చిపోతున్నాయి ఇంటికి తిరిగి వెళ్ళిన తర్వాత మాత్రం ఎంత కాలం అట్టిపెడతారు ఎవరో ఒకరికి ముడిపెట్టేస్తారు ఏదో విధంగా నా భారం వదిలించుకుంటారు అక్కయ్య శాంతమూర్తి నాకు తొందరపాటు వున్నదని పనికిరాదని హెచ్చరించేది అలాంటిది తల్లి లాంటిది కనుమరుగై వెళ్ళిపోయింది దూరంగా వెళ్ళిపోయింది ఈ పిల్లలు అవును నాకు కూడా పెళ్ళయితే పిల్లలు పుడతారు పేదరికంలో బాధలు కష్టాలు తప్పవు, పెళ్ళి చేసుకోకనూ తప్పదు ఆ తర్వాత ఎదురయ్యే కష్టాలు అనుభవించక తప్పదు సరోజ పెద్దగా ఏడుస్తూ అక్కా రమూ రాణి అంటూ మళ్ళీ వాళ్ళను దగ్గరకు తీసుకుని హత్తుకుంది ఈసారి పిల్లలిద్దరూ కూడా పిన్నీ అంటూ ఏడుపు ప్రారంభించారు కారణమేమిటో పాపం ఆ పసివాళ్ళకేం తెలుసు ఊహతెలీదు పిన్ని ఏడుస్తుంటే వాళ్ళు కూడా ఏడుస్తున్నారు

కొంతసేపు గడిచింది

రము రాణిలను ఓదార్చింది సరోజ ఆడుకునేందుకు వెళ్ళమంది తాను కూర్చున్న చోటనే నేలమీద పడుకుంది కళ్ళు బరువెక్కి మూతలు పడుతున్నాయి తలపోటుగా వుంది రాణి తలగడ తెచ్చి పిన్ని తల క్రింద పెట్టింది సరోజ కళ్ళు మూసుకుంది నిద్ర రాలేదు అయినా మగతగా వుంది అలా ఓ అరగంట గడిచింది రాణి మళ్ళీ వచ్చి పిన్ని చెంపలు నుదురు చేతులు పట్టుకుని పిన్నీ కాలిపోతోంది అంది ఆదుర్దాగా

అమ్మా రాణి! ఆ తువ్వాలిటివ్వు తలకు కట్టుకుంటాను తల పగిలిపోతోంది సరోజ మూలుగుతూ అంది

తువ్వాలెందుకు లేవే డబ్బులిస్తే బిళ్ళలట్టుకొస్తానుగా ఇలా అని రాణి కాసేపు ఆగి మళ్ళీ అడిగింది పిన్నీ నిన్ను కొట్టాడా బాబాయ్ నాతో చెప్పు ఊఁ చెప్పు నాన్నొచ్చాక చెప్పి గుద్దుల బెల్లం పెట్టిస్తా

అబ్బ, నువ్వూరుకోవే ఏమీ లేదు ముందా తువ్వాలిటివ్వమన్నానా ఈసారి గట్టిగా చెప్పింది రాణి లేచి తువ్వాలు తెచ్చి ఇచ్చింది

చీకటిపడింది

రము రాణి నాన్న కోసం ఎదురు చూస్తూ వాకిట్లో అరుగుమీద కూర్చున్నారు గదిలో సరోజ పడుకుంది జ్వరంతో బాధపడుతోంది ఏమేమో ఆలోచిస్తూ తనలో తానే కుమిలి పోతోంది కన్నీళ్ళు సంతత ధారగా వస్తున్నాయి జ్వరం తగ్గినా తగ్గక పోయినా మరునాటి ఉదయమే వెళ్ళిపోవాలని నిశ్చయించుకుంది

ఉస్సురనుకుంటూ ముత్యాలరావు వచ్చాడు పిల్లలిద్దరూ కిమ్మనకుండా ప్రక్కకు తప్పుకున్నారు గదిలో నేలమీద పడుకుని వున్న సరోజను చూచాడు ముత్యాలరావు

అమ్మా! సరోజా ఏవిఁటి ఏమైంది అలా కిందపడుకున్నావేఁ చాపయినా వేసుకోపోయావా ఇలా ఒకేసారి ప్రశ్నలు వేశాడు

రమూ ఆసేయ్ రాణి పిన్నికిలా వుంటే మీరు బయట ఆటలాడు తున్నారా మందలించబోయాడు పిల్లల్ని

లేదు నాన్నా నీ కోసమే చూస్తున్నాము రాణి వెంటనే చెప్పింది

పిన్నికి జ్వరం వచ్చింది ఒళ్ళు కాలిపోతోంది తలపోటని చెప్పి మధ్యాహ్నం నుంచి పడుకునే వుంది రము పరిస్థితి వివరించాడు

వాడేడి వేణుగాడు వెధవకు పెత్తనాలు జాస్తి అయినాయి ఇలా అయితే చదువు అబ్బినట్లే

మరే మరే ఎవరిదో రేడియోట తెచ్చాడు నాన్నా మరేమో అంటూ పిన్ని వైపు చూచి మళ్ళా నాన్న వైపు తిరిగి అది ఇచ్చి రావడానికే కామోసు వెళ్ళాడు ఇంకా రాలేదు అని రాణి సత్తినత్తిగా భయంగా చెప్పింది

జరిగిన కథ–8 సుబ్బారావు సుబ్బమ్మ గారి కుమార్తెలు శాంత సరోజ వీరు కాక వారికి ఎదిగిన ఇద్దరు మగ సంతానం ఉన్నారు కానీ వారు తల్లిదండ్రులకు ఏవిధమైనట్టి డబ్బు సహాయం చేయరు పెద్ద కూతురు శాంతను పురిటికి విజయవాడ తీసుకువస్తారు సుబ్బారావుగారు ఆయనకి ప్రయాణంలో శ్యామసుందరరావు పరిచయం అవుతాడు శ్యామం సుబ్బారావు ఇంటికి ఒకసారి వచ్చి వెడతాడు తన స్నేహితురాలు శోభతో కూడా సరోజ శ్యామసుందరరావు ఇంటికి వెళ్తుంది శాంత మగబిడ్డను ప్రసవించి చనిపోతుంది శాంత భర్త ముత్యాలరావు తన ముగ్గురి పిల్లల్ని సరోజని తన ఊరికి తీసుకు వెళతాడు సరోజ అక్క చనిపోయిన సంగతి శ్యామంకు చెపుతుంది శోభ శోభ శ్యామ్‌ను ప్రేమిస్తుంది శ్యామ్ కూడా తనకి శోభంటే ఇష్టమని ఆమెతో చెపుతాడు ముత్యాలరావు తమ్ముడు వేణు సరోజని బలవంతం చేయపోయాడు కానీ పిల్లలు రము రాణి రావడంతో ఆమెకు గండం గడిచింది

ఎద్చినట్టే వుంది పీడికితోడు రేడియో కూడానా అది సరేగాని ఇంతకీ వంట చేశారా?

లేదు రఘు సమాదానం.

ముత్యాలరావు ఒక్క నిట్టూర్పు విడిచాడు

సరోజా తలనొప్పి జ్వరం అంతేనా ? అని ముత్యాలరావు బయటకు వెళ్ళి పది నిమిషాల్లో తిరిగి వచ్చాడు

ఎన్నికి ఈ టాబ్లెట్ ఇవ్వు , అని రాణి చేతికిచ్చాడు

ఆ టాబ్లెట్ వేసుకుని సరోజ మళ్ళీ పడుకుంది

ముత్యాలరావు పెరటిలోకి వెళ్ళి నూతి పళ్ళెం మీద నిలబడి నాలుగు బక్కెట్ల నీళ్ళు తలమీద పోసుకున్నాడు బొగ్గుల పొయ్యిమీద వంట ప్రారంబించాడు కత్తిపీట ముందు కూర్చుని మిరపకాయలు తరుగుతోంటే ఓ రెండు మిరపగింజలు చింది కంటిలో పడ్డాయి కన్నీళ్ళు బటబటరాలాయి

అమ్మకి కూడా ఇలానే కన్నీళ్ళొచ్చేవి అప్పుడు మనం అల్లరి చేయకపోయినా కేకలేసేది కదురా రఘూ రాణి యదాలాపంగా వ్యాఖ్యానించింది

ఏఁ తిక్క తిక్కగా వుందా లేవండిక్కడ నుంచి రాణి నువ్వు ఎన్ని దగ్గర కెళ్ళి కూర్చో గద్దించాడు తండ్రి రాణి వెళ్ళిపోయింది

ఇంతలో వేణు వచ్చాడు రుసబుస మంటున్నాడు చెప్పులు విడిచి చరచర పెరట్లోకి వెళ్ళాడు వంటింటిలో అన్నగార్ని చూచి ఒకక్షణం సేపు చూపులు నిలిపి ఆగకుండా వెళ్ళి పోయాడు నూతి దగ్గర కాళ్ళు చేతులు ముఖం కడుక్కుని వచ్చాడు

ఏరా ఎక్కడి కెళ్ళావు ఇల్లు వాకిలి పట్టదా ఇంటి పరిస్థితి తెలియదా అన్నగారు నిగ్గదీశాడు తమ్ముడు విసురుగా సమాదానం చెప్పాడు

ఏఁ ఏమైందని ఇంటి పరిస్థితి నీకెంత తెలుసో నాకూ అంతే తెలుసు అయినా అన్నీ చూచుకుంటోంది నీవేకదా మద్య నాకు దేనికి

అయితే నీకేమి పట్టదన్నమాట

నిన్నెందుకంటాను అంటూ గది వైపు చూచాడు వేణు ఈసారి ముత్యాలరావుకి నిజంగానే కోపం వచ్చింది

బుద్ధి జ్ఞానం లేకుండా మాట్లాడకు సరోజ జ్వరంతో మూలుగుతూ పడుకుంది నేనిక్కడ వంట మొదలెట్టాను తెలిసిందా ఏ విషయమైనా పూర్తిగా తెలిసి మాట్లాడాలి అవాకులు చవాకులు పేలి నాకు అప్రతిష్ట తేకు

ఎవిఁటి రాద్ధాంతం చేస్తావు నీతో వాదన అనవసరం ఏమైనా చేసుకోండి బయటకు పోతున్నాను

అంతేనన్నమాట పరిస్థితి చూస్తూ కూడా వెళ్ళిపోతావన్నమాట సరే వెళ్ళు అన్నగారు ఎంతో బాదతో అన్నాడు వేణు వెళ్ళడానికి ఉపక్రమించాడు

పోరా పో అసలీ ఇంట్లోంచే వెళ్ళిపో పీడ విరగడవుతుంది ఆవేశం

అంటే నీ ఉద్దేశం అంట్లగిన్నెలు తోమిపెట్ట మంటావా ఏమిటి అందుకు వేరే వాళ్ళున్నారు


ఏరా తిక్క తిక్కగా వుందా అప్పుడే ప్రయోజకుడి నయాననుకుంటున్నావేమిటి ఒళ్ళు దగ్గర పెట్టుకు మాట్లాడు


నా ప్రయోజకత్వ మేముందిలే అయినవాళ్ళని కానివాళ్ళని తీసుకొచ్చి మేపుతోంది చాలక నామీద విరుచుకు పడతావేఁ అప్పులపాలైతే నేనా బాద్యత

ఏమిటిరా నువు వాగుతోంది బుర్ర పని చేస్తోందా లేదా?

నా బుర్రకేఁ సరిగ్గానే పని చేస్తోంది పేనుకు పెత్తనమిస్తే ఇలాగే వుంటుంది మరి

ఎవర్నిరా నువ్వనేది నన్నేనా?





పట్టలేక అరుస్తూ అన్నాడు అన్నగారు

సరే పోతాను నీకంత బాధగా వుంటే వెళ్ళిపోతాను అయిన వాళ్ళెప్పుడూ చేదే !

ఏమన్నావు రాస్కెల్ పళ్ళు రాలగొడతాను ఒళ్ళు దగ్గరుంచుకు మాట్లాడు

నేను కాదు ఆ పని చేయవలసింది నువ్వే

ముత్యాలరావు ఉగ్రుడై లేచి తమ్ముడిని సమీపించి చేయెత్తబోయాడు

నాన్నా నాన్నా అంటూ రఘు ఇద్దరి మధ్యకు వచ్చి నిలబడ్డాడు కొడుకుని ప్రక్కకు నెట్టేశాడు తండ్రి సరోజ దగ్గర కూర్చున్న రాణి పెద్దగా ఏడుపు ప్రారంభించింది

బావా! అంటూ పెద్దగా కేక వేసింది సరోజ వంట ఇంట్లో నుంచి ముత్యాలరావు ఇవతలకు వచ్చాడు

బావా నేనంతా వింటూనే వున్నాను ఇలా జరుగుతుందని నాకు తెలుసు నువ్వు రాగానే చెబుదామనుకున్నాను

ఏమని?

ఏమీ లేదు నేను వెళ్ళిపోవడానికి నిశ్చయించుకున్నాను రేపు ప్రొద్దుటే నన్ను రైలెక్కించి పంపేసెయ్ సరోజ కళ్ళల్లో మళ్ళీ నీళ్ళు నిండాయి

సరోజా వాడి బుద్ధిలేని మాటలు పట్టించుకోకు జ్వరం తగ్గనీ ప్రశాంతంగా ఆలోచించుకోవచ్చు

వద్దు బావా వద్దు నేనిక్కడ వుండను నా మాట విను నీకు పుణ్యముంటుంది నేను వెళ్ళిపోతాను ఏమీ అనుకోవద్దు

నామాట వినవా పోనీ రెండు రోజులైనా ఆగు

ఊహుఁ వెళ్ళిపోవలసిందే

ఇంతలో ఉయ్యాలలో నిద్రపోతున్న బాబు ఈ గందరగోళానికి మళ్ళీ లేచాడు ఏడుపు లంకించుకున్నాడు సరోజ మూలుగుతూనే లేచింది రఘు ఉయ్యాల దగ్గర కెళ్ళి ఊపడం ప్రారంభించాడు అయినా వాడు ఏడుపు మానలేదు ముత్యాలరావు వెళ్ళి కొడుకును ఎత్తుకున్నాడు వాడు ఏడుపు మరీ ఎక్కువ చేశాడు

రాణి పాల సీసా తెచ్చింది

రఘూ బాబిగాడిని ఇలా తీసుకురా! అంది సరోజ ముత్యాలరావు బాబును తీసకెళ్ళి సరోజ చేతికి అందించాడు పాలసీసా తీసుకుని పాలు పట్టింది

ముత్యాలరావు దీర్ఘమైన నిట్టూర్పు విడిచి పరిస్థితి చేయిదాటి పోయిందనుకున్నాడు తల్లికి టెలిగ్రాం ఇచ్చి పిలిపించి బాబుని ఎల్లుల్లి మరునాడే వాళ్ళ ఊరు పంపి వేయాలన్న నిర్ణయానికి వచ్చాడు

* * * *

తెల్లవారింది

సరోజకు జ్వరం కొద్దిగా తగ్గింది మెల్లగా లేచి బట్టలు పెట్టిలో సర్దుకుంది బావగారు కూడా ఏమీ మాట్లాడలేదు మళ్ళీ ఓ పది రూపాయలు ముష్టెత్తడానికి వెళ్ళి ఓ అరగంటలో తిరిగి వచ్చాడు

ఎన్ని బయలుదేరబోతోంటే రఘు రాణి ఆమె కాళ్ళను చుట్టేసుకున్నారు బుగ్గలు నిమిరి ముద్దులు పెట్టుకుంది ఉయ్యాలలో కేరింతలు కొడుతున్న బాబుని సమీపించి బుగ్గలు చేతులు పాదాలు నిమిరి ముద్దులు పెట్టుకుంది జాలువారిన కన్నీళ్ళతో పాప బుగ్గలు తడిచాయి ఇక ఆ కుటుంబంతో రుణం తీరిపోయిందని భావించింది కళ్ళు గట్టిగా మూసుకుని బాబును వదలి ఇవతలకు వచ్చింది అక్కయ్యను తలుచుకుంది దుఃఖం మళ్ళీ పెల్లుబికింది దిగమ్రింగడానికి ప్రయత్నించింది ఆగలేదు బావురుమంది


ముత్యాలరావు కూడా నిట్టూర్చాడు పరిస్థితి అటువంటిది


అక్కడకు రైలుస్టేషన్ దగ్గరే సరోజ గుమ్మం దాటింది నాలుగు అడుగుల ముందు బావగారు నడుస్తున్నాడు వెను తిరిగి చూచింది సరోజ రఘు రాణిల వదనాల్లో అక్కయ్య ప్రసన్న వదనం ప్రతిఫలించింది దిక్కులేని ఈ పసివాళ్ళకు ఆ భగవంతుడే దిక్కు అనుకుంది మనసులో పొంగు కొస్తున్న కన్నీళ్ళను ఆపుకోడానికి గట్టిగా కళ్ళు మూసుకుంది అయినా అశ్రుధారలు ఆగనే లేదు తలవంచి వెళ్ళిపోయింది హృదయం భారంతో నిట్టూర్చినా కాళ్ళు మాత్రం ఆమెను ముందుకు నెట్టుకుపోయాయి టా టా లు చెప్పడం తెలియని రఘు రాణి దిగాలుపడి అరుగుమీదనే నిలుచుండి పోయారు

7

కొన్ని కుటుంబాలలో ఊహించలేనటువంటి ఆకస్మిక పరిణామాలు వస్తుంటాయి ఇలాంటివి సాధారణంగా పేద కుటుంబాలలోనే కనిపిస్తుంటుంది కారణాలు అంతగా ఊహించరు కాని బాహిరమైన కారణాలు ఎలా కనిపించినా అంతర్వాహినిగా ప్రతి మార్పునకు పరిణామానికి వెనుక ఒకే ఒక కారణం వుంది అదే ఆర్థిక పరిస్థితి

సుబ్బారావు గారికి మనోవ్యధ మిక్కుటమైంది వ్యాధిగా పరిణమించింది కొడుకుల వ్యవహారం అలా వుంచినా చిన్నకూతురు వివాహం ఒక పెద్ద సమస్యగా తలెత్తింది ఈ ఒక్క సమస్యను ఏదో విధంగా పరిష్కరించగలిగితే





ఇక చిక్కులేవీ వుండవనుకున్నారు

వేణుపై ఆశలు వదులుకున్నారు ఏదైనా పరాయి సంబంధం చూడాలన్న నిర్ధారణకు వచ్చారు కాని సరోజ పెళ్ళి వ్యవహారం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో!?

అమ్మాయ్ సరోజా! సుబ్బారావుగారు పిలిచారు

వస్తున్నా నాన్నా అంటూ తిరుగలి ముందు నుంచి లేచి వెళ్ళింది కూతురు

మీ అమ్మ ఏం చేస్తోందిట ?

బట్టలు ఆరవేస్తోంది

ఏమిటో లే అర్థం లేని ఆలోచనలు ప్రయోజనం లేని పనులు అంతా అయోమయంగా వుంది స్వగతం మొదలెట్టారు సుబ్బారావుగారు

అమ్మనడిగా రెందుకు? కూతురు ప్రశ్న

ఏమీ లేదులే నా బుర్ర సరిగా పని చేయక ఏదో యధాలాపంగా అడిగాను అని మళ్ళీ ఆలోచన ప్రారంభించారు

ఆరి భగవంతుడా నన్నేం చేయమంటావో చెప్పు దిక్కులేని వారికి దేవుడే దిక్కు అంటారు ఏదీ ఇప్పుడా దేవుడైనా దిక్కు చూపడే (ఏ దిక్కు వున్నా కలవారికే నాలుగు డబ్బులు సంపాదించుకునే దిక్కు వెదుక్కుంటారు కాని లేనివారికి అన్నిదిక్కులూ ఒకటే

ఈ సుబ్బారావు కష్ట కాలంలో వున్నాడని ఒక్క బంధువైనా వచ్చి మొహం చూపాడా నేను బ్రతికున్న రోజుల్లో ఎక్కడ లేని బంధువులు చుట్టరికాలు కల్పించుకుని మరి నా చుట్టూ తిరిగేవారు కాని ఇప్పుడేరి అవును మరి సుబ్బారావు ఇప్పుడు బ్రతికున్నా చచ్చినవాడిగానే జమ! సాటి కులస్థుడు కదా అన్న అభిమానం సహజంగా వుంటుందంటారు ఏది మరి ఇప్పుడది కనబడదే (ఎవరు ఏ కులమైనా సిరిగలవారు సిరిగలవాడే లేనివారు లేనివాడే ఒక కులంలోని ధనవంతుడు తన కులంలోని పేదవాడిని ఎంత హీనంగా చూస్తాడో నాకు తెలియక పోదు అన్నికులాలలోని పరిస్థితి ఇంతే ఇంతకూ నేనేమిటి చేయడం ? నా పిల్ల పెళ్ళికి ఏ బంధువైనా కొద్దిగా నైనా సహాయం చేస్తాడా ? నా సొమ్ము తిని నా సహాయం పొంది బాగుపడిన వాళ్ళలో ఒక్కడైనా ఇదిగో సుబ్బారావు ఈ వెయ్యి రూపాయిలు సర్దగలను అని ముందుకు వచ్చే వాడెవడైనా వున్నాడా అని ? ఎవ్వడూ లేడు ఉచిత సలహాలు మాత్రం చెబుతారు అసలు నేనెందుకిలా అనుకోడం ప్రయోజనం ఏముంది అలాంటప్పుడు కులాభిమానం గురించి ఆలోచనదేనికి

ఇంతలో పోస్ట్ అన్న కేక వినిపించడంతో ఆలోచనలకు బ్రేకు పడింది ఉత్తరం అందుకుని చదవడం ప్రారంభించారు

మహారాజశ్రీ పూజ్యులైన నాన్నగారికి నమస్కృతులు –

ఇక్కడ అంతా క్షేమం అక్కడ మీ క్షేమసమాచారాలు తెలుపగోరుతాను ఇంతకూ అసలు విషయం మీరు పైకం పంపమని వ్రాశారు ఇక్కడ మా పరిస్థితి గడ్డుగా వుంది ఇకపోతే చెల్లాయి వివాహం గురించి వ్రాశారు దాని వివాహానికయ్యే ఖర్చులో కొంతయినా భరించగల శక్తి నాకు లేదు దాని పెళ్ళి విషయంలో నాకు బాధ్యత లేదా అని కూడా అన్నారు బాధ్యత లేదని నేను మాత్రం ఎలా అనగలను ఎక్కడైనా సంబంధం చూడండి పెళ్ళినాటికి అప్పు చేసి అయినా వంద రూపాయలు తప్పకుండా సర్దగలను అప్పు దొరక్కపోతే నా భార్య నగ అయినా తాకట్టు పెట్టడానికి సిద్ధమే

ఆ ఉత్తరంలో ఇలాగే ఎన్నో ఊకదంపుడు వాక్యాలు వున్నాయి కాని సుబ్బారావుగారు ఇక చదవలేకపోయారు కడుపులో అగ్నిజ్వాలలు రగులు కుంటున్నంత కోపం వచ్చింది కాని సహజమైన ఓర్మి ఆ జ్వాలలను అణచి వేసింది అయినా ఆ ఓర్పు నిట్టూర్పుగా మారి కళ్ళు చెమ్మగిల్లాయి ఇంతకూ ఆ ఉత్తరం వ్రాసినది ఎవరో కాదు జ్యేష్ఠపుత్రుడే రెండు చేతులా ఆర్జిస్తున్న మహానుభావుడు సరోజ ముందు గదిలోకి వచ్చింది

నాన్నా అలా వున్నారే (ఏమిటది చేతిలో ఉత్తరమేనా అంటూ ఆ ఉత్తరం తీసుకుని లోలోపల చదువుతూ మెల్లగా అడుగులు వేస్తూ తల్లి దగ్గరికి వెళ్ళింది ఆ ఉత్తరాన్ని తల్లి చేతికిచ్చింది

నట్టింట

— సోమసుందర్

మన కరాలు పెనవేసి సాగితే
మన గళాలు శ్రుతి చేసి పాడితే
మన చరణాలను ఒకే అంగగా
అంగారాలను అధః కరిస్తూ –
జీవ వాహినిగ ముందు కురుకుతూ
పెను చీకటులను పోరి కూల్చుతూ
మన కరాలు పెన వేసి సాగితే
మన గళాలు శ్రుతి చేసి పాడితే
మన నట్టింటను వెలుగుదింపుతూ
మన నడినెత్తిని కత్తి నాపుతూ
ఆకలి కేకల ముగించి వేస్తే –
చీకు చింతలిక విసిరేస్తే –
మన కరాలు పెన వేసి సాగితే,
మన గళాలు శ్రుతి చేసి పాడితే
శిశిర శిలామయ శిరసు త్రెళ్ళునిక
సుషమ వసంతము ఆగమించునిక
చలువ పటీరపు జల్లుల తొలకరి
విలువల పెంచును మన నట్టింటను!
మన కరాలు పెన వేసి సాగితే
మన గళాలు శ్రుతి చేసి పాడితే
నవయుగ భూషిత నవభారతమున
గ్రీష్మాతప ఘుంఘులు కడతేరును!
నవ మానవ సంకల్ప గీతమై
హాస సుకాంతీ లాస్య భాసమై

ఎవరు రాశారే ఈ ఉత్తరం తల్లి అడిగింది

పెద్దన్నయ్య

ఏమని?

నీవే చదువు తెలుస్తుంది

అబ్బ విసిగించక చెప్పవే విశేషాలేమిటో

ఏముంది చెప్పడానికి నాకు పెళ్ళి సంబంధం ఏదేనా కుదిర్చితే ఖర్చులకు వంద రూపాయలు సర్దుతాట్ట

అఘోరించలేకపోయాడు వాజమ్మ పెళ్ళాలకు ఎదురు చెప్పలేని దద్దమ్మలు తయారైతే ఇలానే వుంటుంది

అమ్మా ఎందుకే కంఠశోష నేను వాళ్ళకి చెల్లెల్ని కాను వాళ్ళు నాకు అన్నయ్యలూ కారు

అయ్యో తల్లీ అంత మాటనకు పెట్టిపోతలున్నా లేకపోయినా వాళ్ళు నీకు అన్నయ్యలు కాకుండాను నీవు వాళ్ళకు చెల్లెలు కాకుండాను పోతుందా ఏదోగ్రహచారం అంటూ సర్ది చెప్పబోయింది సుబ్బమ్మగారు

సరోజ ఇక అక్కడ వుండకుండా గదిలోకి వెళ్ళి పడుకుంది మళ్ళీ ఏవేవో ఆలోచనలు మనసంతా ముసురుకున్నాయి

నా పెళ్ళి ఓ గడ్డు సమస్య అయింది చదువు ఎలాగూ లేదు ఇక ఎవరో ఒకరికి ముడి పెట్టక తప్పదు చదువు లేకుండాను పెళ్ళి కాకుండాను ఎంత కాలమని ఇలా వుంచుతారు ఎవరో ఒకరు వరుడుగా లభిస్తే చాలు

అంతరాలు - ఆంతర్యాలు

తల్లిదండ్రులకు నా బారం తొలగిపోతుంది కాని కట్న కానుకలు ఎక్కడ నించి తేగలరు ఇల్లు గడవడమే గగ్గనగా వుంది పోనీ శ్యామంగారి వంటి వ్యక్తి మా కులంలో వుంటే నన్ను పెళ్ళాడితే ఈ క్రొత్త ఆలోచన ప్రవేశించే సరికి గుండె ఒక్కసారిగా ఝల్లుమంది త్రుళ్ళిపడింది ఎవరో బుజం తట్టి ఎలిచినట్లు ప్రక్కకు తిరిగి చూచింది తనకు తెలియకుండానే క్షణం సేపు చిరునవ్వు పెదవులపై మెరిసింది

మళ్ళీ ఆలోచన

శ్యామంగారి లాంటి యువకుడు మా కులంలో వున్నా నా వంటి దానికి లబిస్తాడా ఉహు (అసాద్యం పోనీ కులాంతర వివాహం చేసుకుంటే తప్పా ? తప్పు కాదని చాలా మంది అంటున్నారు నిజమే మరి కాని కాని శ్యామం మంచివాడు నిజమే కాని

అమ్మాయ్ ఏమిటే నిద్రపోతున్నావా ఎటూ గాని వేళ పడుకోగూడదు లేమ్మా ! అంటూ తల్లి గదిలోకి వచ్చింది కూతురును చూచి అదేవిటే అలావున్నావు అన్నయ్య ఉత్తరంలో అలా రాశాడనేనా ఓం ఎచ్చితల్లీ కల్యాణం వచ్చినా కక్కు వచ్చినా ఆగదంటారు ఆ రోజు వస్తే అది ఆగదు అంటూ అనునయించడానికి ప్రయత్నించింది

* * * * *


సుబ్బమ్మగారు ముందు గదిలో కూర్చుని బియ్యం ఏరుతోంది సరోజ కుర్చీలో కూర్చుని వార పత్రిక తిరగేస్తోంది ఇంతలో బయట నుంచి మాటలు వినవచ్చాయి రెండు క్షణాల తర్వాత సుబ్బారావుగారు ఆయన వెనుక శ్యామం కనిపించారు

తల్లీ కూతుళ్ళు లేచి లోపలికి వెళ్ళిపోయారు సరోజ మాత్రం మధ్యలోకి వెళ్ళి కిటికీ క్రిందవున్న పెట్టె మీద కూర్చుని వారపత్రికని మళ్ళీ తెరచింది పత్రికలోని పేజీల మీద చూపులు నిలిచివున్నాయి కాని చెవులు మాత్రం ముందుగదిలో మాటలు వింటున్నాయి

శ్యామం గారూ! మీ ఆఫీసుకు వద్దామనుకుంటూనే ఇన్నాళ్ళు గడచిపోయింది క్షమించండి సుబ్బారావు గారు ఏదో తప్పు చేసిన వాడిలా అన్నారు

అయ్యయ్యో ఎంత మాటండి పెద్దవారు ఆశీర్వదించాలే గాని నాకు క్షమాపణలు చెప్పడమేమిటి సరే గాని మరచాను మీఇంటికి చైతన్యను పంపించమంటారా?

పంపించుదురుగాన్లెండి నాలుగు రోజులు ఆగి నేనే చెబుతా అన్నట్లు



మీ చేతిలో వున్నది మీ పత్రికేనా

అవునండి అని చైతన్య కాపీని సుబ్బారావు గారికి అందించాడు శ్యామం ఆ పత్రిక పేజీలు తిప్పుతూ శీర్షికలు చదివారు సుబ్బారావు గారు ఆ మీదట వారిద్దరిమధ్య చర్చ ప్రారంభమైంది అలా గంటకు పైగానే చర్చ సాగింది శ్యామం వాచి చూచుకుని అబ్బా చాలా సేపు చర్చించుకున్నామండీ అర్జంటు పని మీద బయలు దేరాను ఇంతలో మీరు కనిపించారు మరోసారి ఎప్పుడైనా వస్తాలెండి అంటూ బయలుదేరాడు శ్యామం

గది కిటికీ దగ్గర కూర్చున్న సరోజ లేచి శ్యామాన్ని తదేకంగా చూచింది అతగాడు మరి కాసేపు కూర్చుంటే బాగుండును అనుకుంది శ్యామం వెళ్ళిపోయాడు శ్యామాన్ని సాగనంప వచ్చిన సుబ్బారావు గారు కుర్చీలో కూలబడ్డారు మళ్ళీ ఏవో ఆలోచనలు ఇంతలో బార్య వచ్చి ఏమండీ మీరెప్పుడూ ఆలోచిస్తూ కూర్చుంటారు తప్ప ఏ పనీ సాకల్యంగా చేయడానికి పూనుకోరెందుకూ ?

ఏం చేయమంటావే చెప్పేదేదో సరిగా చెప్పు!

ఎప్పుడు చూచినా ఎవరో స్నేహితులతో చర్చలు గోష్ఠులు తప్ప ఈడొచ్చిన ఎల్ల ఇంట్లో వున్నది కదా దానిపెళ్ళి విషయం పట్టించుకుంటున్నారాఅని

నిజమే వెంటనే ఇప్పుడు ఏం చేయగలం రడీగా క్యాష్ ఎమైనా వున్నదా అని మళ్ళీ రాద్ధాంతం చెప్పకు సూటిగా చెప్పు వింటాను

రాద్ధాంతం కాదండి ఎంత కాలమని ఇలా తాత్సారం చేద్దామన్నదే నా బాధ ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టాలిగదా

కాదని నేననడంలా కాని ఎలాసాద్యమన్నదే ప్రశ్న నీకేమైనా తోచితే చెప్పు ఆలోచిద్దాము

నాకు తోచితే మిమ్మల్ని అడగడం దేనికి ?

అయితే విను నాకు తోచినదేదో చెబుతాను ఒకే ఒక్క మారం కనబడుతోంది

ఏమిటంటారు?

వున్న ఇల్లును తెగనమ్మేయడమే తకిమని చెప్పారు సుబ్బారావుగారు

బార్య నిర్ఘాంతపోయి ముక్కు మీద వేలు పెట్టుకుని –

అయ్యో అయ్యో ఉన్న ఆస్తి వూడ్చి పెట్టుకుపోయింది చాలక మిగిలివున్న ఈ ఒక్క కొంపను కూడా ఊరువారికి ధారాదత్తం చేస్తానంటారా నాకు సమ్మతం కాదు ఈ నీడకూడా లేకుండా పోతే ఇక మన బ్రతుకులు వీధిపాలే

ఏమిటే నువ్వు మహాదిగివచ్చినట్లు చెబుతావు పరిస్థితుల్ని బట్టి నడుచుకోవాలి ఇళ్ళు వాకిళ్ళు తెగనమ్మి ఎందరు పెళ్ళిళ్ళు చేయడం లేదు ఎల్లపెళ్ళా లేక ఇల్లా ఏది ముఖ్యం మనకా పైకం వచ్చే త్రోవ లేదు పెళ్ళి చేస తీరాలి గత్యంతరం లేదుమరి

మీరు చెప్పినట్లే చేశామనుకోండి వేరే ఇల్లు తీసుకుంటే అద్దె కట్టగలమా కుటుంబం గడపాలి అద్దె ఇచ్చుకోవాలి ఇది మనకు సాధ్యమేనా అని?

సాధ్యాసాధ్యాలతో కూర్చుంటే కాలం ఇట్టే గడచిపోతుంధే సమస్య అలానే మిగిలిపోతుంది

భార్య కూడా ఆలోచనలో పడింది అవునుమరి ఎలా ఆలోచించినా ఎల్ల పెళ్ళే ముఖ్యంగా కనబడుతోంది కన్న బిడ్డలు ద్రోహం చేస్తోంటే ఎంతకని వాళ్ళని బ్రతిమిలాడ్డం భగవంతుడా న్యాయం ఎక్కడుంది అని తలపోస్తూ పమిట చెంగుతో కళ్ళు అద్దుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది

గదిలో వున్న సరోజ తల్లి దండ్రుల సంబాషణ విన్నది ఆడపిల్ల ఏం చేయగలదు? ఏమని చెప్పగలదు? ఏదో ఆలోచన అకస్మికంగా వచ్చి లేచింది


మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
INTAS RIN 93 2720 TL

అంతరాలు – ఆంతర్యాలు

డ్రస్సు మార్చుకుంది స్నేహితురాలింటికి వెళ్ళి వస్తానని చెప్పి బయటకు వెళ్ళిపోయింది

* * * * *

శ్యామం తన ఆఫీసు గదిలో కూర్చుని తన పత్రికకు వచ్చిన సంపాదక లేఖలను పరిశీలిస్తున్నాడు బయట కొద్దిగా వర్షం పడుతోంది ఇంతలో గుమ్మం వెలుపల పాదరక్షల చప్పుడైంది ఆ వైపు చూచాడు సరోజ లోపలికి ప్రవేశించింది సరోజ శ్యామాన్ని చూచి నమస్కరించింది శ్యామం ప్రతినమస్కారం చేశాడు ఎదురుగా వున్న కుర్చీ చూపించాడు సరోజ కూర్చుంది

మీరు శోభారాణి కలిసి ఒకసారి వచ్చారు కదూ ఈ సారి శోభ రాలేదా? యధాలాపంగా ప్రశ్నించాడు శ్యామం

లేదండి శోభని ఇంకా కలుసుకోలేదు

అదేమి మీరు ఫ్రెండ్స్ కదా

అవును కానీ నేనీ మధ్య కొంత కాలం ఈ ఊళ్ళో లేను వచ్చి వారం రోజులే అయింది

అలాగా అని ఇక ఏమీ ప్రశ్నించలేదు శ్యామం సరోజ తలయెత్తి చూచిందేగాని ఆమె కూడా ఏమీ మాట్లాడలేదు

విషయం తెలుసుకుందామని తిరిగి శ్యామమే సంభాషణ ప్రారంభించాడు

సరోజాదేవిగారూ ఇలా వర్షంలో బయలుదేరారే ?

శ్యామం సంబోధన వినగానే ఆమె కొద్దిగా తొట్రుపడింది

అబ్బే ఏం లేదండి ఇంటికి వెడుతూ మీ ఆపీసు కనబడితే వచ్చాను అన్నప్పుడు అనుకోకుండా ఆమె పెదవులు కంపించాయి ఆ ప్రకంపనకు ఫాలభాగంపై పడిన ముంగురుల చివళ్ల వున్న వర్షపు నీటి బిందువులు జాలువారి చెక్కిళ్ళ మీద పడి ముత్యాల్లా మెరిశాయి

శ్యామం కొద్ది క్షణాలు రెప్పవాల్చకుండా చూచాడు సరోజలో పెల్లుబికిన ఉద్వేగం అతడికి కనిపించలేదు ఆమెలోని అమాయకత్వమే కనిపించింది

ఇంతకూ నాతో మాట్లాడేందుకు వచ్చారా? నింపాదిగా ప్రశ్నించాడు

సరోజ ఓ సారి తలయెత్తి మరోసారి దించి – అవునండి – అంది అంతలోనే పెదవి కొరుక్కుంది పమిట సర్దుకుంది మళ్ళీ తలయెత్తి అంది కొద్దిగా ధైర్యం తెచ్చుకుని –


మీ ఆఫీసులో చాలా పుస్తకాలున్నాయే

అవునన్నట్లు తల ఆడించాడు శ్యామం బీరువాల వైపు చూసింది సరోజ

నవల్స్ ఏమైనా వున్నాయా?

వున్నాయి కాని అవి మీకు నచ్చుతాయో లేదో

పరవాలేదు నేను ఏవైనా చదువుతాను



శ్యామం లేచి ఓ బీరువా తెరచి రొమారోలా నట్ హామ్సన్ పెరల్స్ బక్ విక్టర్ హ్యూగో గోర్కీ హెమింగ్వే నవలలు చూపించాడు

వీటిలో ఏది బావుంటుంది?

ఏదైనా బాగానే వుంటుంది

అయితే మీరే ఒకటి సెలక్ట్ చేసి ఇవ్వండి

ముందీ నవల చదవండి దీని పేరు ఆకలి నట్ హామ్సన్ రచన

ఈ నవల అంత బావుంటుందేమిటి?

మీరిది చదువుతోంటే ఊహాలోకాల్లో మాత్రం విహరించరు జీవిత వాస్తవాలు తెలుస్తాయి

ఆహా అది సరే మరైతే ఇవన్నీ ఏ గ్రంథాలు అని మరో బీరువాను చూపుతూ అడిగింది

వీటిలో కొన్ని తాత్విక గ్రంథాలు కొన్ని సిద్ధాంతపరమైనవి మరికొన్ని ప్రాచీన సాహిత్య గ్రంథాలు వున్నాయి

అబ్బ! ఏమిటో ననుకున్నాను మీరు మా నాన్నగారు చెప్పినట్లు గొప్ప మేధావులన్న మాట

నేనేమీ మేధావిని కాను మీలాంటి సామాన్య వ్యక్తినే

అవున్లెండి నిండు కుండ తొణకదన్నట్లు మీలాంటి వారు అల్లాగే చెబుతారు అంటూ పెదవులపై చిరునవ్వు చూపింది అప్పుడు కూడా ఏదో బిడియ పడుతున్నట్లుగానే వుంది

శ్యామం తల్లి వర్ధనమ్మ గారు కొడుకు కోసమని ఆఫీసు గదిలోకొచ్చింది ఏదో చెప్పబోయి ఆగి సరోజ వైపు చూసింది సరోజ లేచి వర్ధనమ్మ గారికి నమస్కరించింది

ఈమె పేరు సరోజ ఇదివరకొసారి మనింటి కొచ్చింది వీరి తండ్రిగారు సుబ్బారావుగారు నా మిత్రులే తల్లికి పరిచయం చేశాడు

కూర్చోమ్మా కూర్చో మా వాడు నీకు బాగా తెలుసామ్మా వీడు వట్టి రాలుగాయివాడు పుస్తకాల పురుగూను

వర్ధనమ్మ మాటలకు సరోజ నవ్వింది

అమ్మాయ్ చూడు నీ పేరేమిటో మర్చిపోయాను గాని ఇటు విను మా వాడి మాటలు వంట పట్టించుకోకు వీడు శుద్ధ నాస్తికుడు ఏవేవో కబుర్లు చెబుతుంటాడు!

మా అమ్మ ఇలానే మాట్లాడుతుంది గాని మీరేమీ అనుకోకండి శ్యామం వెంటనే అన్నాడు

సరోజ ఏమీ మాట్లాడలేదు తల్లీ కొడుకుల సంభాషణ చిరునవ్వుతో వింటోంది

అమ్మాయ్! మీ ఇంట్లో కూడా ఇలాంటి నాస్తిక మతం వాళ్ళే వున్నారా అయినా ఈ కాలపు కుర్రాళ్ల కెవరు చెప్పగలరు పోనీలే వీడి సంగతి దేనికిగాని ఇల్లు చూద్దువు గాని లోపలికి రామ్మా అంటూ ఆహ్వానించింది వర్ధనమ్మగారు

ఈసారి వచ్చినప్పుడు చూస్తానులెండి త్వరగా ఇంటికి వెళ్ళాలి మరేమీ అనుకోవద్దు అంది సరోజ

సరే నీ యిష్టం అని వర్ధనమ్మ లోపలికి వెళ్ళిపోయింది

సరోజ కూడా నవల తీసుకుని లేచింది కూర్చోమని శ్యామం అనలేదు

ఈ నవల చదివిన తర్వాత తీసుకొచ్చి ఇస్తానండి

అలాగే

వస్తానండి

మంచిది

సరోజ వెళ్ళిపోగానే శ్యామం తన పనిలో నిమగ్నమయ్యాడు

(ఇంకా ఉంది)

నిర్ణయం

'ఇందూరమణి'

ఇంట్లో అంతా హడావిడిగా ఉంది

పూర్లో వాళ్ళు నలుగురైదుగురు పెద్ద మనుషులు కూడా వచ్చారు మా నాన్నగారు ఇంకా ముస్తాబులో నే ఉన్నారు అమ్మ ప్రయాణం అంటే అందరి కంటే ముందు తనే తయారయి కూర్చుంటుంది

మా 'ఆవిడ' ఇంటికొచ్చిన అతిధులకు ఫలహారాలు అందిస్తోంది

ఆ రోజు –

మా తమ్ముడికి పెళ్ళి సంబంధం కోసం వైజాగ్ బయల్దేరుతున్నారు అమ్మాయిని మా వాడు చూడ్డం అయింది మా ఇంట్లో వాళ్ళు కూడా అమ్మాయిని చూసి ఓకే అయిందనిపించారు ఇప్పుడు వెళ్తున్నది నిశ్చయ తాంబూలాలు తీసుకోవడం కోసం

మా ఇంట్లో వాళ్ళేకాక పూర్లో కొందరు పెద్దమనషులు – మా బంధువుల్లో నలుగురు ముత్తయిదువులు కూడా బయలుదేరుతున్నారు

మా నాన్నగారు నన్ను కూడా రమ్మన్నారు. నేనెందుకు? పెద్దవాళ్ళు వెళ్ళి ఖాయపర్చుకు రావలసిన విషయం అదే అన్నాను నేనెందుకండీ' అంటే కోప్పడి మరీ లాక్కెళ్ళారు

ఇంతకు పూర్వం మేం సింహాచలంలో ఉండే వాళ్ళం మా నాన్నగారికి రాజమండ్రి ట్రాన్స్ఫర్ కావడంతో విశాఖపట్నమే మర్చిపోయాం

దాదాపు నాలుగేళ్ళు దాటిపోయింది మేం వైజాగ్ ప్రాంతం విడిచిపెట్టి

అదృష్టవశాత్తు మా తమ్ముడికి విశాఖ నుండి పెళ్ళి సంబందం వచ్చింది ఆ సంబంధం కూడా మా వాళ్ళకి నచ్చడం అంతా యాదృశ్చికంగా అనుకోకుండా జరిగిపోయింది.

కక్కొచ్చినా కళ్యాణమొచ్చినా ఆగదంటారు ఇదేనేమో?!

మేం వైజాగ్‌లో అడుగు పెట్టేసరికి ఆరయింది మా నాన్నగారికి తెలిసిన వాళ్ళింటికి వెళ్ళి కాలకృత్యాలు తీర్చుకొని తయారయి పది గంటలకు అమ్మాయి వాళ్ళింటికి వెళ్ళాం

'కంచరపాలెం మెట్టు దగ్గరుంది వాళ్ళిల్లు ఇల్లు బాగానే ఉంది బాగా ఆస్తిపరుల్లానే ఉన్నారు వాళ్ళలాగే ఇల్లు కూడా హుందాగా దబ్బున్న వాడి దర్పంలా దర్జాగా ఉంది

మర్యాద కూడా బాగా చేసారు!

మా తమ్ముడు నాన్నగారు ఇంతకు ముందొచ్చి సర్దిపై చేసెయ్యడంతో అమ్మాయిని అలంకరించకుండా మా ముందు కూర్చొబెట్టారు

ఇంకా ముహూర్తం ఆసన్నమవలేదని ఏవో ఆస్తుల గొడవలు మాట్లాడుకుంటున్నారు మావాళ్ళు – వాళ్ళు కలిసి

టీ పాయ్ మీదున్న వారపత్రిక తీసి చదువుతూ కూర్చున్నాను ఎందుకో అప్రయత్నంగా ఆ అమ్మాయి కేసి తేరపారా చూసాను అసలు అంతవరకూ ఆ అమ్మాయిని నేను సరిగ్గా చూడ్లేదు ఎక్కడో? ఎప్పుడో? ఆ అమ్మాయిని చూసిన గుర్తు నా జ్ఞాపకాల పొరల్లో మరచిపోలేని సంఘటన అది

నాలుగేళ్ళ క్రితం !

ఆ సంఘటన గుర్తొచ్చేసరికి ఉలిక్కిపడ్డాను

మళ్ళా – ఆ అమ్మాయి కేసే పరిశీలనగా చూసాను

'ఆ అమ్మాయే! అదే మొహం! అదే అమాయకత్వం! అవేకళ్ళు! కానీ, అప్పటి కంటే ఇప్పుడు కొంచెం లావుగా ఉంది. అప్పుడు పదిహేనేళ్ళ అమ్మాయి. ఇప్పుడూ –?!

ఎం చేయాలి?

నా మెదడు మొద్దుబారిపోయింది

ఏం చెయ్యడానికీ పాలుపోవటం లేదు అలా చూస్తూ కూర్చోవడానికి మనస్కరించటం లేదు చూస్తూ చూస్తూ తమ్ముడి జీవితం నాశనం కావడం తనకి మాత్రం ఇష్టమా?

ఏం చేయాలి? ఏం చేస్తే తమ్ముడ్ని రక్షించుకోగలుగుతాడు?

నా ఆలోచన్లు అప్రయత్నంగానే గతం కేసి మళ్ళాయి

* * * *

బస్సులన్నీ మహా రద్దీగా ఉన్నాయి

నా మనసు కూడా అలాగే ఉంది ఉదయం నుండి తిండీ తిప్పలు లేకుండా తిరగటం వలన మనసు చికాకుగా ఉంది మార్కెట్లో కూడా జనాలు ఈగల్లా మూగి ఉన్నారు అసలే ఆదివారం కార్తీక మాసంలో పిక్‌నిక్ సీజన్ లాగా ఉంది మార్కెట్టంతా

ఆవురావురు మంటూన్న ఆలోచన్లతోటి మార్కెట్టు నుండి పోస్టాఫీసుకు నడక సాగించాను

ఆరో నెంబరు సిటీ బస్సు అరవ సినిమా రిలీజులాగా హఠాత్తుగా నా ముందొచ్చి ఆగింది

బస్సు ఆగాక గాని నేను ఎక్కడకు చేరుకున్నానో ఏమైపోతున్నానో తెల్సుకోలేక పోయాను పోస్టాఫీసు సెంటర్లో బస్సుస్టాప్ దగ్గరకు వచ్చాను


ఆరో నెంబరు మా రూటుబస్సే!

జనాల్ని చీల్చుకుంటూ బస్సెక్కి నిలబడ్డాను సీటు దొరికితే కూర్చుందును అప్పటికే నా ముందర బస్సెక్కిన వాళ్ళు సీట్లు సర్దేసుకున్నారు.

కిక్కిరిసిన ప్రయాణీకులతోటి బస్సు నెమ్మది నెమ్మదిగా కదల్లేక కదులుతూ వేగం పుంజుకుంది

కండక్టర్ టిక్కెట్టు టిక్కెట్టు అంటూ అర్చుకుంటూ నా ముందర కొచ్చాడు

సింహాచలం! అంటూ రూపాయి ఇచ్చాను



కండక్టర్ టిక్కెట్లు ఇచ్చాడు ఇంకెవర్నో టిక్కెట్లు అడుగుతున్నాడు

ఎయ్' పాపలూ' మిమ్మల్నే' ఎంత సేపు గొంతు చించుకున్నా పలకరేం?' ఏయ్' మిమ్మల్నే' ఒక్కసారి గట్టిగా కేక పెట్టాడు కండక్టర్

ఉలిక్కి పడ్డాను

ఎవరో ఇద్దరమ్మాయిలు సీట్లో కూర్చొని ఏదో మాట్లాడుకుంటున్నారు కండక్టర్ టిక్కెట్లు టిక్కెట్లు అని ఎంత అరచినా వారి ధ్యాసలో వారున్నారు గాని పలకలేదు

కండక్టర్ కేకలకి జనమంతా ఆ అమ్మాయిల కేసి దృష్టి కేంద్రీకరించారు

మళ్ళా అరిచాడు పాపం' కండక్టర్'

అప్పుడు తేరుకొని ఇద్దరూ ఒకేసారి పాస్ అన్నారు

అలా అని చెప్పొచ్చుగా ఉలకాపలక్కుండా మీ ధ్యాసలో మీరుంటే నా డ్యూటీ గతేం కాను తల్లుల్లారా' అని నవ్వుకుంటూ వెళ్ళి పోయాడు



కండక్టర్

వాళ్ళేం మరి మాట్లాడలేదు వాళ్ళ మౌనాన వాళ్ళు మళ్ళా మాటల్లోకి దిగారు

బస్సులో ఉన్న ఇద్దరు ముగ్గురు కుర్రాళ్ళు మాత్రం ఆ అమ్మాయిల కేసి రెప్ప వేయకుండా చూస్తున్నారు

నాకు ఇంకా అప్పటికి పెళ్ళి కాలేదు

ఉద్యోగం మాత్రం చేస్తున్నాను సహజంగా నాది పెద్దల తరహా! ఎనాడూ కుర్రాడిలా కుర్రవేషాలెయ్యలేదు

ఆ అమ్మాయిల సీటుకు జేరగిలబడి నిలబడ్డాను

ఆ అమ్మాయిలు మాత్రం ఎవర్ని పట్టించుకోకుండా తమ ధ్యాసలో తామున్నారు

నాకు తెలియకుండానే వాళ్ళ మాటలు వింటున్నాను ఉన్నట్టుండి అదిరి పడ్డాను

ఈ సారి నేను కావాలనే నా దృష్టిని మెదడుని చెవుల్ని ఆలోచన్లని వాళ్ళమీద కేంద్రీకరించాను

నిజంగా రాస్కెల్ వాడింత దగా చేస్తాడనుకోలేదు?

నేను మాత్రం ఊహించానా?!

అయినా ఇదంతా నీ వల్లే జరిగింది?!

నాకేం తెలుసు మంచి వాడను కున్నాను

నేనూ అలాగే అనుకున్నాను మోసపోయాను

నీకేం? నేను కదా సర్వ నాశనమయ్యాను

నాకేం తెలుసు? నువ్వు వాడి వల్లో చిక్కిపోయావని రోజూ వాడి గురించి నువ్వు మంచిగా చెప్తుంటే మీ ఇద్దరిదీ మామూలు పరిచయం అనుకున్నాను కానీ ఇలా శారీరకంగా కూడా ఒకటైపోయారని తెలుసుంటే వాడితో సినిమాలకి షికారులకి వెళతానా?

వాడు నన్ను సినిమాకి రమ్మన్న రోజున నీకు తెలిసీ

నీ సలహాతోనే వాడు నన్ను సినిమాకి రమ్మన్నాడనుకున్నాను నువ్వు వాడి గురించి మంచిగా చెప్పబట్టే నేనా రోజు వాడి మోసపు మాటలకు లొంగి పోయాను

నాతో నీ గురించి ఏమన్నాడనుకున్నావ్! నాకు ఆ అమ్మాయిని చూస్తుంటే చనిపోయిన మా చెల్లెలు గుర్తొస్తోందనేవాడు నిజమే అనుకున్నాను నిన్ను పరిచయం చేసాను

నాకు మతి పోయింది


ఆ అమ్మాయిల్ని పరీక్షగా చూసాను

ఇద్దరికీ పదహారు సంవత్సరాల కంటే ఎక్కువ ఉండదు వయసు కానీ వాళ్ళ మాటలు మాత్రం ఎంతో దీనంగా దైన్యంగా ఉన్నాయి వాళ్ళ మొహాల్లోకి పరిశీలనగా చూసాను

వాళ్ళల్లో ఏకోశానా సంతోషం గాని సందడిగాని కన్పించలేదు పదహారేళ్ళ వయసు పిల్లల్లో ఉండాల్సిన లక్షణాలు వాళ్ళల్లో ఎక్కడా కానరావటం లేదు

మొహం పీక్కుపోయి కళావిహీనంగా ఉంది

కళ్ళల్లో అసలు చురుకుదనమే కరువయింది



పదహారేళ్ళ పరువాల పడుచులా వీళ్ళు!

నాలోని మనిషి తాలూకు మనసు జాలిగా వాళ్ళ వైపు చూసింది

వీళ్ళు ఏదో తప్పటడుగు వెయ్యబోతున్నారు

వీళ్ళని ఈ సమస్య నుండి ఈ అగాధం నుండి రక్షించాలి

మళ్ళా– వీళ్ళని మామూలు మనుషుల్ని చేయాలి వాళ్ళ గాయాలని మాపి వాళ్ళ గొంతులో గేయాలు పలికించాలి!

మీరు చేసింది తప్పు కావచ్చు కానీ మీరు తెలిసి చేసిన తప్పు కాదది ఒక కామాంధుడి మోసానికి ఒక మోసగాడి వంచనకి నిర్దాక్షిణ్యంగా బలైపోయిన అబలలు మీరు ఏమీ తెలీని పసికందులు తెలిసి చేసిన తప్పయితే శిక్షుంటుంది తెలియక చేసిన నేరానికి ఏ శిక్షాస్మృతిలోనూ తీర్పు వ్రాయబడలేదు

మీ పశ్చాత్తాపమే మీరు తెలియక చేసిన తప్పుకి శిక్ష! మీ వయసులో మీ లాగే కొందరు తప్పటడుగులు వేయడం సహజం ఆ మాత్రం దానికి మీరిలా బాధపడి బాపురు మనక్కర లేదు

మీ తప్పు మీరు తెలుసుకుంటే చాలు ఇలాంటి తప్పు మరెప్పుడూ జరక్కుండా జాగ్రత్త పడితే మీకే మేలు!

ఇదేదో మహాఘో రాపరాధంలా ఈ పొరపాటుకు ఆత్మహత్యే శరణ్యంగా తలచకండి

చిన్నప్పుడు తెలియక ఎర్రగుంది కదా అని 'నిప్పును చేత్తో అంటుకుంటారు కాలుతుంది మచ్చగా మిగులుతుంది ఆ తర్వాత మరిక జన్మలో నిప్పును చేత్తో తాకరు దాని జోలికి వెళ్ళరు కొన్నాళ్ళకి మచ్చకూడా మాయమౌతుంది ఆ అనుభవం మాత్రం మిగులుతుంది

మీరూ అంతే! మీరు చేసిన తప్పు కూడా అలాగే కాలి మాయమైపోతుంది

ఆలోచిస్తూ నిలబడ్డాను

ఆ అమ్మాయిల్ని ఆదుకోవాలి వాళ్ళను ఆ ఆపదనుండి రక్షించాలి ఎలా?

బస్సులో మాట్లాడితే అందరూ వింటారు సభ్యత కాదు

వాళ్ళు ఎక్కడ దిగుతారో చూసి వాళ్ళ వెనుకనే తనూ బస్సు దిగి వాళ్ళని ఫాలో అయి మాట్లాడితే

సరి వాళ్ళ సమస్యలు వాళ్ళ నుండే విని తనప్పుడు తన సలహా చెప్పడం సబబుగా ఉంటుంది

వీలయితే వాళ్ళకు తను సహాయం కూడా అందించాలి

అమ్మాయి లిద్దరూ ఇంకా గుసగుస లాడుకుంటూనే ఉన్నారు.

వాళ్ళను ఓరకంట కనిపెడుతూ నిలబడ్డాను

సరిగ్గా నిలబడలేరా?! విసుగ్గా అని నాకేసి కళ్ళెర్ర జేస్తూ చూసింది మోసపోయిన మొదటమ్మాయి ఆ అమ్మాయే సర్వస్వం అర్పించి ఆ మోసగాడ్ని నమ్మి బలైపోయింది

నన్నే అంది నేను వాళ్ళ సీటుకు జేరగిలబడి నిలబడ్డాను. వాళ్ళ శరీరానికి బహుశా నా శరీరం తగిలి ఉంటుందేమో!! ఏమో!

సరిగ్గా నిలబడ్డాను

ఆ అమ్మాయి అలా అనే సరికి బస్సులో అందరూ నావైపే అదోలా చూడటం మొదలు పెట్టారు నేను కావాలనే ఆ అమ్మాయిలకి 'దేష్' ఇచ్చుంటానన్న నమ్మకం బస్సులో అందరి మొహాల్లోనూ కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది

కంచరపాలెం మెట్టు దగ్గర బస్సు ఆగింది

ఆ అమ్మాయిలు బస్సుదిగుతున్నారు

ధర్మపథం



సంస్కృత భాషావ్యాప్తి

సంస్కృతానికి సురబారతి అనే పేరు ఉన్నది అంటే దేవబాష అని అర్థం అంటే అది పవిత్రమైన బాష అన్నమాట

అది ఒకప్రాంతానికి చెందేది కాదు అన్ని ప్రాంతాల వారూ అన్ని దేశాలవారూ దానిని ఆదరిస్తారు మన ప్రాచీన విజ్ఞానమంతా సంస్కృత గ్రందాలలో నే ఇమిడి ఉన్నది అందువల్ల బారతదేశ మంతటా ఇది మిక్కిలి వ్యాప్తిలో ఉండినది పాశ్చాత్యులు పాలకులుగా ఉన్న కాలంలో ఆంగ్లబాషకు ప్రాముఖ్యం కలిగి ఇది అలక్ష్యం చెయ్యబడినది

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పిదప, తిరిగి దీనిపైకి దృష్టి మళ్లినది చాలా ప్రాంతాలలో సంస్కృత భాషాభివృద్ధికి ప్రయత్నాలు జరిగాయి కాని, ప్రాంతీయ బాషాబిమానం తీవ్రంగా ఉన్న ప్రాంతా-లలో, దీని మూలంగా మాతృబాషకు బంగం కలుగుతుందన్న బెదరు కొద్దీ దీని ప్రచారానికి అడ్డం కులు కలిగించ-బడ్డాయి దీనిప్రచారం ఉన్న ప్రాంతాలలో మాతృ బాషకు ఎలాటి దెబ్బ కలగలేదనే సంగతిని ఆ తీవ్ర బాషాభిమానులు గమనించలేదు ఒక విద్యలో ఆరితేరిన వాడు మరొక విద్యను అబ్యసిస్తే మొదటి విద్యకు మెరుగు కలుగుతుంది కాని హాని కలగదు ఎన్ని విద్యలనైనా నేర్చుకో-వచ్చును ఆసక్తి మాత్రం ఉండాలి సంస్కృతం విషయంలోనూ అంతే

ఈ విషయాన్ని గమనించే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంస్కృత భాషా వ్యాప్తికి దోహదం జరుగుచున్నది చాలా ప్రాంతాలలో పారశాలల్లో నిర్బంధంగా సంస్కృతం బోదించ బడుతున్నది కాని పారశాల చదువు ముగిసిన తర్వాత దానిపై శ్రద్ధ చూపబడడం లేదు పారశాలల్లో సంస్కృత బాష నిర్బందంగా బోధించినప్పుడే అది ప్రచారాన్ని పొందగలదు ప్రారంభ దశలో పిల్లలను ఆకర్షించడానికి ఇంగ్లీషులో ఉన్నట్లు రంగు రంగుల బొమ్మలతో చిన్న చిన్న పదాలతో పెద్ద పెద్ద అక్షరాలతో అకారాది క్రమంతో ఆకర్షణీయంగా పుస్తకాలు తయారు కావాలి వాటిని తయారు చెయ్యడానికి ఖర్చు ఎక్కువే కావచ్చు ఆ వ్యయాన్ని ప్రభుత్వం సంస్కృతం ప్రచారం చేసే ఉదార సంస్థలు భరించి, తక్కువ వెలకే అవి అందుబాటులో ఉండేటట్లు చూడాలి శ్లోక పఠనంలోనూ కథలు వ్యాసాలు రచించడంలోనూ పోటీలు పెట్టి బహుమతులియ్యాలి ఇలా చేస్తే చాలామంది పిల్లలు సంస్కృతం నేర్చు కొనుటకు ముందుకు వస్తారు శ్రద్ధ కూడా కలుగుతుంది

సురబారతీ సమితి వంటి సంస్థలు, రేడియోలు సంస్కృత బాషావ్యాప్తికి బహుముఖాల ప్రయత్నిస్తున్నవి వారి ప్రచురణలు పెద్ద వారికి బాగా ఉపయోగ పడతాయి చిన్న పిల్లలకు మాత్రం సంస్కృతబాషాసక్తికి ముందు చెప్పిన పద్ధతులే ఎంతో అనుకూలాలు ఈ విషయంలో ప్రభుత్వంతో పాటు ఇతర సంస్థలు కూడా గట్టి ప్రయత్నం చెయ్యాలి దీనివల్ల తప్పక ప్రయోజనం ఉంటుంది

–బులుసు వేంకట రమణయ్య

ఏం చెయ్యడం? దిగడమా? మానడమా?

క్షణం ఆలోచించాను

నేను దిగాల్సిన స్టేజ్ ఇంకా చాలా దూరం ఉంది సగం దూరం కూడారాలేదు టిక్కెట్టు కూడా తీసేసాను

ఆ అమ్మాయిల వైపు చూసాను

వాళ్ళల్లో అసలు చైతన్యమే లేదు శవాల్లా అచేతనంగా దిగుతున్నారు

మరిక ఆలోచించలేదు వాళ్ళ వెనుకే బస్సు దిగేసాను నేను దిగి దిగ్గానే బస్సు ముందుకు పరుగు లెట్టింది ఎవరో తరుముతున్నట్టు

ఆ అమ్మాయిలు తలలు వంచుకొని నడుస్తు న్నారు వాళ్ళ వెనుకగా పరిసరాలని గమనిస్తూ నడుస్తున్నాను

ఎవరూ మమ్మల్ని గమనించటం లేదు

అడుగులు వడివడిగా వేసి ఆ అమ్మాయిల ప్రక్కకు వెళ్ళాను

ఎక్స్క్యూజ్‌మీ! మీరేదో సమస్యతో సతమత మౌతున్నట్లున్నారు నేను తెలుసుకోవచ్చా?! నమ్రతగా నెమ్మదిగా సంస్కారం ఉట్టి పడే

నిర్ణయం

లో గొంతుతో అన్నాను

ఓ అమ్మాయి నావైపు కొరకొరా చూస్తూ చెయ్యెత్తి చాచి నా చెంపమీద బలంగా కొట్టింది. నాకు కళ్ళు భైర్లు గ్రమ్మాయి

రాస్కెల్స్! ఆడపిల్ల కనిపిస్తే చాలు, ఎంట పడి ఏదో విధంగా వశపర్చుకోవాలని చూస్తారు " అమె గొంతులో ఉక్రోషం

ఆ అమ్మాయే! మగాడ్ని నమ్మి సర్వస్వాన్ని కోల్పోయిన అమాయకురాలు ఆ క్షణం ! ఆ అమ్మాయి కళ్ళల్లో ఏదో వెలుగు ఏదో దివ్య రహస్యాన్ని ఛేదించి సాధించిన ఘనత అమె మొహంలో కన్పించింది నాకాక్షణం!

ఇదే ట్రీట్ మెంట్ అప్పుడు ఆ రాస్కెల్‌కి ఇచ్చుంటే మనకీరోజు ఈ మనస్తాపం ఉండేదికాదు మరో అమ్మాయి అంది

నాకు మతి పోయింది

నా నేరమేమిటో అర్థం కాలేదు

అయో మయంగా వెనక్కి తిరిగాను

* * * * *

ఎవరో బుజం మీద గట్టిగా చరిచే సరికి ఉలిక్కిపడ్డాను

తాంబూలాలు పుచ్చుకుంటున్నాడు మానాన్న అమెకు తండ్రి లేడట అమె మేనమామే దగ్గరుండి కార్యక్రమాన్ని జరిపిస్తున్నాడు

తాంబూలాలు పుచ్చుకోబోతున్న మా నాన్న దగ్గరకు జరిగాను ఏదో చెప్పాలన్న ఆత్రుత! కానీ నోరు పెగల్లేదు

ఆ క్షణం ఎందుకలా మౌనంగా మునిలా శిలలా, అచేతనంగా అయోమయంగా కూర్చుండిపోయానో!! నాకిప్పటికి అర్థంకాదు

తాంబూలాలు తీసేసుకున్నారు

మేం తిరుగు ప్రయాణం అయ్యాం!

ఆ తర్వాత ---

ఆ క్షణం నా మౌనమే మంచిదయిందని–అదే అమె విషమ పరిస్థితికి పరిష్కారమని-- నేను చేసింది మంచే అని న్యాయమే అని మనస్పూర్తిగా అనుకున్నాను

గుండెల్నిండా గాలి పీల్చుకున్నాను □

ఆత్మహత్య - 57 ఇళ్ళు దగ్ధం!

తిరుచ్చికి చెందిన కొట్టమందపాళై గ్రామంలో శ్రీరంగన్ అనే అతని కుమార్తె 30 ఏళ్ల పరమేశ్వరి సెప్టెంబరు 20వ తేదిన వంట గది తలుపు లోపలకు వేసుకుని మీద కిరసనాయిలు పోసుకు అంటించుకుని ఆత్మహత్య చేసుకుందట ఆ మంటలకు అటూ యిటూ వున్న పాకలు అంటుకుని మొత్తం 57 యిళ్ళు దగ్ధమై పోయాయట

హంతకుడు - ఆత్మహత్య!

ప్రవీణ్‌కుమార్ అనే ఒకతను సిమ్లా లా కాలేజిలో చదువుతూండగా తన తోటి విద్యార్థిని హత్య చేసి భయపడి పారిపోయి అనక తీవ్రవాదిగా మారిపోయాడట ఇటీవల రాజీవ్‌గాంధికి అత్యంత సన్నిహితుడయిన యం పి మెకాన్ హత్య ఆ తరువాత రాజీవ్‌గాంది అత్యంత స్నేహితుడైన అర్జున్‌దాస్ హత్యలోనూ యీతని పేరు వచ్చిందట ఇతని కోసం ఢిల్లీ హిమాచల్ పోలీసు తెగ వెతుకుతోందట ప్రవీణ్‌కుమారుకు ఢిల్లీలో ఆరుగురు ప్రేయసిలున్నారట ఒకనాడాతను శాంతినికేతన్ అనే చోట తన ప్రేయసి ప్రియ మీరాతో వుండగా పోలీసులాతన్ని చుట్టుముట్టారట ఈ సంగతి గ్రహించిన ప్రవీణ్‌కుమార్ గవుస్ కత్తితో తన ప్రియురాలి కంఠం కోసి చంపి అదే కత్తితో తన కంఠం కూడా కోసేసుకున్నాడట ఆసుపత్రిలో చేర్చాక అతను మాత్రం చనిపోయాడట

ఫాల్గుని పేజీ

నూతిలో దూకి మరణించిన ప్రేయసీ ప్రియులు!

వాణియంబాడికి చెందిన 25 ఏళ్ల శెల్వం అనే అతనికి 21 ఏళ్ల రాజేశ్వరి అనే అమ్మాయితో ప్రేమాయణం వుందట ఈ సంగతి తెలిసి కూడా ఆతని మేనమామ తన కూతురు 22 ఏళ్ల జయంతిని ఆతనికిచ్చి పెళ్లి చేశాడట ఇది మొదట జయంతికి తెలియదట ఆనక తన బర్తకు వో ప్రియురాలున్నదనీ ఆమెకూ తన బర్తకూ వో కూతురు కూడా వున్నదనీ తెలిశాక ఆమె బర్తతో తీవ్రంగా పోట్లాట పెట్టుకుని తండ్రి దగ్గరకు వెళ్లిపోయిందట ఈ అవమానాన్ని భరించలేక శెల్వం తన ప్రియురాలు రాజేశ్వరితో కలసి నూతిలో దూకాడట ఇద్దరూ వొకరినొకరు గాడంగా కౌగలించుకుని అదే స్థితిలో చనిపోయారట

భార్యా పిల్లలను హతమార్చిన భర్త!

రాజ్‌కోట్ అమ్రఘర్‌కు చెందిన చనామంజి అనే వో హరిజనుడు తన బార్య శీలం మీద అనుమానం పెంచుకుని, దాన్ని నమ్మకంగా మార్చుకుని ఆవేశంతో నిద్ర పోతూన్న ఆమెను ఆమెతో పాటు తన ముగ్గురు కూతుళ్ళనూ కూడా గొడ్డలితో నరికి చంపి తానూ వొంటికి కొన్ని గాయాలు చేసుకుని ఎవరో దుండగులు తనని గాయపరచి తన బార్యాపిల్లలను చంపివేశారని పోలీస్‌స్టేషనులో రిపోర్టు యిస్తే వారూ వారి కుక్కలూ వచ్చి అసలు సంగతి బయటకు కక్కించారుట

ఫిన్లండులో బొద్దింకల పరుగు పందాలు!

ఫిన్లండులో ప్రతి సంవత్సరం బొద్దింకల పరుగు పందాలు నిర్వహిస్తారట సెప్టెంబర్ మొదటి వారంలో జరిగిన ఈ పోటీలో 80 దేశాలకు చెందిన 2500 బొద్దింకలు పాల్గొన్నాయట రెండు మీటర్ల దూరం పరుగు పందంలో గెలిచిన బొద్దింకకు వో బిరుదుతో పాటు లక్ష రూపాయల నగదూ కూడా యిచ్చారట ఈ కార్యక్రమం దూరదర్శన్ కేంద్రం ప్రసారం కూడా చేసిందట బొద్దింకల పరుగు శిక్షణా కేంద్రాలు కూడా చాలా వున్నాయట □



తమిళనాడు ప్లాంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడైన తెలుగు రచయిత !

సుప్రసిద్ధ తెలుగు కథా రచయిత ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు ప్రస్తుతం నీలగిరులలోని గుడ్‌హోప్‌లో మంజుశ్రీ ప్లాంటేషన్స్ లిమిటెడ్ యాజమాన్య బాధ్యతలని నిర్వహిస్తున్న శ్రీ సి రామచంద్రరావు ఇటీవల తమిళనాడు ప్లాంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనారు గత రెండున్నర దశాబ్దాలుగా ప్లాంటేషన్ మానేజిమెంటులో వీరు అపారమైన అనుభవాన్ని సంపాదించారు

శ్రీ రామచంద్రరావు ఉత్తమ శ్రేణి కథా రచయితల కోవకి చెందిన వారు దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం వీరి కథలు అనేకం ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురింపబడి అసంఖ్యాక పాఠకుల ప్రశంసలని అందుకున్నాయి రాసింది తక్కువ కథలే అయినా వాసి గల రచనలు చేశారు వస్తు వైవిధ్యంతో పాటు విశిష్టమైన కథా సంవిధానం వీరి రచనలలోని ప్రత్యేకత ఆంధ్రసచిత్రవారపత్రిక 1959 ఫిబ్రవరి 11 వ తేది సంచికలో పడిన వీరి టెన్నిస్ టూర్నమెంట్ కథ ఆంధ్రసచిత్రవారపత్రిక 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెలువరించిన వజ్రోత్సవ సంచిక (16–9–1983) లో పునర్ముద్రింపబడింది

టెన్నిస్ క్రీడాకారునిగా కూడా శ్రీ రామచంద్రరావు లబ్ధప్రతిష్ఠులు కళాశాల విశ్వవిద్యాలయంలో చదివే రోజులలో ఆయా టెన్నిస్ జట్లకి కాప్టెన్‌గా వ్యవహరించేవారు అనేక టూర్నమెంట్‌లలో ప్రతిభావంతంగా ఆడి ప్రశంసలని బహుమతులని అందుకున్నారు

అవీ - ఇవీ - అన్నీ

వ్యాసరచన పోటీ

జాతీయ సమైక్యత మత సామరస్యంపై మీ సూచనలు అనే అంశంపై అయిదు అర ఠావులకు మించకుండా రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీని స్వర్గీయ ఇందిరా గాంధి జయంతి సందర్భమున 31–10–85 తేదిలోగా ప్రధాన కార్యదర్శి సాహిత్య సాంస్కృతిక సమాజం టెక్కలి (532201)కి పంపవలసినదిగా కోరుచున్నారు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు 6 కన్సలేషను బహుమతులు కూడా ఉంటాయని సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్ పద్మనాభరావు తెలియ చేస్తున్నారు

సాహిత్య అవార్డులు

1985 సంవత్సరమునకు శ్రీ కాట్రగడ్డ ద్వారా ముగ్గురు కవుల కవితా సంపుటాలు అభిమాన ప్రచురణలుగా ప్రకటింపబడినవి శ్రీ ఎ వి ఎస్ పాత్రో (విజయనగరం జిల్లా) చీపురుకట్ట శతకం డాక్టర్ ఆర్ వి ఎస్ సుందరం (మైసూరు యూనివర్సిటీ) నిద్రా పుష్పం శ్రీ షేక్ అలీ (ప్రకాశం జిల్లా) విది విలాసం ఎన్నిక కాబడిన కావ్యాలు మరో ఇద్దరు కవులకు ఒక్కొక్కరికి రు 116/లు చొప్పున నగదు కన్సొలేషన్ బహుమతులు ప్రకటింపబడినవి ఆ కవులు డాక్టర్ ఆచార్య బావన్ (విజయనగరం) డాక్టర్ మాదిరాజు రంగారావు (వరంగల్) ఈ సంవత్సరాంతంలోగా ఎన్నిక కాబడిన ప్రచురణలు కన్సొలేషన్ బహుమతులు ప్రత్యేక సభలో ఆయా కవులకు ప్రదానం చేయబడతాయి

విజ్ఞప్తి

నేను ఎ టి ఐ సంస్థకూ మెయిల్ ఆంగ్ల దినపత్రికకూ కరస్పాండెంట్‌గా పనిచేసితిని రెండు సం ల నుండి నాకు 3 పర్యాయములు పక్షవాత వ్యాధి చిహ్నములు సంభవించి కుడి చేయి కుడి కాలు పడిపోయి నెల రోజుల తీవ్ర వైద్యము అనంతరం స్వస్థత చేకూరేది అయినా నీరసం చిహ్నములు పోలేదు

సి యమ్ సి వెల్లూరు ఆస్పత్రిలో న్యూరాలజీ స్పెషలిస్టులచే పరీక్షింపబడితిని ఈ వ్యాధి పేరు పెరిసిస్ అనియు 5 లేక 6 సార్లు వచ్చిన పిమ్మట శాశ్వత పెరాలిసిస్ వ్యాధిగా మారి మొత్తం నాడీమండల వ్యవస్థను అచేతనము కావించి ప్రమాదము సంభవించునని చెప్పినారు ఈ వ్యాధి నివారణ నిమిత్తం నేను వెల్లూరు ఆస్పత్రిలో చేరి వెర్‌టిబ్రా కేర్ పాయింట్ అను వెన్నెముక ఆపరేషను చేయించుకొని 45 దినములు వైద్యం చేయించుకొనవలెనని వైద్యులు చెప్పిరి తిరిగి మరియొకసారి ఈ వ్యాధి రాకుండగానే నేను ఈ వైద్యమును పొందవలెను

ఈ వైద్యం నిమిత్తం రు 18 000లు ఖర్చు అగును ఇంత భరించే శక్తి నాకు లేదు నా కుటుంబముకంతకూ నేనే ఆధారము పిల్లలు ఇంకనూ చదువుతూనేయున్నారు

పాఠక మహాశయులు దయతో నాకు వెంటనే ఆర్థిక సహాయమందించి నాకు పునర్జీవితం ప్రసాదించగలందులకు ప్రార్థిస్తున్నాను

వై వి వి సూర్యనారాయణమూర్తి
ఎడిద (పోష్టు)
తూర్పు గోదావరి జిల్లా
533234 □

ప్రశ్నావళి
కె రామలక్ష్మి

ఇ ఎస్ ఆర్ విశాఖపట్నం

★ ప్రస్తుత రోజుల్లో పెళ్ళి అయిన ఆడపిల్లలు అత్తవారి యిళ్ళలో అగ్నికి ఆహుతి అవుతున్నారు దీనికి కారణం –కన్నవారి గొప్పతనం అత్తవారింట చెప్పడమా? భర్తకు యిచ్చిన కట్నం గురించి దెప్పుటా?

● రెండూ కాదు ఎన్నాళ్ళలా అన్న విరక్తి కట్నుకున్నవాడి ఆదరణ లేక యిచ్చిన కట్నానికి విలువ లేక తల్లితండ్రులని యింకా అవమానాల పాలు చేయలేక –కొందరు కాల్చుకు చస్తూంటే– తెచ్చిన కట్నం చాలక కట్టుకున్న దానిపై విలువ లేకపోతే యింకొకత్తె అన్నట్టుగా –కాల్చి చంపబడుతున్నారు దీనికంతకి ముఖ్యంగా ఒకటే కారణం డబ్బు డబ్బుకి పెళ్ళికి ముడిపెట్టడం –జాతకాలు చూస్తారు ఇనప్పెట్టె చూస్తారు కాని మనుషుల తత్వం పడుతుందా అన్న చిన్న విషయం గురించి ఆలోచించరు

వై ఆర్ నారాయణపేట

★ మీరు చెప్పడానికి సిగ్గుపడే విషయం ఏది?

● ఏం లేదు!

హరికృష్ణ, న్యూఢిల్లీ

★ 'స్త్రీ పతనానికి కారణం ప్రత్యక్షంగానో పరోక్షంగానో మరో స్త్రీ కారణం?

● పురుషుడు కాదంటారు! అంతేనా?!

కె ఆర్ కె డేకి

★ పులిని చూసి పులి భయపడదు మనిషిని చూసి మనిషి భయపడతాడు?

● పులి తన అవసరానికె చంపుతుంది మనిషి అలా కాదు – ఘూడబెట్టడానికి చంపుతాడు అందుకే –భయపడాలి

జి వి కె ఆర్ డిల్లీ

★ మనిషి విలువ ఎలా కట్టడం?

● కష్టం కాని సర్వసాదారణంగా – సాదించిన విజయాన్ని పట్టి – ఐశ్వర్యాన్ని పట్టి మనిషి అంచనా కట్టబడుతూ వుంటాడు

వై వి ఎస్ ఎస్ నింద్ర

★ పాఠకుల ప్రశ్నలకు జవాబులు చెప్పడమే మీ వృత్తా!

● అందులో ఓ బాగం! (ప్రశ్నలడగడమే మీ వృత్తని నేనెప్పుడు అనుకోను!!)

★ మనిషికి మానసికంగా శాశ్వతమైనది ఏది?

● ఏం లేదు ఉండదు కూడా

జి వి సి ఆర్ చిత్తూరు

★ స్త్రీలు పామిలీ సెంటిమెంటు సినిమా చూచు సమయంలో కొన్ని సన్నివేశాలలో వారి కళ్ళ నుండి కన్నీరు దారాపాతంగా ప్రవహిస్తుంటుంది కాని జీవితంలో అలా మసలుకొనే స్త్రీలు వుంటారా?

● సమస్యలకి స్పందించడం సహజం నిజజీవితంలో లేని మూడ్ తెప్పించే – సంగీతం సాహిత్యం నాయికి నాయకుల గెటప్ –సన్నివేశ బలం అన్నీ కలిసి వూపేస్తాయి సినిమాలో!! నిజజీవితంలో ఎంత గొప్ప కష్టమేనా సాదాసీదాగా కన్పిస్తుంది

ఎ ఎస్ ఏ ఆలంపూరు

★ మీరున్న ఇంటి పక్క ఒకేనాడు ఒక యింట్లో కళ్యాణ్యం ఒక యింట్లో చావు సంభవిస్తే ఎలా ఫీలవుతారు?

● చావు యింటికి వెళ్ళి చక్కా వస్తాను –మళ్ళీ ఎప్పుడేనా చూసే అవకాశం దొరకదు కనుక పెళ్ళి వారిని కాస్త ఆలస్యంగా పల్కరించినా ఫరవాలేదు

ఎల్ ఆర్ ఖమ్మం

★ బార్య భర్త కొన్ని కారణములుగా విడిపోయి విడాకుల వరకు వచ్చి పెద్దలు మళ్ళీ ఒకటి చేస్తే జీవితాంతం వారు కలిసి ఆనందంగా వుంటారా? భర్త గతం మరిచి మంచిగా వున్నా బార్య వుంటుందా?

● ఎలా చెప్పడం? తొడుక్కున్న వాడికి గాని జోడు ఎక్కడ కరుస్తుందో చెప్పలేం!విబేదాల తరువాత కలిసినా దెప్పుకోకుండా వుండ కల్గితేనే – ఆ కలయిక నిలబడేది భర్తలు దెప్పకుండా వుండరు – బార్యలు సద్దుకుపోవాలని ప్రయత్నించినా మీకలా తల్లకిందులుగా ఎలా తోచింది!

డి వి ఎల్ భువనేశ్వర్

★ మన దక్షిణాది స్త్రీలకు మంగళసూత్రాలు ఎంత వరకు అవసరం?

● ఎవరికేనా మంగళసూత్రం ఓ చిహ్నం మాత్రమే వేసుకున్నా ఫరవాలేదు వేసుకోకపోయినా ప్రమాదం లేదు!

పి ఎస్ పి కార్వార్

★ యువరచయిత(త్రు)లకు మీరిచ్చే సలహా?

● ఇవ్వక్కర్లేదు వాళ్ళే నాలాంటి దానికి ఒకటి రెండు చిట్కాలివ్వకలరు! □

సప్తగిరి వాసుని బ్రహ్మోత్సవ వైభవం!

(74వ పేజీ తరువాయి)

జరుగుతుంది బ్రాహ్మణులు 9 (తొమ్మిది) మంది నవాహ్నికముగా ఈ ఉత్సవాలు జరిపిరి కాబట్టి వీటికి బ్రహ్మోత్సవం అని పేరు వచ్చినదని కొందరి అబిప్రాయము

శ్రీవారిని బ్రహ్మోత్సవానికి ఆహ్వానించిన తతంగం పూర్తికాగానే శ్రీస్వామివారి శేష వాహోత్సవం జరుపుతారు రెండవ రోజు ఉదయం చిన్న శేష వాహనం రాత్రి హంస వాహనం మూడవ రోజు ఉదయం సింహ వాహనం రాత్రి ముత్యాల మండపం నాలుగో రోజు ఉదయం కల్పవృక్షం రాత్రి సర్వభూపాల వాహనం అయిదో రోజు ఉదయం పల్లకి రాత్రి గరుడోత్సవం 6వ రోజు ఉదయం హనుమద్వాహనం రాత్రి గజ వాహనం 7వ రోజు ఉదయం సూర్య వాహనం రాత్రికి చంద్రప్రబ వాహనం 8వ రోజ ఉదయం రథోత్సవం రాత్రికి అశ్వ వాహనం 9వ రోజు హరిద్రాబిషేకం చేసికొన్న శ్రీ మలయప్పస్వామి వార్ని పల్లకిమీద అవబృథోత్సవానికి తీసికొని వెళ్ళెదరు ఎందరో లక్షలాది బక్తులు ఈ బ్రహ్మోత్సవంలో పాల్గొని తరిస్తూ ఉంటారు ఊరేగుతున్న శ్రీ శ్రీనివాసుని దర్శించిన వాళ్ళకు జన్మ సాపల్యమగుతుంది

శ్రీవారి గరుడ సేవ ప్రాముఖ్యం అంతా యింతా కాదు ఆలయంలోని మూల విగ్రహం నగలన్నీ ఉత్సవమూర్తి అయిన శ్రీ మలయప్పస్వామికి గరుడసేవనాడు అలంకరింపజేస్తారు తమిళనాడు శ్రీరంగం నుంచి గోదాదేవికి అలంకరింపజేసిన పూలమాలను నియమ ప్రకారం వారు తేగా ఆ రోజు శ్రీవారు ఆ పూమాలను దరిస్తారు మద్రాసు నుంచి కాలినడకన తెచ్చిన కొత్త గొడుగులు (గొడుగులు ధర్మ సంస్థ వారివి) వెంట రాగా శ్రీవారు మెరవణికు బయలుదేరుతారు ఆ రోజు కోసం ప్రత్యేకమయిన బాణసంచా తయారుచేసి పెట్టుకొంటారు ఈ ఆచారాలు అలంకారాలు అన్నీ పూర్తయి దేవుడు ఊరేగింపునకు బయలుదేరేసరికి దాదాపు అర్ధరాత్రి అవుతుంది పరిసరాల్లోని ప్రజలందరూ రావడంతో తిరుమలలో ఇసుక వేస్తే రాలనంత జనసందోహం కనిపిస్తుంది

లోకకళ్యాణం కోసం వైకుంఠ వాసుడు తిరుమలలో అవతరించాడు క్షీరసాగరానుబంధమైన క్రీడా సరోవరమే స్వామి పుష్కరిణి బ్రహ్మదేవుడు ఈ అవతార తిదిని పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహించాడు

ప్రతి రోజు సాయంకాలం స్వామికి వూంజల్ సేవ వైబవోపేతంగా జరుగుతుంది

వ్యాసం

—మాచవరం నరసింహారావు

హైదరాబాదు నోట్‌బుక్

వైశాఖి సముద్రం ఆవిష్కరణ –


ప్రణవోదయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నగర కేంద్ర గ్రంథాలయంలో సెప్టెంబర్ 28న శ్రీదివి సుబ్బారావు రచించిన వైశాఖి సముద్రం కవితా సంపుటిని సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ నారాయణ రెడ్డి ఆవిష్కరించి కవిని శాలువలతో సన్మానించారు ఈ సంపుటిని పరిశీలిస్తే కవి అంతర్ముఖుడుగా కనిపిస్తాడని ఉత్తమ కవితా రచనకు అంతర్ముఖత్వం చాల అవసరమని డాక్టర్ రెడ్డి అన్నారు పలువురు సహృదయులు కవిని పూలమాలలతో సన్మానించారు సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం కవిని , కవితా సంపుటిని అభిమానించారు శ్రీ ఎల్లోరా సభను ప్రారంభించారు శ్రీయుతులు వై రామారావు ఆచార్య తిరుమల కవితా సంపుటిలోని సహజోక్తిని ఆధ్యాత్మిక సంపదను తెలిపారు ఆచార్య తిరుమల కవికి ప్రణవోదయ సంస్థ పక్షాన మెమెంటో అందజేశారు ప్రారంభంలో శ్రీ టి కైలాసం స్వాగతం చెప్పారు సంస్థ అధ్యక్షులు శ్రీ రావులపాటి కృష్ణారావు నివేదిక చదివారు శ్రీ ఎస్ టి వి శేషు వందన సమర్పణతో సభ సమాప్తమైంది

జగద్గురు సాహితీలహరి –

యువభారతి 22వ వార్షికోత్సవం సందర్భంగా జగద్గురు సాహితీలహరి అన్న ఉపన్యాస మంజరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శృంగేరి పీఠాధిపతులు శ్రీ భారతి తీర్థ స్వాముల వారితో సెప్టెంబర్ 17వ తేదిన ఆంధ్రసారస్వత పరిషత్తులో ప్రారంభోత్సవం జరిపించింది ఈ సందర్భంలో శ్రీ భారతి తీర్థులవారు ప్రసంగిస్తూ మానవ జాతికి ఆత్మ గుణాలు అవసరమని శంకరుల రచనలు మానవుని ఆత్మగుణ సంపన్నుని చేసి సంసారబంధం నుంచి విడిపించి అపునరావృత్తి పదాన్ని పొందిస్తాయని అన్నారు ఈ సాహితీలహరి శంకరుల ప్రపంచసార తంత్రం పై శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు ప్రసంగంతో ప్రారంభమైంది ప్రపంచసారతంత్రం నిగూఢమైన మంత్ర శాస్త్ర పరిజ్ఞాన కోశమని ఆయన సోదాహరణంగా ప్రసంగించారు

ప్రారంభంలో యువభారతి అధ్యక్షులు డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి శ్రీ భారతి తీర్థుల వారికి శ్రోతలకు స్వాగతం చెప్పారు ఈ ఉపన్యాస మంజరిలో సౌందర్యలహరి శివానందలహరి శంకరుల జీవితం– రచనలు– సందేశం స్తోత్ర సాహిత్యం వ్యాఖ్యాన సాహిత్యం ప్రకరణ గ్రంథాలు అద్వైతం – అని మొత్తం ఏడు ఉపన్యాసాలుంటాయని అన్నారు

ప్రణవోదయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంతో రంగారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ దివి సుబ్బారావు రచించిన వైశాఖి సముద్రం కవితా సంపుటిని ఆవిష్కరించి కవిని సన్మానిస్తున్న సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సి. నారాయణరెడ్డి.



శ్రమదానంతో మురికి వాడల పారిశుద్ధ్యం –

జంట నగరాలలోని 455 మురికి వాడల పారిశుద్ధ్యానికి మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన శ్రమదాన కార్యక్రమం అక్టోబర్ 2న గాంధి జయంతి సందర్భంగా కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ ఎ అర్జునరావు ప్రారంభించారు జంట నగరాలలోని వివిధ ప్రాంతాల భారత్ స్కౌట్స్ గైడ్స్ ఈ కార్యక్రమంలో శ్రమదానం చేశారు ఈ కార్యక్రమం నవంబర్ 2 వరకు నెల రోజులపాటు జరుగుతుంది పేరుకొన్న మురికిని తొలగించడం తగ్గుప్రాంతాలను సమానం చెయడం పౌరులకు పారిశుద్ధ్య జ్ఞానం కలిగించడం ఈ కార్యక్రమం లక్ష్యం ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు అక్టోబర్ 2న సికందరాబాద్‌లో గాంధి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ముఖ్యమంత్రి 3వ తేదిన గన్ పార్కులోని శ్రీ స్వామి రామానంద తీర్థ విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా పూల మాలలతో అలంకరించారు

భూగర్భ మార్గాల ఆవశ్యకత –

జంటనగరాలలో జనసమ్మర్దం నానాటికి పెరిగి పోతూండడం వల్ల వాహనాల రాకపోకలు మితిమీరిపోతుండడం వల్ల పాదచారులు రోడ్లు దాటడం ప్రమాదభరిత మవుతున్నది మురికి వాడల బాగు రోడ్ల విస్తరికరణ మున్నగు కార్యక్రమాలకు పూనుకున్న మునిసిపల్ కార్పొరేషన్ వారు కీలక మైన చతుష్పథాలలో సురంగ మార్గాలు ఏర్పాటు చేస్తే పౌరుల ప్రాణాలకు హాయిగా వుంటుంది ఈ సురంగ మార్గాలు ముఖ్యంగా అబిడ్స్ బషీర్‌బాగ్ లిబర్టి చిక్కడపల్లి, ఆర్.టి.సి. సుల్తాన్ బజార్, చార్ మినార్, సచివాలయం, లక్‌డికాపుల్, రాణిగంజ్, రాష్ట్రపతిరోడ్, పాట్ని మున్నగు చతుష్పథాలలో అవసరం. సినిమాలు వదలినప్పుడైతే పాదచారులు రోడ్డు దాటరావడమే కష్టమవుతున్నది. కాలం మనకోసం కాచుకోదుగదా! కనుక ఎంతో ధన నష్టం శక్తి నష్టం కలుగుతున్నాయి. గ్రేటర్‌హైదరాబాద్ నిర్మాణానికి పూనుకున్న మునిసిపల్ కార్పొరేషన్ వారు ఆ పథకంలో సురంగమార్గాల పథకం కూడ చేర్చుకోవాలని అభ్యర్థన.

ఉపశ్రుతి :–

ఈ సారి గాంధిజయంతి మహమంచిగా మనాయించాంసార్– అన్నాడొక విద్యానుష్ఠాన పరుడు. ఎలాగా?– అని ప్రశ్నించాను. ఏలాగేమిటి? గాంధీజీ ప్రతి పనికి చిత్తశుద్ధి ముఖ్యమన్నారుగదా మేము నలుగురైదుగురు దోస్తులం కలిసి గాంధి పటం ముందు శ్రద్ధగా తాగినం. అంతే– అన్నాడు అతడు. గాంధీజీ ఆత్మ ఎప్పుడో ముక్తి పొందివుంటుంది. ఈ సంగతి చూసే ప్రసక్తే లేదు.

–తిరుమల రామచంద్ర



రామరాజ్యం వచ్చింది లో

సినిమా విశేషాలు

-జి వి జి

వాశిరాజు ప్రకాశం చిత్రం రామరాజ్యం వచ్చింది

కథతో ఆదర్శాన్ని కథనంతో అభ్యుదయాన్ని ఎమపాళ్ళతో మేళవించి చిత్రాలను తీయాలనే తపన పాత్రికేయుడు వాశిరాజు ప్రకాశంది అందుకే ఈయన చిత్రాలు సంతృప్తి పరచటమే కాకుండా ఆలోచింప చేస్తాయి కూడా బాల్యంలోనే అతి దారుణమైన పరిస్థితుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన ఓ అనాద వారజన జాతిక కథ నిలువ నీడ లేక బ్రతుకు భారంగా ఈడుస్తున్న ఆ పసి పాప జీవ యాత్ర రకరకాల ఆటుపోటులకు గురవుతుంది ఒక వైపు రాకాసులు మరో వైపు రామదూతలు కూడా ఆమెకు తారసపడతారు ఆడబడుచులు అని చెప్పబడేవారికి ఈనాటి స్వతంత్ర భారత దేశంలో ఎపటి స్థానం ఉంది? ప్రజలు గుడ్డివారు కాదు ఎవరు నిజమైన నాయకులో ఎవరు స్వార్థపరులో అన్న అంశాన్ని ప్రతి మనిషి వేలెత్తి చూపగలిగినంతగా ఇటీవలి

సినిమా

విడుదలకు సిద్ధమవుతున్న భయం భయం

కళాశాల విద్యార్థులు విద్యార్థినులకు మధ్య జరిగే వింత సంఘటనలు సంఘర్షణలు


ప్రధానాంశం తలకోన వెంకటగిరి ప్రాంతాలలో చివరి షెడ్యూల్ జరిగింది అన్నారు ఎన్ రామచంద్రరావు ఈయన కథ స్క్రీన్‌ప్లే

దర్శకత్వంలో ఆర్ రామకృష్ణంరాజు నిర్మించిన భయం భయం భయానక సస్పెన్స్ చిత్రంలో నరేష్ కపిల్‌దేవ్ బాలాజీ సాయికుమార్ శ్యామ్

రవివర్మ మనోహర్ వీరభద్రరావు రాళ్ళపల్లి తులసి విజ్జి రమాప్రభ విజయవాణి ఒక విశిష్టమైన పాత్రలో శరత్‌బాబు నటించారు

సత్యానంద్ మాటలు వేటూరి పాటలు జె వి రాఘవులు సంగీతం ప్రసాద్‌బాబు సాయికుమార్ శిల్పం విజయకుమార్ ప్రొడక్షన్ సాంబశివరావు

కూర్పుతో కె ధ్రువకుమార్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కలిదిండి రామచంద్రరాజు సమర్పించే ఈ చిత్రానికి కె రామరాజు సహ నిర్మాత



"భయం... భయం"లో విజ్జి, నరేష్, తులసి

సినిమా

శ్రావణ సంధ్య లో శోభన్‌బాబు విజయశాంతి




శోభన్ కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో శ్రీ కామాక్షి కమర్షియల్స్ శ్రావణ సంధ్య

షూటింగ్ పూర్తయింది అక్టోబర్ నెలాఖరులోగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు నెల్లూరుకు చెందిన పారిశ్రామికవేత్త డి శివప్రసాద్‌రెడ్డి ఈయన నిర్మించిన శ్రావణ సంధ్య చిత్రంలో శోభన్‌బాబు సుహాసిని విజయశాంతి రావు గోపాలరావు వేలు వీరభద్రరావు సుమిత్ర ఆదిగాగలవారు పాల్గొన్నారు గణేశ్‌పాత్రో మాటలు చక్రవర్తి సంగీతం వేటూరి గీతాలు సుధాకరరెడ్డి చాయ శరత్ సహ దర్శకత్వం తోట తరణి శిల్పం మోహన్ ప్రొడక్షన్ శివశంకర్ నృత్యాలు వెంకటరత్నం కూర్పుతో ఎ కోదండరామిరెడ్డి దర్శకుడు

అరకు లోయలో బంగారు చిలక

సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 10 వరకు అరకు లోయలో జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు మహేశ్వరి మూవీస్ అధినేత ఎస్ వి వెంకన్నబాబు ఈయన నిర్మించే బంగారు చిలక లో భానుప్రియ అర్జున్ గుమ్మడి గిరిబాబు నూతన ప్రసాద్ అల్లు రామలింగయ్య కాకరాల వేలు రాళ్లపల్లి శుభలేఖ సుధాకర్ భీమేశ్వరరావు ఆనందమోహన జగ్గారావు ముంజు అంజలీదేవి సుకుమారి నటిస్తున్నారు ఎ రమణ కథకు సత్యానంద్ సంభాషణల కర్త ఎస్ ఎ బాల సుబ్రహ్మణ్యం సంగీతం శరత్ చాయ శాయికుమార్ శిల్పం రాజు సాహసాలు నాగేశ్వరరావు - సత్యనారాయణ కూర్పు కె వి సర్రయ్యో వ్యవాణితో అనిల్‌కుమార్ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు


జీవం ఉట్టిపడేలా
చేసే లిరిల్
తాజాదనం
లిరిల్ ఇప్పుడు హాయిని గొల్పే
నిలిచి విరిసే కొత్త పరిమళంతో చురుకుదనంతో
పులకరింపచేస్తూ మరింత ఉత్సాహాన్నిస్తూ
రండి లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి.
లిరిల్ నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.
NEW
Liril
THE FRESHNESS SOAP
Liril
లిరిల్
తాజాదనపు సబ్బు
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
LINTAS LR 46 2721 TL
హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



"విజేత"లో భానుప్రియ, చిరంజీవి

...ఇటు ఐతల్ చిరంజీవి, జె. వి. సోమయాజులు, ...గ్గయ్య, సత్యనారాయణ, రంగనాథ్, కాంతారావు, ...రిబాబు, నూతన్ ప్రసాద్, వంకాయల, అరుణ్‌కుమార్, శారద, భానుప్రియ, కె. విజయ, ...ంయుక్త, శ్రీలక్ష్మి, శుభ, బేబీ విద్య ముఖ్య పాత్రలు నిర్వహించారు. జంధ్యాల మాటలు, వేటూరి పాటలు, కృష్ణ – చక్ర సంగీతం, లోక్‌సింగ్ ఛాయ, తోట తరణి శిల్పం, ఆర్. శ్రీనివాసరావు సహ దర్శకత్వం, వెళ్లస్వామి కూర్పు, బాబూరావు నిర్వహణతో అల్లు అరవింద్ నిర్మాత. ఈ చిత్రంలో చిరంజీవి విజృంభించాడనీ, వసూళ్లలో ఈ చిత్రం రికార్డు సృష్టించవచ్చుననీ రషెస్ చూసిన వారి అభిప్రాయం.

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో శాయికృష్ణా ఆర్ట్స్ చిత్రం

"ఈ చిత్రం మొత్తం షూటింగ్ అక్టోబర్ 20 నుంచి నవంబర్ 14వరకు ఊటీలోనే జరుగుతుంది," అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రామచంద్రరాజు నిర్మించే చిత్రంలో చంద్రమోహన్ సరసన మనోచిత్ర నాయిక. తులసి మరో ప్రధాన భూమికను నిర్వహిస్తుంది. కాశీ విశ్వనాథ్ మాటలు, చక్రవర్తి సంగీతం, గూనా సహ దర్శకత్వం, కె. రామలింగేశ్వరరావు శిల్పంతో తాండవకృష్ణ నిర్మాణ సారథి.

చిరంజీవి "విజేత"గా గీతా ఆర్ట్స్ చిత్రం

సృజనాత్మక కళల విషయంలో ఎప్పుడూ, ఎక్కడా రాజీపడక అన్నిటా, అంతటా సంపూర్ణత కోరే

సినిమా

ఫర్‌ఫెక్షనిస్టు ఎ. కోదండరామిరెడ్డి, ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అల్లు రామలింగయ్య సమర్పించే గీతా ఆర్ట్స్ వారి "విజేత" చిత్రంలో



హీరో అక్కినేని నాగార్జున తొలి చిత్రం ప్రారంభోత్సవం

తండ్రి అంతటి అందరూ గర్వించే హీరో అవ్వాలి అని శివాజీ గణేశన్ వచ్చే ఏడు సెప్టెంబర్ 20కి సూపర్ స్టార్ అయి తీరుతాడు అని దాసరి నారాయణరావు ప్రభృతుల ఆశీస్సులతో ఈ సెప్టెంబర్ 20న ఎ ఎన్ ఆర్ 62వ జన దినోత్సవంనాడే ఆయన తనయుడు అక్కినేని నాగార్జున తొలిసారి మూవీ కెమెరా ముందు అన్నపూర్ణ స్టూడియోస్ వారి 9వ చిత్రానికి నిలుచున్నారు అభిమానుల కరఘోష మధ్య దాసరి నారాయణరావు కెమెరా స్విచ్ ఆన్ కె రాఘవేంద్రరావు తొలి క్లాప్‌తో ప్రారంభోత్సవం జరిగింది శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించే ఈ చిత్రానికి 20కి పైగా ఎ ఎన్ ఆర్ చిత్రాలను డైరెక్ట్ చేసిన వి మధుసూదనరావు దర్శకత్వంలో నాగార్జున శోభన చంద్రమోహన్ సత్యనారాయణ రాజ్యలక్ష్మి రమాప్రభ పుష్పలత చాట్ల శ్రీరాములు కన్నడ ప్రభాకర్ పాత్రదారులు సుభాష్‌గాయ్ కథకు సత్యానంద్ సంభాషణలకర్త వేటూరి గీతాలకు చక్రవర్తి స్వరకర్త ఎ ఎస్ సుందరం ఛాయ కృష్ణంరాజు శబ్దగ్రహణం భాస్కరరాజు శిల్పం సలీమ్ నృత్యాలు రాజు సాహసాలు టి కృష్ణ కూర్పుతో అక్కినేని వెంకట్ నిర్మాణ సారధి నాలుగు షెడ్యూల్స్‌తో వచ్చే జనవరి ౧కి చిత్రీకరణ ముగిసే ఈ చిత్రం ఎ ఎన్ ఆర్ పెళ్ళిరోజు నాగార్జున పెళ్ళిరోజు అయిన ఫిబ్రవరి 18న విడుదలవుతుంది

నాగార్జున అమెరికాలో ఎం బి ఇ ఇంజనీరింగ్ అధ్యయనం చేశారు బొంబాయిలో నటనలో చాట్ల శ్రీరాములు వద్ద వాచికంలో సలీం వద్ద నృత్యంలో శిక్షణ పొందారు

మా నాగార్జున ఆరు కోట్ల ఆంధ్రుల అభిమానాన్ని పొంది చక్కని హీరోగా గుర్తింపబడిన రోజున తండ్రిగా గర్విస్తాను అ ఎ ఎన్ ఆర్ ఆశించిన రోజు అట్టే దూరంలో లేదు

నాగార్జున ఇతర చిత్రాలు

క్రాంతికుమార్ దర్శకత్వంలో ఉషోదయా మూవీస్ సుదాకరరెడి నిర్మించే అరణ్యకాండ జనవరిలో మొదలవుతుంది సత్యానంద్ చక్రవర్తి వారి అనుమోలు భాస్కరరాజు కృష్ణ కొమ్మనాపల్లి గణపతిరావు తెర వెనుక ప్రముఖులు

జగపతి ఎక్చర్స్ అదినేత వి బి రాజేంద్రప్రసాద్ స్వయ దర్శకత్వంలో నిర్మించే కెప్టెన్ నాగార్జున చిత్రం ఫిబ్రవరి 20న కెమెరా ముందుకు వెళుతుంది

ఏప్రిల్‌లో సెట్స్‌కు వెళ్ళే యార్లగడ సురేంద్ర నిర్మించే ఎస్ ఎస్ క్రియేషన్స్ రెండవ చిత్రంలో ఎ ఎన్ ఆర్ కూడా నటించడం ఓ విశేషం చక్రవర్తి సంగీతం కె ఎస్ హరి ఛాయ డి రాజగోపాల్ కూర్పుతో రాజాచంద్ర దర్శకుడు

కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎస్ గోపాలరెడి నిర్మించే భారవ్ ఆర్ట్ ఎక్చర్స్ చిత్రానికి వచ్చే మే నెలలో అంకురార్పణ జరుగుతుంది




కెప్టెన్ నాగార్జున్ లో అక్కినేని నాగార్జున

జగపతి పిక్చర్స్ కెప్టెన్ నాగార్జున్

ఎ ఎన్ ఆర్ తో వరుసగా హిట్ చిత్రాలను రూపొందించిన దర్శక నిర్మాత వి బి రాజేంద్రప్రసాద్ తాజా చిత్రం కెప్టెన్ నాగార్జున్ లో నాగార్జున హీరో ఎబ్రవరి 20 నుంచి మార్చి 25 వరకు శ్రీనగర్‌లో మొదటి షెడ్యూల్ మేలో ఖాట్మండులో జూన్‌లో హైదరాబాద్‌లో చివరి షెడ్యూల్ జరుగుతాయి నాగార్జున విదేశాలలో చదువుకునే రోజుల్లో స్కేయింగ్ నేర్చుకున్నారు అది ఈ చిత్రంలో ఓ వెరైటీ కూలిపోతున్న విమానాన్ని హీరో ఆదుకునే సన్నివేశాలను ఖాట్మండులో ఎక్సరైజ్ చేస్తాం గగుర్పాటు కలిగించే ఇలాంటి సన్నివేశాలతో పాటు గిలిగింతలు పెట్టే డాన్సులు కూడా ఉంటాయి అన్నారు రాజేంద్రప్రసాద్ ఈ చిత్రానికి ఆత్రేయ మాటలు పాటలు రాశారు చక్రవర్తి సంగీతం నవకాంత్ ఛాయ అక్కినేని సంజీవి కూర్పుతో కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం నిర్మాణం వి బి రాజేంద్రప్రసాద్

తమ్మారెడ్డి కృష్ణమూర్తి చిత్రాలలో చిరంజీవి అర్జున్

చక్కని చిత్రాల నిర్మాతగా రవీంద్ర ఎలిమ్స్ అదినేత తమ్మారెడి కృష్ణమూర్తి ప్రేక్షకులకు చిరపరిచితుడు ఈయిన రెండు చిత్రాలను ప్లాన్ చేసినట్లు చెప్పారు వచ్చే మార్చిలో, ప్రారంభమయ్యే చిత్రంలో అర్జున్ ఆ తర్వాత ప్రారంభమయ్యే చిత్రంలో చిరంజీవి హీరోలు





సప్తగిరివాసుని బ్రహ్మోత్సవ వైభవం!

తిరుమలలోని ఆనందనిలయ వాసుని (కొండలలో నెలకొని యున్న కోనేటిరాయుడు) బ్రహ్మోత్సవాలు పురాణాలలో కూడ చోటు చేసుకున్నాయి శ్రీ వేంకటాచల మహత్మ్యంలో శ్రీ వేంకటేశ్వరుని ప్రీత్యర్థం బ్రహ్మదేవుడు ఆ ఉత్సవాలను జరిపినట్లుగా పేర్కొన్నారు అవి ఎప్పటినుంచి అవిరళంగా జరుగుతున్నాయో ఇతమిత్థంగా చెప్పలేం తిరుమల తిరుపతి దేవస్థానం శాసనం క్రీ శ 614కు చెందినది ఆ శాసనంలోనే వాటి ప్రస్తావన వుంది కాబట్టి బ్రహ్మోత్సవాలు ఆలయం వెలిసినప్పటి నుంచి అమలులో ఉన్నట్లుగా పరిగణించవలసి వస్తోంది

బ్రహ్మోత్సవాలు సాధారణంగా భాద్రపద మాసం (సెప్టెంబరు అక్టోబరు నెలలో) ప్రతి సంవత్సరం జరుగుతాయి ఒక్కో సంవత్సరం రెండు బ్రహ్మోత్సవాలు కూడ వస్తాయి అప్పుడు రెండవ బ్రహ్మోత్సవాన్ని నవరాత్రి బ్రహ్మోత్సవం అంటారు అవి దేవి నవరాత్రులప్పుడు జరుగుతాయి రెండు బ్రహ్మోత్సవాలు పంచాంగంలోని అధిక మాసాలను బట్టి వస్తూంటాయి ఈ ఏడాది కూడా రెండు బ్రహ్మోత్సవాలు వచ్చాయి

బ్రహ్మోత్సవం పది రోజులపాటు జరుగుతుంది అందులో ముఖ్యమైనది గరుడ సేవ రథోత్సవం మొదటి బ్రహ్మోత్సవంలో కొయ్య తేరు ఉపయోగిస్తే రెండవ బ్రహ్మోత్సవంలో వెండి తేరు శ్రీవారి ఊరేగింపునకు ఉపయోగిస్తారు ఈ బ్రహ్మోత్సవంలో అశేష ప్రజానీకం పాల్గొంటారు

కృతయుగంలో కంచి వరదరాజస్వామి త్రేతాయుగంలో శ్రీరంగంలోని రంగనాథస్వామి ద్వాపరయుగంలో పూరిలోని జగన్నాథస్వామి కలియుగంలో వేంకటాద్రిపై నున్న శ్రీవేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావంతుల వాళ్లనే విషయం మనకందరికీ తెలిసినదే!

ముఖ్యంగా మనము గమనించవలసిన మరియొక విశేషమేమనగా తిరుమల స్వయం వ్యక్త క్షేత్రము ఎలనన శ్రీనివాసుడు స్వయముగా దీన్ని ఎన్నిక చేసికొని స్వయంగా అవిర్భవించిన మహా దివ్యక్షేత్రము అచ్చటి వైభవం అద్వితీయం శ్రీవారి మూర్తిలోని పవిత్ర సౌందర్యం అలోకసామాన్యం దర్శించి అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందముతో నిండిపోతుందనుటలో ఏలాటి అతిశయోక్తి లేదు


శ్రీ హరివాసములోని శ్రీనివాసునికి నిత్య కళ్యాణం పచ్చతోరణం

ప్రతి సంవత్సరము జరిగే బ్రహ్మోత్సవం శ్రీ బ్రహ్మదేవుడే స్వయముగా దేవతలతోను మహర్షులతో కలిసి తిరుమల వేంచేసి ఈ ఉత్సవాన్ని జరిపించినట్లు భవిష్యోత్తర పురాణం చెప్పుచున్నది దీక్షతో తొమ్మిది రోజులు ఈ ఉత్సవం

(63 వపేజీ చూడండి)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada 3 Editor S Radhakrishna
Phones Business 61247 61248 Editoriel 75667

అసలైన తెలుపు ఏమిటో... ప్రపంచానికి చూపండి





ఉత్తమం ఉత్తమం... తెలుపులో సర్వోత్తమం!

డెట్ మీకు అందిస్తుంది ఎంతో ఎక్కువ. దీని క్రొత్త రేపర్ ఎంతో అందమైనది. ఆకర్షణీయమైనది తీసి చూడండి, లోపల మరో ఆశ్చర్యం — ఉల్లాసకరమైన మనమోహక పరిమళం అంతేకాదు, డెట్‌లో నిండి వున్నది ఎంతో ఎక్కువ తెలుపు శక్తి మరి రండి, డెట్ ప్రపంచంలో అడుగిడండి. స్వయంగా చూడండి, అందరికీ చూపండి డెట్ తెలుపు అసలైన తెలుపు!

Sh lp DM 9A/


సిరులు చిందే శోణిమ
మీ మనోభావాలకు
ప్రతీక, రాజ్‌కమల్ రీతిలో!
మీ మారే భావనలకు
అనుగుణంగా వర్ణాలను
మార్చి మురియండి. ఈ
సజీవ శైలిక వన్నెలు దిద్దే
చీరలు అందించే
రాజ్‌కమల్ తీరే అది.
రాజ్‌కమల్ పాలియెస్టర్ మరియు
కాటన్ ప్రింటెడ్ చీరలలో
సినీ అభినేత్రి జయప్రద.
పాలియెస్టర్ మరియు కాటన్ ప్రిం